Pubilshed from Vijayawada

PRGI NO : APTEL/2011/41440

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




| విజయవాడ VIJAYAWADA | సంపుటి : 15 | సంచిక : 35 | గురువారం | మే 7, 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|---|
| | Vol.No : 15 | Issue No : 35 | Thursday | 7 MAY 2026 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/- |

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

(రామమోహన్ రెడ్డి) :

నవ్విపోదురుగాక నాకేల సిగ్గు అన్న చందాన సమాచార శాఖ మాజీ అడిషనల్ డైరెక్టర్ స్వర్ణలత తీరు ఉందని చెప్పడంలో ఏమాత్రం సందేహ పడాల్సిన పనిలేదు. తానొక సమాచార శాఖ జోన్ 2 ఆర్జేడీ అయినప్పటికీ సీనియర్ జాయింట్ డైరెక్టర్ ఉన్నప్పటికీ అనివార్య కారణాల వల్ల ఆ జాయింట్ డైరెక్టర్ సెలవు లో ఉండటంతో అప్పటి సమాచార శాఖ కమిషనర్ తుమ్మా విజయ్ కుమార్ రెడ్డి తన తప్పుడు పనులకు అండగా ఉండేందుకు స్వర్ణలత కు అడిషనల్ డైరెక్టర్ గా అదనపు బాధ్యతలు ఇచ్చి ఆ కుర్చీలో కూర్చోబెట్టడడం జరిగింది. అంతే ఆ సీటు లో కూర్చుని ఏడు సంవత్సరాలు ఎన్నో అద్భుతమైన కార్యక్రమాలను వెలగబెట్టి సమాచార శాఖ కు ఒక వన్నె తెచ్చిపెట్టిందని చెప్పడానికి ఆ శాఖ అధికారులే సిగ్గు పడుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

- మిగతా 2లో..



# స్వర్ణలతనా.. మజాకనా..?

» సమాచార శాఖకే కొత్త రికార్డు సృష్టించిన వైనం..! » అడిషనల్ డైరెక్టర్ కుర్చీకే వన్నె తెచ్చిన వైనం.. » ఏడు సంవత్సరాలు కొందరిని ఏడిపించి.. » కావాల్సిన వారి కాగితాలపై సంతకాలు చేసి.. » ఉద్యోగ విరమణ కు కొన్ని గంటల్లో అద్భుతాలు సృష్టించి.. » ఎన్టీఆర్ జిల్లా మీడియం కింద అక్రిడేషన్స్ మంజూరు.. » ఎంఫ్యానల్మెంట్ మాత్రం చిన్న పత్రిక ల తరహాలో.. » ఇది మాయా...స్వర్ణలత అద్భుత సృష్టా.. » మీడియం క్యాటగిరి ఉన్నా కృష్ణా జిల్లా నో రెగ్యులారిటీ » అన్ని వేల సర్క్యులేషన్ ఉంటే పక్క జిల్లాలో పేపరేది.. » కనీసం ఐ అండ్ ఆర్ లో పేపరేది.. » ఇదంతా ఎంఫ్యాన్మెంట్ మాయ కాదా.. » ఈ మాయలో ఉన్న మాటలబులేమిటీ.. » ఏడు సంవత్సరాలలో ఎన్నో కొర్రీలు ఉన్నాయన్నారు. » ఆఖరి ఏడు రోజుల్లో అన్ని కొర్రిలను సరి చేసి వర్రీ కాకుండా చేసారా.. » అన్ని ఫైళ్లపై అందరికంటే ముందుగా ఏడి సంతకాలు పెట్టచ్చా.. » ఇన్ని తప్పులు చేసి శుభ్రంగా సంచి సర్దుకుని సన్మానాలు చేయించుకుని పోతే సరిపోతుందా.. » శాశ్వితంగా ఇంటికి వెలితే ఇక్కడ చేసిన చెండాలం పోతుందా.. » ఎంఫ్యానల్ మెంట్ చరిత్ర లో సువర్ణాధ్యయం లికించి.. » ఏడు పనిదినాల లో విచారణ పూర్తి చేసి.. » అనుకూల నివేదికలు తయారు చేసి..చేయించి.. » అక్రమాలకు అద్భుతమైన బాటలు వేసి. » అమ్మా ఓ అమ్మా మీరు ఓ కరుణామయని అనిపించుకుని » ఉద్యోగం లో ఎన్నో లోసుగులు ఉన్నా » ఆ ఇద్దరి శ్రీనివాస్ ల పంట పండించి » ఒకాయన రామకోటి రాస్తే.. ఇంకొక ఆయన ఆంజనేయుడై ఉంటే.. » ఆనాడు అన్ని ఫైల్స్ అడ్డదిడ్డమే నని...అవన్నీ జిరాక్స్ లన్న అనోరే.. - నేడు అన్ని ఫైల్స్ అద్భుతమైనవని ...జిరాక్స్ కాస్త ప్రింటింగ్ గా మార్చి.. » అంతా రామకోటి ,ఆంజనేయుడి మహిమతో నాడు... అలా ..నేడు ఇలా చేసి.. » అమ్మగారిని సాధారంగా సాగనంపి.. » ఒకరు శ్రీరాముడయితే ..మరొకరు అంజనా స్తుడయితే.. » ఐ అండ్ పీఆర్ చరిత్రే మారిపోలా.. - ఓ రామ ..శ్రీరామ...ఏమిటీ రామకోటి మహిమ.. - ఓ అంజనా స్తుతా నీ అద్భుతాలు భలే భలే.. - » మీకు కూడా ఆ కరుణామయి కరుణ లభించిందా.. » మీరే ఆ కరుణామయిని కరుణించారా.. » కూటమి ప్రభుత్వం ఇంత అచేతనంగా ఉందా.. » ఐఏఎస్ లు ఉన్నా అవినీతిని గుర్తించలేరా.. » అవినీతి అంటే ఇది కాదా... ఇంకేదయిన ఉందా.. » నిజంగా స్వర్ణలత జీవితం స్వర్ణమయమే గా.. - ఏంఫ్యాన్ ల్మెంట్ లో ఎన్ని మాయలో..

## లోకేషన్న... రెడ్ బుక్ ఎక్కడ పెట్టుకోవాలి..?




### సమాచార శాఖ నుంచి వైసీపీకి సమాచారం వెళ్లిందట...

- అడిషనల్ డైరెక్టర్ పదవికి గిఫ్ట్ ఇచ్చారని అంటున్నారే...
- వారిది రాజారెడ్డి రాజ్యాంగ మంటివి..
- మన రెడ్ బుక్ పేజీలు ముగిసాయా..
- బుక్కే హుళ్లక్కయిందా లోకేషన్న..
- సిఎం ఓ కార్యాలయంలో నే చర్చలు జరుగుతున్నాయన్నా..
- విచారణ చేపట్టన్నా...వింతలు విశేషాలు తెలుస్తాయి..
- సమాచార శాఖ పై చర్యలు తీసుకుంటామన్నారు..
- శాలువాలు కప్పి పంపించి వేశారు..
- నిజాలు తెలిపితే నేరగాళ్ల సఫోర్ట్ తీసుకుంటున్నారు..
- తప్పుడు ఫిర్యాదులు ఇప్పిస్తూ తమ అవినీతిని అడ్డుకుంటున్నారు..
- ఇంతకంటే దౌర్భాగ్యమొకటి ఉంటుందా..
- లోకేషన్నా ఏమిటన్నా ఇది.
- ఈ బుక్కుల్లో పేజీలు దులిపేదెప్పుడన్నా..
- అక్రిడేషన్ లో అవకతవకలు..
- అడ్డగోలుగా అనర్హులకు కట్టబెట్టడం.
- అందినకాడికి అందిపుచ్చుకుని..
- అన్నీ అత్యుత్తమ పలుకులు పలుకుతుంటే..
- ఈ అన్యాయాన్ని చూడవేమీ లోకేషన్న..
- అన్నా..ఓ లోకేషన్న... ఆలోచించన్నా..
- ఎవరు ఎవరికి ఏ సమాచారం ఎక్కడికి పంపారు..

పూర్తి వివరాలు త్వరలో సంచికలో... మీ ప్రజాభూమి లో



## రాజకీయ నాయకులకు డబుల్ ఫైన్..

- హోంమంత్రి అనిత కీలక ఆదేశాలు
- హెల్మెట్ లేని నేతలకు రెట్టింపు జరిమానా విధించాలని మంత్రి ఆదేశం
- అనకాపల్లి జిల్లాలో రోడ్డు భద్రత బైక్ ర్యాలీలో పాల్గొన్న మంత్రి అనిత
- నిబంధనలు ఉల్లంఘిస్తే ఎవరికీ మినహాయింపు లేదని స్పష్టీకరణ
- హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాలని ప్రజలకు పిలుపు
- నియోజకవర్గంలో రోడ్డు ప్రమాద మరణాలపై ఆవేదన వ్యక్తం చేసిన అనిత

2 లో..

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత ట్రాఫిక్ నిబంధనల అమలుపై కీలక వ్యాఖ్యలు చేశారు. రాజకీయ నాయకులు హెల్మెట్ లేకుండా వాహనం నడిపితే రెట్టింపు జరిమానా విధించాలని పోలీసులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రోడ్డు భద్రత విషయంలో ఎవరికీ మినహాయింపులు ఉండవని, నిబంధనలు పాటిస్తేనే ప్రమాదాలను అరికట్టగలమని ఆమె స్పష్టం చేశారు.



## ఇరాన్‌లో భారీ అగ్నిప్రమాదం

- 8 మంది మృతి
- 36 మందికి గాయాలు

ప్రజాభూమి ప్రతినిధి, టెహ్రాన్ : టెహ్రాన్ సమీపంలో ఉన్న ఒక షాపింగ్ మాల్‌లో జరిగిన భారీ అగ్నిప్రమాదం లో ఎని మిది మంది మరణించగా, 36 మంది గాయపడినట్లు ప్రభుత్వ టీవీ వెల్లడించింది.

- మిగతా 2లో..



## ప్రభుత్వ ఏర్పాటుకు గవర్నర్ అనుమతి కోరిన విజయ్

ప్రజాభూమి ప్రతినిధి, తమిళనాడు : తమిళనాడు గవర్నర్ విశ్వనాథ్ ఆర్లేకర్ ను టివికె అధినేత విజయ్ బుధ వారం కలిశారు. ప్రభుత్వ ఏర్పా టునకు గవర్నర్ అనుమతి కోరారు. రేపు లేదా ఎల్లుండి విజయ్ ప్రమాణస్వీకారం చేయనున్నారు.

- మిగతా 2లో..

## రాష్ట్రంలో భారీ పెట్టుబడులకు 17వ ఎస్ఐపీబీ ఆమోదం

- విశాఖలో రూ.1 లక్ష కోట్లతో రిలయన్స్ డేటా సెంటర్‌కు గ్రీన్ సిగ్నల్
- సత్యసాయి జిల్లాలో రూ.51 వేల కోట్లతో సోలార్ పవర్ ప్లాంట్
- కడపలో రూ.12 వేల కోట్లతో అదానీ హైడ్రో ఎనర్జీ పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టు
- తిరుపతిలో రూ.2,500 కోట్లతో రాయల్ ఎన్‌ఫీల్డ్ మోటర్ సైకిల్ తయారీ పరిశ్రమ
- రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం... 39 వేల మందికి ఉద్యోగాలు
- నిర్దేశిత గడువుకు ముందే అనుమతులతో ఓ బ్రాండ్ సృష్టిద్దాం
- సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన 17వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల బోర్డు సమావేశం



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి: రాష్ట్రానికి మరో భారీ పెట్టుబడి వస్తోంది. విశాఖలో రిలయన్స్ సంస్థ రూ.1,08,010 కోట్లతో డేటా సెంటర్ ఏర్పాటుకు ముందుకు వచ్చింది. అలాగే సత్యసాయి జిల్లాలో రూ.51 వేల కోట్లతో సోలార్ పవర్ ప్లాంట్ ను, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టంను కూడా రిలయన్స్ సంస్థ ఏర్పాటు చేయనుంది. కడపలో రూ.12 వేల కోట్లతో అదానీ హైడ్రో ఎనర్జీ పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టును, తిరుపతిలో రూ.2,500 కోట్లతో రాయల్ ఎన్‌ఫీల్డ్ మోటార్ సైకిల్ తయారీ పరిశ్రమను ఏర్పాటు చేయనుంది.

వీటితో పాటు పలు పెట్టుబడులకు రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు బుధవారం ఆమోదం తెలిపింది. **ప్రతీ ఒప్పందం గ్రౌండ్ కావాలి :** రాష్ట్రంలో పెట్టుబడులకు సంబంధించి వచ్చిన ప్రతీ ప్రతిపాదనా ఒప్పందంగా మారాలని...కుదుర్చుకున్న ప్రతీ ఒప్పందం పెట్టుబడిగా రూపాంతరం చెందాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు.

2 లో



## అనధికార సెలవులపై సర్కార్ సీరియస్

- 51 మంది ప్రభుత్వ వైద్యులకు ఉద్వాసన
- రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : సర్కారు వైద్యుల అనధికారిక సెలవులపై రాష్ట్ర ప్రభుత్వం ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. 51 మంది బోధనాసుపత్రుల వైద్యులకు ఉద్వాసన పలుకుతూ రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాలు జారీ చేశారు.

- మిగతా 2లో..

## బిజెపిలో ప్రతి ఆరవ ఎంపీ ఓటు చోరీతోనే గెలిచారు

» లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ



ప్రజాభూమి ప్రతినిధి, న్యూఢిల్లీ : లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ బుధవారం బిజెపిపై తీవ్ర విమర్శలు చేశారు. బిజెపి ఎంపీలు ఓట్ల చోరీతోనే గెలిచి పార్లమెంటుకి వెళ్లారని ఆయన ఆరోపించారు. బిజెపిలోని ప్రతి ఆరవ ఎంపి ఓట్ల చోరీతోనే ఎన్నికల్లో గెలిచారని రాహుల్ విమర్శించారు.

'ఓట్ల దొంగతనం ద్వారా కొన్నిసార్లు వ్యక్తిగత సీట్లను, మరికొన్నిసార్లు ఏకంగా ప్రభుత్వాన్నే దొంగిలిస్తారు. లోక్‌సభలో ఉన్న 240 బిజెపి ఎంపీల్లో దాదాపు ప్రతి ఆరవ ఎంపి ఓటు చోరీ ద్వారా సీటు దక్కించుకున్నారు' అని రాహుల్ ఎక్స్‌లో పోస్టు పేర్కొన్నారు. కాగా, అలాంటి ఓటు చోరీకి పాల్పడే వారిని గుర్తించడం కష్టమేమీ కాదు. బిజెపి పరిభాషలో చెప్పాలంటే వారిని 'ఘుస్పేథియా' (చొరబాటు దారులు) అని పిలవాలా? ఉదాహరణకు హర్యానా సంగతేంటి?

- మిగతా 2లో..



## విమర్శించడం తప్ప పేర్ని నానికి బందరు ప్రయోజనాలు పట్టవు

» మంత్రి కొల్లు రవీంద్ర » బందరు చరిత్ర తిరగరాసేలా నగరాన్ని అభివృద్ధి చేస్తామన్న కొల్లు రవీంద్ర » రోడ్లు, తాగునాటి సౌకర్యాలు కల్పించడమే ప్రధాన లక్ష్యమని వెల్లడి » గత ప్రభుత్వం టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అందకుండా చేసిందని విమర్శ

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : బందరు (మచిలీపట్నం) చరిత్ర తిరగరాసేలా నగరాన్ని అభివృద్ధి చేస్తామని మంత్రి కొల్లు రవీంద్ర ధీమా వ్యక్తం చేశారు. ఈరోజు బందరులో తాగునీటి పైపులైన్లు, డీడబ్ల్యూఎమ్ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఆయన...

2 లో

## ప్రజావసరాలే ప్రభుత్వ ప్రాధాన్యతలు



### కలెక్టర్లకు దిశా నిర్దేశం చేయనున్న ముఖ్యమంత్రి

» నేడు,రేపు రాష్ట్ర సచివాలయంలో 7వ కలెక్టర్ల కాన్ఫరెన్స్ » బెస్ట్ ప్రాక్టిసెస్‌ను ప్రజెంట్ చేయనున్న పలువురు కలెక్టర్లు, ఎస్పీలు » అభివృద్ధి-సంక్షేమం-గ్రోత్ ఇండికేటర్లపై సమీక్షించనున్న సీఎం

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి :

ప్రజావసరాలే ప్రభుత్వ ప్రాధాన్యతలు అనే దిశగా ప్రజా ప్రభుత్వం పని చేస్తోంది. దీన్ని పక్కాగా అమలు చేయడానికి జిల్లా కలెక్టర్లతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎప్పటికప్పుడు సమావేశమవుతున్నారు. క్రమం తప్పకుండా కలెక్టర్ల కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నారు. దీంట్లో భాగంగా సీఎం చంద్రబాబు అధ్యక్షతన నేడు రేపు 7వ కలెక్టర్ల కాన్ఫరెన్స్ సమావేశం జరగనుంది. రెండు రోజుల పాటు జరగనున్న ఈ సమావేశాల్లో జిల్లా కలెక్టర్లతోపాటు...

2 లో..

ప్రజాభూమి
గురువారం, మే 7, 2026


# స్వర్ణలతనా...మజాకనా...?

అయితే ఏడు సంవత్సరాల ఆమె పదవి కాలం లో ఎన్నో అద్భుతమైన పనులు చేసిన ఆమె ఎందరో పబ్లిసర్స్ ఉసురు పోసుకున్నదని చెప్పాలి.

ఒక వ్యక్తి జర్నలిజం మక్కువతో ఒక పత్రికను స్థాపించుకుని అటు పిఆర్జిఐ నిబంధనలు ఇటు ప్రభుత్వ నిబంధనలను సరించి పత్రిక్షను నడువుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం ఏదయితే జీఓ నెంబర్ 646 ప్రకారం ఎంఫ్యాన్మెంట్ కొరకు దరఖాస్తు చేసుకుంటే ఏళ్ళు గడిచిన సంబదిత ఆర్జేడీలు విచారణ చేసి పూర్తి స్థాయి నివేదిక సమర్పించిన నిమ్మకునీరెత్తి నట్లు ఉంటూ ఏంతో మంది పబ్లిసర్స్ జీవితాలను బుగ్గిపాలు చేసిందని చెప్పచ్చు.అయితే గత ప్రభుత్వ హాయం లో చిన్న పత్రికలు నిరాదరణకు గురై అల్లాడి పోయి కూటమి ప్రభుత్వం వచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేయగలుగుతూ ప్రజలకు సమాచారం చేరవేసేందుకు కోట్లాది రూపాయలు నిధులు వెచ్చిస్తున్న పాపం ఈమె సొంత జీతం ఇస్తున్నట్లుగా తనకు తానే స్వయం ప్రకటిత మేధావి గా ఊహించుకుని చిన్న పత్రికా యజమాన్యాలను ఉసూరుమనిపించేలా చేసి పైశాచిక ఆనందం పొందుతూ ఆమెకు వంగి వంగి దండాలు పెట్టి దండలు వేసి దండిగా అమ్యాయ్యలు ఇచ్చిన వారికి ఎలాంటి నిబంధనలు లెక్క చేయక ఏంఫ్యాన్మెంట్ చేసి అయోచిత లబ్ది పొంది మిగిలిన వారి అసలకు నీళ్లు చల్లింది.

అయితే ఈ వ్యవహారం లో ఆమె అనుయాయులు గా ఉంటూ ఏంఫ్యానల్మెంట్ దరకాస్తూ వస్తే ఒకరికి పండగ కాగా మరొకరికి వారింటి సొమ్ము ఏదో పోతున్నదన్న ఇదితో ఏదో ఒక వంక చూసుకుని కోడిగుడ్డు మీద ఈకలు పీకడానికి కూడా ఏమాత్రం వెనుకాడని పరిస్థితి తీసుకవచ్చారు.వారే ఒకరు రామకోటి రాస్తూ శ్రీరామ శ్రీరామ అంటుంటే మరొకరు రామునితో "క'పివరిండు ఇట్లనియె అని అంజనాస్తుతుడు ఇద్దరు కలిపి అమ్మగారికి అది ఇది నేర్పి వీరి పైశాచికత్వాన్ని ప్రదర్శించి పబ్లిషర్స్ జీవితాల్లో చెలగాటం ఆడుకున్నారు. అయితే ఇంతవరకు అయ్యో ఎంతటి ఘోర మైన అపరాధం జరిగిందని అనుకుంటున్న నేపథ్యంలో అడిషనల్ డైరెక్టర్ అమ్మగారు రామకోటి రాసే భక్తుడు అంజనాస్తుతుడు కలిపి అమ్మ ఆఖరి ఉద్యోగ సమయాల్లో అన్ని చక్కబెట్టుకున్నారనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి.

ఏల ననగా ఇదంతా ఒక హరికథ సారాంశం లాగా ఉంది.ఏడు సంవత్సరాలు ఏ కాగితం ముట్టలేదు అమ్మగారు.ఇక ఈ అయ్యగార్లయితే ఈ పేపర్ జిరాక్స్, ఈ పేపర్ కు ఇవి లేవని అమ్మగారు ఆ ఫైల్ ముట్టుకుంటే మసయిపోతామని చెప్పి అదే కూతలు అవే అబద్ధాలు, అవే తప్పుడు పనులు ఆ ప్రభుత్వం లో చేసి ఈ ప్రభుత్వం లో గత డైరెక్టర్ ని ఇదే తరహాలో ఆయనకే పాఠాలు చెప్పడానికి సాహసం చేయగా ఆయన ఈ రామకోటి భక్తుడికి జ్ఞానోదయం చేసి అంతా ఒక దారి తెద్దామని చూసే లోపల అయ్యో ఇది సమాచార శాఖ నా మజాకా నా అని బదిలీ పై వెళ్లిపోయారు. ఆ తదనంతరం ఇతర ఐఏఎస్ లకు పోస్టింగ్ ఇచ్చినా ,ఇంచార్జి ఇచ్చిన ఈ శాఖ కార్యాలయం గడప తొక్కలేదు.ఆ తరువాత యువ ఐఏఎస్ విశ్వనాథన్ వచ్చాక కూడా పరిస్థితి అలానే దాపురించిందనే అపోహలు సృష్టించారు పై పెద్దమనుషులు. వీరి నిర్వాహకం కారణంగా నే గతంలో జరిగిన కొన్ని ఎంఫ్యాన్మెంట్ పత్రిక లపై లోకాయుక్త లో కూడా కేసులు నడుస్తూ ఉన్నాయి. అయితే ఈ కేసులు మిగిలిన పాలన పరమైన అంశాలపై పూర్తి స్థాయి అవగాహన చట్టం అమలు అన్ని తెలిసిన ఒక సీనియర్ అధికారి భీస్మాచార్యుడు లాగా ఉండటం తో సమాచార శాఖ కొంత ఊపిరి పీల్చుకుంటుందనేది జగమెరిగిన సత్యం.

ఇక అసలు విషయానికి వస్తే అవినీతి ఎక్కడ ఎలా ఏవిధంగా ఎవరి ద్వారా ఎప్పుడు జరిగిందనే ప్రశ్న లబ్ధి పొందుతున్న మెజార్టీ పబ్లిసర్స్ లో రావచ్చు.అయితే ఇక్కడ ఏడు సంవత్సరాల లో అనేక రకాల కొర్రీలు వేసి ఫైల్స్ అపుకుని ఉన్నారు.ఏ డైరెక్టర్ చెప్పిన ఏ పబ్లిషర్స్ వెళ్లి అడిషనల్ డైరెక్టర్ ను అడిగినా లోకాయుక్త లో ముప్పాల శివాజీ కేసు ను భూతం గా చూపిస్తూ మేడం స్వర్ణలత పిఆర్వో శ్రీనివాస్,సుపరిండెంట్ శ్రీనివాస్ లు ఆ కేసును సాకుగా చూపిస్తూ ఈ పేపర్లు జిరాక్స్ ఇవ్వన్ని చేస్తే కేసుల్లో ఇరుక్కున్న ఆశ్చర్య పోవాల్సినది లేదంటూ పోసుపోనీ పనికిమాలిన కబర్లు చెప్పి ఆఖరికి డైరెక్టర్ కూడా చికాకు పుట్టిచ్చే లా ఒకానొక దశకు తీసుక వచ్చారని యూనియన్ నాయకులే చెప్పుక రావడం జరిగింది. అయితే మేడం స్వర్ణలత ఉద్యోగ విరమణ గడువు కేవలం ఓ రెండు మూడు రోజుల్లో ముగుస్తుందని అనుకున్న తరుణంలో ఏడు సంవత్సరాలవి,ఏడు నెలల వి చక చక విచారణ, పునర్విచారణ ,పరిశీలన అన్ని ఆఘమేఘాల పై పూర్తి చేసి కమిటీ సభ్యులు కంటే ముందే మేడం స్వర్ణలత నోట్ ఫైల్ పై సంతకాలు పెట్టి సంచి సర్దుకుని శాలువా సన్మానాలు చేయించుకుని వెళ్లడం వెనుక ఉన్న అంతరర్యం మేమిటో ఈ శ్రీరామ ,హనుమ సమేత భక్తులు తెలియ పరచాల్సిన అవసరం ఎంతయిన ఉందని వీరి వల్ల తీవ్రంగా నష్టపోయిన పబ్లిసర్స్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పుడు ఆనాడు అడ్డు వచ్చిన లోకాయుక్త కేసులు కానీ జిరాక్స్ పేపర్స్ కానీ ,ఇవన్నీ ఎంఫ్యాన్ ల్మెంట్ అయితే ప్రభుత్వ ఖజానాకు గండి పడటం అనేది ఎలా పరిష్కరించబడిందనేది వారే చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు జర్నలిస్టులు అభిప్రాయం సర్వత్రా వ్యక్తం చేస్తున్నారు.

దీని కంటే ముందుగా ఆశ్చర్య కర విషయం ఏమిటంటే మేడం స్వర్ణలత ఆర్జేడీ గా వెలగబెట్టిన విజయవాడ జోన్ ఎన్టీఆర్ జిల్లా లో అక్రిడేషన్ కోసం ఇచ్చిన సర్క్యులేషన్ లో కొన్ని మీడియం జాబితాలో చేర్చబడి అక్రిడేషన్ కార్డులు మంజూరు కూడా అయ్యి మూడు పువ్వులు ఆరు కాయలగా విరాజిల్లుతున్న సందర్భంలో మేడం స్వర్ణలత అవే పత్రికలకు చిన్న పత్రికల విభాగంలో ఎంఫ్యాన్మెంట్ చేయడానికి విచారణ, పరిశీలన, పూర్తి నివేదిక సిద్ధం చేసి బుట్ట సర్దుకుని ఇక నా పని అయిపోయిందని ఆ అవినీతి పరులతో సన్మానాలు చేయించుకుని నిస్సిగ్గుగా వెళ్తే ఇదేనా సమాచార శాఖ అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ఇంకోక ఆశ్చర్యకర విషయం ఏమిటంటే ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సమాచార శాఖ లో చిన్న పెద్ద పత్రికలు అన్న కేటగిరి మాత్రమే ఉన్నప్పుడు మేడం స్వర్ణలత ఆర్జేడీ గా ఉన్నా ఎన్టీఆర్ జిల్లా లో మీడియం కేటగిరి సర్క్యులేషన్ కలిగి ఉన్న పత్రిక లకు ఇదే జిల్లా నుండి విడిపోయి ఉమ్మడి జిల్లా గా అక్రిడేషన్ లకు పరిగణనలోకి తీసుకున్న కృష్ణా జిల్లాలో ఒక్కటంటే ఒక్క అక్రిడేషన్ కార్డు కు అర్హత లేదని ఆ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ ఈ మీడియం పత్రికల పబ్లిషర్స్ ని కార్యాలయ గేటు కూడా తాక నివ్వలేదు. మరి ఇన్ని వేల సర్క్యులేషన్ ఉన్నా మీడియం క్యాటగిరి పత్రికలు పక్క జిల్లా లో ఎందుకు కనిలించడం లేదు.కనీసం ఎంఫ్యాన్మెంట్ చేసే అధికారులయిన ఈ పత్రిక ల స్వభావం, వాటి స్వరూపం అయిన చూసారా అని గట్టిగా నీలదీస్తే అవును చూసామని సమాధానం చెప్పగలిగే సత్తా ఉందా అనే ప్రశ్న నేడు అందరి నోట వినిపిస్తోంది. మరి ఇలాంటి దౌర్భాగ్యకర పరిస్థితులలో సమాచార శాఖ మార్చిన వీరిలో ఎవరు ఎవరిని కరునించారు... ఎవరి కరుణ ఎవరి మీద పాడింది ఇలా అనేమా6 రకాల విమర్శలతో కూడిన ప్రశ్నలు తలెత్తుతున్న నేపథ్యంలో మేడం స్వర్ణలత సమాచార శాఖ లో సరికొత్త రికార్డు సృష్టించి ఆమె జీవితాన్ని స్వర్ణమయం చేసుకుందని అనడంలో తప్పుందని బావిస్తే ఇక ఈ సమాజం లో ధర్మం న్యాయం అన్నవి వెతుక్కుంటే గాని దొరకవని అనుకొని బ్రతకడం తప్ప ఇంకొకటి లేదని చెప్పాలి.

## సంపాదకీయం

### మమతా బెనర్జీ అహంకారం !

ప్రజాస్వామ్యంలో నిరంకుశంగా ఉంటామంటే కుదరదు. ప్రజలు ఎన్నుకుంటే నేతలు..లేదంటే అంతే సంగతులు. భారత ప్రజాస్వామ్యంలో ఎవరైనా రాజ్యాంగ బద్ధంగా ఉండాల్సిందే. కాదూకూడదంటే... కుదరదు. ఇటీవల ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ముగిసి..ఫలితాలు కూడా వచ్చేశాయి, బెంగాల్లో బిజెపి అధికారం చేపట్టబోతోంది. తమిళనాడులో నటుడు విజయ్ స్థాపించిన టివికె పార్టీ అధికారం దక్కించు కుంది. ఇంతవరకు ఇవే పెద్ద మార్పులు. కేరళలో ఎల్డిఎఫ్ స్థానంలో యూడిఎఫ్ అధికారం కైవసం చేసుకుంది. అసోం, పాండిచ్చేరిల్లో పాత ప్రభుత్వాలే కొత్తగా కొలువుదీర బోతున్నాయి. ఈ క్రమంలో బెంగాల్లో గత పదేహేనేళ్ల మమతా బెనర్జీ పాలనలో అనేక అరాచకాలను చూశాం. తానూ బంగ్లాదేశ్‌లో లాగా ఓ దేశానికి రాణిని అని భ్రమిశారు. అడ్డూ అదుపులేకుండా ఆరాచకాలకు తెలేపారు. చొరబాటుదార్లకు గేట్లు తెరిచారు. ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు ఇచ్చి వారిని పర్మినెంట్‌గా ఓటర్లను చేశారు. కానీ సర్ ప్రక్రియతో ఆమె ఆటలు సాగలేదు. అలాగే ఆమె తీరుతో ప్రజల్లో గూడుకట్టుకున్న ఆగ్రహం కట్టలు తెంచుకుంది. ఓట్ల రూపంలో తమ తీర్పును తెలిపారు. 95 శాతం మంది, అందులో మహిళల క్యూలు కట్టి మమతను ఓడించారు. ప్రజల తీర్పును గౌరవించాల్సిన మమతా బెనర్జీ తాను ఓడిపోలేదని, రాజీనామా చేయలనని, బిజెపి వందసీట్లు చోరీ చేసిందని దగుల్బాజీ మాటలు మాట్లాడారు. అసోం, బెంగాల్లో ఓట్ చోరీ జరిగిందని రాహుల్ కూడ వంతపాడారు. మరి తమిళనాడు, కేరళలో ఓట్ చోరీ ఎదుకు జరగలేదో రాహుల్ చెప్పాలి. రాహుల్ ఓట్ చోరీ పేరుతో ఇంకా నాటకాలు ఆడితే ప్రజలు క్షమించరని గుర్తించాలి. విపక్షనేత కూడా మతిభ్రమించి మాట్లాడడం అలవాటు చేసుకున్నారు. మమత బెనర్జీ తాను ఇండియాలో ఉన్న వెస్ట్ బెంగాల్ ముఖ్యమంత్రిగా పనిచేశానని అనుకోవడం లేదు. బంగ్లాదేశ్‌లాగా తనది కూడా స్వతంత్ర రాజ్యం అనుకుంటున్నారు. అందుకే రాజ్యంగం విలువ తెలియకుండా మాట్లాడుతున్నారు .ఆ రాజ్యంగమే ఆమెను 15 ఏళ్లపాటు సిఎంగా మోసిందని గుర్తించడం లేదు. ఓటమితో మమతలో అసహనం పెరిగింది. ఏం మాట్లాడాలో తెలియడం లేదు. రాహుల్ ఓట్‌చోరీని సీట్ల చోరీతో పోల్చి మాట్లాడారు. పశ్చిమబెంగాల్ ఎన్నికల్లో బీజేపీ కుట్రలతోనే గెలిచిందని మమతా బెనర్జీ అంటున్నారు. బీజేపీకి ఈసీ ఏజెంట్‌గా మారిందని ఆక్షేపణ తెలిపారు. ఈ ఎన్నికలో ప్రధాన విలన్ ఎన్నికల సంఘమేనని విమర్శలు గుప్పించారు. 100పైగా సీట్లు లూటీ చేశారని, తాను ఎన్నికల్లో ఓడిపోలేదని చెప్పారు. అందువల్ల తాను రాజీనామా చేసే ప్రసక్తి కూడా లేదన్నారు. రాజ్‌భవన్‌కు వెళ్లనని, రాజీనామా చేయమని తనను ఎవరూ ఒత్తిడి చేయలేరని స్పష్టం చేశారు. పశ్చిమబెంగాల్ ఎన్నికల ఫలితాల అనంతరం తొలిసారి మీడియా సమావేశంలో మంగళవారం నాడు మమతాబెనర్జీ మాట్లాడుతూ..రాజ్యాంగ వ్యతిరేక వ్యాఖ్యలు చేశారు. రాజీనామా చేయకుంటే బర్తరఫ్ చేస్తారని అసోం ముఖ్యమంత్రి హిమంతబిశ్వ శర్మ గట్టిగానే హెచ్చరించారు. 15 ఏళ్లపాటు ఇవిఎంలతోనే మమత గెలిచారు. ఇప్పుడేమో ..ఈ ఎన్నికల్లో విలన్‌గా ప్రధాన ఎన్నికల కమిషనర్ వ్యవహరించారు. బెంగాల్‌లో ఈవీఎంలను లూటీచేశారని ఆరోపించడం చూస్తే మతి భ్రమించిందనే అనుకోవాలి. ఉద్దేశ్య పూర్వకంగానే ఒక ప్లాన్ ప్రకారం తనను ఓడించారని, ఎన్నికల కమిషన్‌ను దుర్వినియోగపరిచి బీజేపీ విజయం సాధించిందని, తన జీవితంలో ఎప్పుడూ ఇలాంటి ఎన్నికలు చూడలేదని కూడా చెప్పుకొచ్చారు. కౌంటింగ్ సెంటర్లలో టీఎంసీ కార్యకర్తలను కొట్టారని, తనను 'సీఆర్‌పీఎఫ్ గూండాలు' పొత్తికడుపులో తన్ని కౌంటింగ్ సెంటర్ నుంచి గెంటేశారని తీవ్రారోపణలు చేశారు. ఎస్ఐఆర్ నుంచి 90 లక్షల ఓట్లను తొలగించా రనీ, కోర్టుకు వెళ్లడంతో 32 లక్షల ఓట్లు చేర్చారని, టీఎంసీని ఓడించేందుకు అన్నిరకాలుగా ఎత్తుగడలు పన్ని 100 సీట్ల వరకూ బీజేపీ లూటీ చేసిందని విమర్శించారు. నిజానికి గతంలో మమతా బెనర్జీ పకడ్బందీగా ఇవన్నీ చేశారు. మమతను సుప్రీం కూడా చీవాట్లు పెట్టింది. అయినా ఆమెలో మార్పు రాలేదు. ఆమెను 15 ఏళ్లు భరించడమే ఎక్కువ. ఇలాంటి నేతలు ఉన్నందుకు సిగ్గుపడాలి. ఉమ్మడిగా పోరాటం కోసం తాను 'ఇండి' కూటమిలోనే తాను కొనసాగుతానని కూడా స్పష్టం చేశారు. అందుకేనేమో రాహుల్ కూడా ఆమె పట్ల సానుభూతి ప్రకటించారు. కేరళ, తమిళనాడు తప్ప అంతా ఓట్ చోరీ జరగిందని పాత ఆవుకథను మళ్లీ పదేపదే చెప్పారు. నిజానికి పశ్చిమబెంగాల్, తమిళనాడు, కేరళం రాష్ట్రాల్లో పాలక పార్టీల, కూటములను ప్రజలు ఓడించి మార్పును కోరుకున్నారు. దేశంలో ఎక్కడా ఉనికిని పెంచుకోలేక పోయిన కాంగ్రెస్‌కు కేరళంలో గెలుపు కొత ఊరటనిచ్చేదిగా ఉంది. కేరళంలో వరుసగా రెండు తడవలు అసాధారణంగా గెలిచిన వామపక్ష ప్రజాతంత్ర సంఘటన (ఎల్‌డిఎఫ్) ప్రభుత్వం ఓడిపోవడం అన్నది క ఊడా ప్రజలు కోరుకున్న మార్పులో భాగమే. అంతే తప్ప కాంగ్రెస్ మీద ప్రేమతో కాదు. ఇకపోతే తమిళనాడు ఫలితం అనూహ్యం. ప్రముఖ సినీ నటుడు విజయ్ కొత్తగా పెట్టిన టివికె పార్టీకి వందకుపైన సీట్లొచ్చాయి. మరికొందరిని కలుపుకొని ఆయనే కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నారు. మరి ఇక్కడ బిజెపి ఓటు చోరీ చేయలేకనా అన్నది మమతా బెనర్జీ చెప్పాలి. రెండేళ్ల కింద జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో డిఎంకె కూటమి క్లీన్ స్వీప్ చేసింది. అంతలోనే డిఎంకెపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తం కావడానికి రాజకీయ సమీకరణాలు, సామాజిక అంశాలు ప్రముఖంగా పని చేశాయని అర్థమవుతుంది. బిజెపి ఎంతగా పాకులాడినా తమిళనాట ప్రాంతీయ పార్టీలనే ప్రజలు ఆదరించారు. పశ్చిమబెంగాల్‌లో మమత పార్టీ టిఎంసి అవినీతిమయమైంది. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో, శాంతి భద్రతలను పరిరక్షించడంలో ఘోరంగా విఫలమైంది. బంగ్లాదేశ్ నుంచి అక్రమ చొరబాటు అంశాన్ని రాజకీయంగా ఉపయోగపెట్టుకుంది. ఇవన్నీ మరచిన మమత తానేదో పునీతురాలినని చెప్పకోవడం, సిఎంగా రాజీనామా చేయనని ప్రకటించుకోవడం అహంకారంతో కూడిన అవివేకానికి నిదర్శనం. అలా చేస్తే బర్తరఫ్ చేయడం తప్ప మరోమార్గం ఉండదు.

## బిజెపిలో ప్రతి ఆరవ ఎంపీ ఓటు చోరీతోనే గెలిచారు

అక్కడ మొత్తం ప్రభుత్వమే ఒక 'ఘుస్పేథియా'. ఓటర్ల జాబితాలను, ఎన్నికల ప్రక్రియను వక్రీకరించడానికి వారు తమ గుప్పిట్లో ఉంచుకునే, తమకు అనుకూలంగా మలచుకునే సంస్థలే స్వయంగా 'రిమోట్ కంట్రోల్' చేస్తున్నాయి. వారి (బిజెపి నేతలు) అసలు భయం సత్యమే. ఎందుకంటే, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగితే, వారు ఈ రోజు 140 సీట్లు కూడా గెలుచుకోలేరు అని రాహుల్ ఎక్స్‌లో పోస్టు చేశారు.

## అనధికార సెలవులపై సర్కార్ సీరియస్

వీరిలో 8 మంది అసోసియేట్, 41 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లు, ఇద్దరు ట్యూటర్లు ఉన్నారు. మరో 33 మంది వైద్యులకు ఛార్జి మెమోలు జారీ చేశారు. త్వరలో మరో ముగ్గురు ప్రొఫెసర్లపైనా చర్యలు తీసుకుంటామని మంత్రి ప్రకటించారు. వైద్యుల బాధ్యతారాహిత్యాన్ని ఉపేక్షించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఏడాదిగా విధులకు దూరంగా ఉన్నవారిని రాజీనామా చేసినట్టుగా భావించి చర్యలు తీసుకునే అధికారం ప్రభుత్వానికి ఉంది. అయితే, సంజాయిషీ నోటీసులు జారీ చేసి, తగిన సమయం ఇచ్చినా వారి నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో 51 మంది వైద్యులను విధుల నుంచి తప్పించినట్లు ప్రభుత్వం వివరించింది.

## ఇరాన్‌లో భారీ అగ్నిప్రమాదం



టెహ్రాన్ ప్రావిన్స్‌లోని అండిషే పట్టణంలో ఉన్న అర్ఘవాన్ షాపింగ్ సెంటర్ లో మంగళవారం ఈ ప్రమాదం చోటుచేసుకుంది. అగ్నిప్రమాదానికి గల ఖచ్చితమైన కారణం ఇంకా తెలియరాలేదని, అధికారులు దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఐఆర్ఐబి తెలిపింది. బహుళ అంతస్తుల భవనం నుంచి నల్లటి పొగలు ఎగిసిపడుతున్న దృశ్యాలు, అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేసేందుకు చేసిన ప్రయత్నాలు వీడియోల్లో కనిపించాయి. భవనం క్లాడింగ్ మండే స్వభావం కలిగి ఉండటం వల్ల మంటలు వేగంగా వ్యాపించినట్లు స్థానిక అగ్నిమాపక శాఖ తెలిపిందని మిజాన్ న్యూస్ ఏజెన్సీవెల్లడించింది. గంటల పాటు శ్రమించిన అగ్నిమాపక సిబ్బంది చివరకు మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ఘటనకు అమెరికాతో కొనసాగుతున్న ఉద్రిక్తతలకు సంబంధం ఉందా అన్నది ఇప్పటికీ స్పష్టంగా తెలియరాలేదు.

## రాష్ట్రంలో భారీ పెట్టుబడులకు 17వ ఎస్ఐపీబీ ఆమోదం

మొదటి పేజీ తరువాయి

ఒక పెట్టుబడి, పరిశ్రమ రాష్ట్రానికి వచ్చే విషయంలో అనుమతుల నుంచి శంకుస్థాపన, ప్రారంభోత్సవం వరకు నిర్దేశిత గడువులోగా జరిగేలా చూడాలన్నారు.

ఒప్పందం చేసుకున్న కంపెనీల శంకుస్థాపన నుంచి ఉత్పత్తి వరకూ నిర్దుష్టమైన కాలపరిమితిలో జరిగేలా చూడాలని సీఎం దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ పరంగా ఇవ్వాల్సిన అనుమతుల విషయంలో ఒక్క రోజు కూడా జాప్యం జరగకూడదు అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అనుమతుల జారీ విషయంలో ఏపీ బ్రాండ్ సృష్టించాలని సూచించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో పెట్టుబడులను ఆకర్షించాలంటే ఇతరుల కంటే మనం ఎలా భిన్నమో ఏపీలో అనుమతులు ఎంత సులభతరమన్నది చాటి చెప్పాలని ఆయన స్పష్టం చేశారు. ఏపీలో ప్రాజెక్టులు రావాలన్న తపన ఉన్న అధికారులను అనుమతులు ఇచ్చే స్థానాల్లో నియమించాలని సూచించారు.

**వన్ ఫ్యామిలీ- వన్ ఎంట్రప్రెన్యూర్‌లో ఎంఎస్ఎంఈలు కీలకం**

సచివాలయంలో జరిగిన 17వ ఎస్ఐపిబి సమావేశంలో 25 ప్రాజెక్టులకు చెందిన రూ.2,01,023 కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపారు. ఈ ప్రాజెక్టుల ద్వారా 39,067 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."పెట్టుబడుల విషయంలో భారీ పరిశ్రమలకు ఎంత ప్రాధాన్యం ఇస్తున్నామో...ఎంఎస్ఎంఈలకు అంతే ప్రాధాన్యం ఇవ్వాలి. వన్ ఫ్యామిలీ, వన్ ఎంట్రప్రెన్యుర్ విషయంలో ఎంఎస్ఎంఈలు కీలక పాత్ర పోషిస్తాయి. అన్ని పారిశ్రామిక ప్రాంతాలకు గ్యాస్ పైప్ లైన్ అందుబాటులో ఉండేలా మౌలిక సదుపాయాలు కల్పించాలి. ఫుడ్ ప్రాసెసింగ్ లో రంగంలో రాష్ట్రంలో అపార అవకాశాలు ఉన్నాయి. వాటిని సద్వినియోగం చేసుకుని పెట్టుబడులు గ్రౌండ్ అయ్యేలా చూడాలి. మన రాష్ట్రంలో ఉద్యాన, వాణిజ్య పంట ఉత్పత్తులకు విలువ జోడింపు జరగాలి. ఆయిల్ పాం, మామిడి, కొబ్బరి, కోకో సహా పలు పంటలకు వ్యాల్యూ అడిషన్ ఇస్తే రైతులకు ఎంతో మంచి జరుగుతుంది" సీఎం చంద్రబాబు అన్నారు. ఈ సమావేశంలో సీఎస్ సాయిప్రసాద్, మంత్రులు టీజీ భరత్, అచ్చెన్నాయుడు, సుభాష్, వివిధ శాఖల అధికారులు, వర్చువల్‌గా మంత్రి పయ్యావుల కేశవ్ పాల్గొన్నారు.

## ప్రజావసరాలే ప్రభుత్వ ప్రాధాన్యతలు

మొదటి పేజీ తరువాయి




వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరుకానున్నారు. ఇటీవల కాలంలో ప్రజా ప్రతినిధులతో ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లాల వారీగా సమీక్షా సమావేశాలు నిర్వహించిన క్రమంలో జరుగుతున్న ఈ 7వ కలెక్టర్ల కాన్ఫరెన్స్ ప్రాధాన్యత సంతరించుకుంది. పరిపాలనలో ప్రభుత్వ సమర్థతను మరింత మెరుగుపరిచేలా దిశానిర్దేశం చేయడం... అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు పురోగతిని సమీక్షించడమే లక్ష్యంగా రెండు రోజుల కలెక్టర్ల కాన్ఫరెన్సును సీఎం చంద్రబాబు నిర్వహించనున్నారు. ఈ రెండు రోజుల సమావేశాల్లో భాగంగా తొలి రోజున స్వర్ణాంధ్ర పది సూత్రాలు, జిల్లాల వారీగా జీఎస్‌డీపీ గ్రోత్, కేంద్ర ప్రాయోజిత పథకాలు, ఫిర్యాదుల పరిష్కారం, పెట్టుబడులు పెట్టిన కంపెనీల గ్రౌండింగ్, ఫైళ్ల క్లియరెన్స్, ఆర్టీజీఎస్ వంటి అంశాలపై సమీక్షించనున్నారు. ఇక పలువురు కలెక్టర్లు తమ తమ జిల్లాల్లో వివిధ అంశాల్లో అవలంభిస్తున్న బెస్ట్ ప్రాక్టీసెస్‌ను... కలెక్టర్ల సదస్సులో ప్రజెంట్ చేస్తున్నారు. ఇలా ప్రజెంట్ చేసిన వాటిల్లో బాగున్నవి... రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలని సీఎం ఆదేశిస్తున్నారు. ఈ క్రమంలో 7వ కలెక్టర్ల కాన్ఫరెన్స్ సమావేశంలో నాలుగు జిల్లాలకు చెందిన కలెక్టర్లు... తాము ఆచరించిన బెస్ట్ ప్రాక్టీసెస్ ను తొలి రోజు ప్రజెంట్ చేయనున్నారు. అలాగే 5, 6 జిల్లా కలెక్టర్ల సమావేశంలో ప్రజెంట్ చేసిన బెస్ట్ ప్రాక్టీసెస్ అమలు ఏ మేరకు వచ్చిందనే అంశం పైనా సీఎం సమీక్షించనున్నారు. ఇక రెండో రోజు సమీక్షా సమావేశంలో సంజీవని, సమ్మర్ యాక్షన్ ప్లాన్, సూపర్ సిక్స్, సంక్షేమం, రెవెన్యూ, ఆదాయార్జనశాఖలు, విద్య, నైపుణ్యాభివృద్ధి, శాంతి భద్రతలపై ముఖ్యమంత్రి సమీక్ష చేస్తారు. రెండవ రోజు భోజన విరామం అనంతరం జిల్లా ఎస్పీలు సమావేశంలో పాల్గొంటారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 06.30 గంటల వరకూ రెండు రోజుల పాటు కలెక్టర్ల సమావేశం జరగనుంది.

## రాజకీయ నాయకులకు డబుల్ ఫైన్..



అనకాపల్లి జిల్లాలో 'సురక్షిత రోడ్లు.. సురక్షిత జీవితం' నినాదంతో నిర్వహించిన బైక్ ర్యాలీలో ఆమె పాల్గొన్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అడ్డరోడ్డు నుంచి నక్కపల్లి వరకు జరిగిన ఈ బైక్ ర్యాలీలో మంత్రి అనిత మాట్లాడుతూ.. "లక్షల రూపాయలు పెట్టి బైక్ కొనేవారు, ప్రాణాలను కాపాడే వెయ్యి రూపాయల హెల్మెట్‌ను కొని ధరించడానికి ఎందుకు ఆలోచిస్తున్నారు? ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదాల్లో చాలా మంది హెల్మెట్ లేకపోవడం వల్లే ప్రాణాలు కోల్పోయారు. ప్రాణం విలువను ప్రతి ఒక్కరూ గుర్తించాలి" అని అన్నారు. ఈ సందర్భంగా తన పాయకరావుపేట నియోజకవర్గంలో జరిగిన రోడ్డు ప్రమాదాలను గుర్తుచేసుకుని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. "ప్రాణం కంటే విలువైనది ఏదీ లేదు. మన నియోజకవర్గంలో ఒకే నెలలో జరిగిన రోడ్డు ప్రమాదాలు ఎన్నో కుటుంబాలను రోడ్డున పడేశాయి. ఇకనైనా మేల్కొని 'హెల్మెట్ ధరిద్దాం-సురక్షితంగా పయనిద్దాం' అనే నినాదాన్ని పాటిద్దాం. మన ప్రాణాలను, మన కుటుంబాల భవిష్యత్తును కాపాడుకుందాం" అని అనిత పిలుపునిచ్చారు. ర్యాలీలో భాగంగా ఆమె పలువురు వాహనదారులకు స్వయంగా హెల్మెట్లు పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించి, సురక్షితంగా గమ్యస్థానాలకు చేరాలని కోరారు.

## ప్రభుత్వ ఏర్పాటుకు గవర్నర్ అనుమతి కోరిన విజయ్

మొదటి పేజీ తరువాయి

చెన్నైలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో పూర్తి స్థాయి ఏర్పాట్లు చేస్తున్నారు. సుమారు 5,000 సీట్ల సామర్థ్యం ఉన్న ఈ స్టేడియంలో ఏర్పాట్లు పూర్తి చేసి ఉదయం గురువారం 6 గంటల నాటికి సిద్ధం చేయనున్నట్టు టిఎంకె వర్గాలు చెబుతున్నారు. ప్రభుత్వ ప్రమాణస్వీకార కార్యక్రమం కావడంతో స్టేడియం వద్ద పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. నెహ్రూ స్టేడియంలో ప్రమాణస్వీకారానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రమాణస్వీకారానికి రాహుల్ గాంధీ సహా ప్రముఖులు హాజరుకానున్నారు. లోక్ భవన్ కు వెళ్లిన విజయ్ గవర్నర్ తో సమావేశమయ్యారు. తమిళనాడులో తదుపరి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు అనుమతి కోరారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఏకైక అతిపెద్ద పార్టీగా తమిళగ వెట్రి కజగం (టివికె) అవతరించింది 108 స్థానాలను కైవసం చేసుకుంది. కాగా, ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు 118 సీట్ల మెజారిటీ మార్కు అవసరం. ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత.. సభలో తన ప్రభుత్వ మెజారిటీని విజయ్ నిరూపించుకోవాల్సి ఉంటుంది. ఇది రెండో దశ. టివికె కి కాంగ్రెస్ మద్దతు ఉన్నప్పటికీ ఇంకా సాయం అవసరం. కాంగ్రెస్ కాకుండా స్వతంత్రులతో సహా విజయ్ బృందంలో చేరడానికి ఇంకా ఎవరెవరు వస్తారనే దానిపై స్పష్టత లేదు. రెండు సీట్లు గెలుచుకున్న విసికె .. టివికె కు మద్దతుపై అంతర్గత చర్చలు జరుపుతోంది. డిఎంకె 59 సీట్లు, ఎఐఎడిఎంకె 47, పిఎంకె 4, ఐయూఎంఎల్ 2, సిపిఐ 2, సిపిఐ(ఎం) 2, బిజెపి, డిఎండికె, ఎఎంఎంకె ఒక్కో సీటును గెలుచుకున్నాయి.

## విమర్శించడం తప్ప పేర్ని నానికి బందరు ప్రయోజనాలు పట్టవు

మొదటి పేజీ తరువాయి

ప్రతి ప్రాంతానికి రోడ్లు, తాగునీటి సౌకర్యాలు కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం మున్సిపాలిటీ అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, కేవలం విమర్శలకే పరిమితమైన మాజీ మంత్రి పేర్ని నానికి బందరు ప్రయోజనాలు పట్టవని మండిపడ్డారు. అభివృద్ధి పనులను ఎవరైనా అడ్డుకోవాలని చూస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. ప్రధానంగా తాగునీటి సమస్య పరిష్కారానికి రూ. 28 లక్షలతో పనులు చేపడుతున్నామని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో బందరు రూపురేఖలు మారుస్తామని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అందకుండా చేసిందని, కరగ్రహారం లేఅవుట్ పేరుతో భూములను తక్కువకు కొని ప్రభుత్వానికి ఎక్కువ ధరకు అమ్మి దోచుకున్నారని ఆరోపించారు. ఇనుము దొంగతనంపై పేర్ని నాని చేస్తున్న ఆరోపణలను కొట్టిపారేస్తూ, నిరుపయోగంగా ఉన్న ఇనుమును ప్రజల అవసరాల కోసం వినియోగించడంలో తప్పులేదని మంత్రి స్పష్టం చేశారు.





## బందరు చరిత్రను తిరగరాస్తా.. అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా మారుస్తా

**మంత్రి కొల్లు రవీంద్ర, కొనకళ్ళ నారాయణ ధీమా..**
**మచిలీపట్నంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

మచిలీపట్నం నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అభివృద్ధికి చిరునామాగా మార్చే బాధ్యత నాదేనని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. బుధవారం ఆయన మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.తాగునీటి పైపులైన్ హౌసింగ్ బోర్డు రింగ్ రోడ్డు నుండి కొత్త కాలనీ వరకు రూ. 28 లక్షల వ్యయంతో 800 మీటర్ల పైపులైన్ పనులకు శంకుస్థాపన. ఉల్లింగపాలెంలో డబుల్ బీమ్ రోడ్డు పనులకు ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ రావుతో కలిసి భూమి పూజ.అభివృద్ధి లక్ష్యాలు - నిధుల వివరాలుమంత్రి రవీంద్ర మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాగానే నగరాన్ని గుంతలు లేని మచిలీపట్నంగా తీర్చిదిద్దామని పేర్కొన్నారు. భవిష్యత్ ప్రణాళికలను ఇలా వివరించారు అమృత్ పథకం రూ. 73 కోట్ల నిధులతో నియోజకవర్గమంతటా తాగునీరు, మురుగునీటి పారుదల (డ్రైనేజీ) పనులు పూర్తి చేస్తాం. త్వరలోనే రూ. 13 కోట్లతో డ్రైనేజీ పనులకు శ ంకుస్థాప న చేయ బోతున్నాం. మురుగునీటిని శుద్ధి చేసేందుకు ఏర్పాటు చేస్తాం.15వ ఆర్థిక సంఘం నిధులతో నగరాన్ని రాష్ట్రానికే ఆదర్శంగా తీర్చిది ద్దుతాం. అధికారులను బెదిరిస్తే తొక్కి పడేస్తాంమాజీ మంత్రి పేర్ని నాని చేసిన ఆరోపణలపై కొల్లు రవీంద్ర నిప్పులు చెరిగారు. గత ఐదేళ్లు అభివృద్ధిని గాలికి వదిలేసి, ఇప్పుడు తప్పుడు విమర్శలు చేస్తున్నారు అని మండిపడ్డారు. మార్కెట్ యార్డులో వృథాగా ఉన్న ఇనుము ను పేదల ఇళ్ల నిర్మాణానికి వాడితే దొంగతనం అంటారా? దమ్ముంటే ఆధారాలు చూపండి. అభివృద్ధిని అడ్డుకుంటూ అధికారులను బెదిరిస్తే సహించేది లేదు, తొక్కి పడేస్తాం.

మంత్రి కొల్లు రవీంద్రముఖ్య విమర్శలు

టిడ్కో ఇళ్లు 2014-19లో కట్టిన ఇళ్లను గత ప్రభుత్వం లబ్ధిదారులకు ఇవ్వకుండా పాడు బెట్టింది. భూ కుంభకోణం కరగ్రహారం లేఅవుట్‌లో వైసీపీ నాయకులు పేదల భూములను తక్కువకు కొని, ప్రభుత్వానికి ఎక్కువ ధరకు అమ్మి జేబులు నింపుకున్నారు.సౌకర్యాల లేమి జగన్ రెడ్డి హయాంలో లేఅవుట్లలో కనీసం రోడ్లు, తాగునీరు ఎందుకు కల్పించలేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు సత్యన్నారాయణ, మోటమర్రి బాబాప్రసాద్, గొర్రెపాటి గోపీచంద్, లోగిశెట్టి స్వామి తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## మచిలీపట్నంలో మోక్షధామంగా స్మశాన వాటికల అభివృద్ధి



**దాతల సహకారంతో రూ. కోటి వ్యయంతో పనులు**
**సుడిగాలి పర్యటనలో రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ వెల్లడి**

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

మచిలీపట్నం నగరంలోని స్మశాన వాటికలను దాతల సహకారంతో అన్ని వసతులతో అభివృద్ధి చేస్తున్నట్లు రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. బుధవారం నగరంలో ఆయన సుడిగాలి పర్యటన చేపట్టారు. ఇందులో భాగంగా ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావుతో కలిసి 50వ డివిజన్ లోని మోక్షధామం స్మశాన వాటికను సందర్శించి, అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు.రూ. 1 కోటి వ్యయం దాతల నుంచి సేకరించిన కోటి రూపాయల నిధులతో స్మశాన వాటికలో భవన నిర్మాణాలు, మౌలిక సదుపాయాల కల్పన జరుగుతోంది. సుమారు 16 ఎకరాల విస్తీర్ణంలో ఈ స్మశాన వాటికను అత్యంత సుశోభితంగా తీర్చిదిద్దుతున్నట్లు మంత్రి వివరించారు. నిర్మాణంలో ఉన్న భవనాలను పరిశీలించిన మంత్రి, పనుల్లో నాణ్యత పాటించాలని మరియు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచనలు ఇచ్చారు.గత కోవిడ్ సమయంలో వసతులు లేక ప్రజలు పడిన ఇబ్బందులను మేము మర్చిపోలేదు. అటువంటి పరిస్థితులు మళ్ళీ రాకూడదనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి నగరం నలుమూలలా ఉన్న స్మశాన వాటికలను అభివృద్ధి చేస్తామని మంత్రి కొల్లు రవీంద్రదాతల ముందుకు రావడం అభినందనీయం అని అన్నారునగరంలోని ఇతర ప్రాంతాల్లో ఉన్న స్మశాన వాటికల అభివృద్ధికి కూడా అనేకమంది దాతలు ముందుకు వస్తున్నారని, అందరి సహకారంతో నగరాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. అంతకుముందు ఆయన ఒకటో డివిజన్‌లో నూతన రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచె నాని, టీడీపీ టౌన్ ప్రెసిడెంట్ స్వామి, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, ఒకటో డివిజన్ ఇంచార్జ్ బత్తిన దాస్, నాగరాజు, ఇతర మున్సిపల్ అధికారులు మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## చిన్నారుల ఆరోగ్యానికి భరోసా





**మచిలీపట్నంలో వెంకట్రామ హాస్పిటల్స్ ప్రారంభం**
**ప్రజా సేవలో పునీతమైన కుటుంబం నుండి మరో ముందడుగు..**
**తక్కువ ఖర్చుతో కార్పొరేట్ స్థాయి వైద్యం**

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

కృష్ణాజిల్లా కేంద్రం మచిలీపట్నంలో వైద్య సేవల రంగంలో సరికొత్త అధ్యాయం మొదలైంది. సేవే పరమావధిగా దశాబ్దాలుగా ప్రజల గుండెల్లో నిలిచిన చిన్నపురం డాక్టర్ వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న డాక్టర్ రాళ్లపల్లి రాంప్రసాద్, డాక్టర్ వినీషా దంపతులు తమ సేవలను మరింత విస్తృతం చేస్తూ.. నేడు ఘనంగా *వెంకట్రామ హాస్పిటల్స్ (చిన్నపిల్లల విభాగం)*ను ప్రారంభించారు. నాడు తండ్రి.. నేడు తనయుడు మరువలేని సేవా వారసత్వంమచిలీపట్నం ప్రజలకు పరిచయం అక్కర్లేని పేరు చిన్నపురం డాక్టర్ (డాక్టర్ రాంప్రసాద్ తండ్రి). కరోనా వంటి విపత్కర కాలంలో సైతం ప్రాణాలకు తెగించి, అతి తక్కువ ఫీజుతో సామాన్యులకు అండగా నిలిచిన ఆ మహనీయుడి బాటలోనే ఆయన కుమారుడు రాంప్రసాద్, కోడలు వినీషా నడుస్తున్నారు. అతి తక్కువ కాలంలోనే స్త్రీ సంరక్షణ మరియు ప్రసూతి వైద్య నిపుణురాలిగా డాక్టర్ వినీషా మహిళల నమ్మకాన్ని చూరగొనగా, నేడు వారి కుటుంబం నుండి చిన్నారుల కోసం అత్యాధునిక ఆసుపత్రి అందుబాటులోకి రావడం విశేషంప్రముఖ నిపుణుల పర్యవేక్షణలో మెరుగైన చికిత్సప్రముఖ శిశువైద్య నిపుణులు డాక్టర్ సి. జస్వంత్ (ఎం.బి.బి.ఎస్, ఎం.డి - పీడియాట్రిక్స్, నియోనాటల్ ఐ.సి.యు ఫెలోషిప్) పర్యవేక్షణలో ఈ ఆసుపత్రి నడవనుంది. నవజాత శిశువుల సంరక్షణ విభాగం (ఎన్.ఐ.సి.యు)లో ప్రత్యేక శిక్షణ పొందిన వీరు, అప్పుడే పుట్టిన పసికందుల నుండి 18 ఏళ్ల వయస్సు గల కిశోర ప్రాయం వరకు అందరికీ సంపూర్ణ వైద్యం అందించనున్నారు.అందుబాటులో ఉన్న ప్రత్యేక సేవలుశిపిల్లల్లో వచ్చే ఆయాసం, ఉబ్బసం మరియు ఫిట్స్ వంటి వ్యాధులకు శాశ్వత పరిష్కారం. పసిబిడ్డల్లో వచ్చే కామెర్లు (జాండీస్) మరియు ఇతర సున్నితమైన ఆరోగ్య సమస్యలకు ప్రత్యేక చికిత్స. ఆస్తమాతో బాధపడే చిన్నారుల కోసం అధునాతన వైద్య సదుపాయం. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పిల్లల ఎదుగుదలకు అవసరమైన అన్ని రకాల టీకాలు వేయబడును. అత్యవసర సేవలు అత్యవసర సమయాల్లో చిన్నారుల ప్రాణాలు కాపాడటంలో నిష్ణాతులైన వైద్య బృందం నిరంతరం అందుబాటులో ఉంటుంది.విశ్వసనీయతకు మారుపేరుగా.. అప్పుడే పుట్టిన పసికందుల నుండి 18 ఏళ్ల వయస్సు వరకు, అందరికీ ఒకే చోట సంపూర్ణ ఆరోగ్య భరోసా కల్పిస్తోంది మన వెంకట్రామ హాస్పిటల్స్మచిలీపట్నం మరియు చుట్టుపక్కల మండలాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆసుపత్రి యాజమాన్యం కోరింది. మీ బిడ్డల ఉజ్వల భవిష్యత్తు కోసం, వారి ఆరోగ్య బాధ్యతను నమ్మకమైన నిపుణులకు అప్పగించండి. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ సేవలు ప్రశంసనీయం

**ట్రస్ట్ ఆధ్వర్యంలో పౌష్టికాహారం, వృద్ధుల వినికిడి యంత్రాల పంపిణీ**
**కార్యక్రమంలో యువ నేత సామినేని వెంకట కృష్ణ ప్రసాద్**



జగ్గయ్యపేట, ప్రజాభూమి ప్రతినిధి

కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని సేవారంగంలో ట్రస్ట్ చేస్తున్న సేవలు ఎందరికో చేయూతను అందిస్తున్నాయని జనసేన పార్టీ యువ నేత వార్డ్ కౌన్సిల్ సభ్యులు సామినేని వెంకట కృష్ణ ప్రసాద్ అన్నారు. కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పి-ఫోర్ కార్యక్రమం భాగంగా రక్తహీనతతో బాధపడుతున్న చిన్నారులు, నిరుపేద వయోవృద్ధులకు పౌష్టికాహారం మరియు వైద్య సహాయం అందించారు. మొత్తం రూ.25000 విలువైన సహాయాన్ని ట్రస్ట్ కార్యాలయంలో బుదవారం నిర్వహించిన కార్యక్రమంలో జనసేన పార్టీ యువనాయకులు, వార్డ్ కౌన్సిలర్ సామినేని ప్రసాద్ బాబు అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సేవలను ఆయన కొనియాడారు. కొన్ని దశాబ్దాలుగా ట్రస్ట్ చేస్తున్న సేవలను ఆయన ప్రశంసించారు.శ్రీ స్వామి రామానంద సరస్వతి ఆశీస్సులతో జరిగిన ఈ కార్యక్రమంలో సుమారు రూ.10,000 విలువైన పౌష్టికాహారం పంపిణీ చేశారు. అదనంగా, గుండె రంధ్రంతో బాధపడుతున్న జగ్గయ్యపేటకు చెందిన 10 ఏళ్ల చిన్నారి ప్రీతంకు గతంలో రూ.12,000 ఆర్థిక సహాయం అందించగా, ప్రస్తుతం నెలవారీ మందుల కోసం రూ.1,500 సహాయం చేశారు. అలాగే ఇద్దరు వయోవృద్ధులకు రూ.18,000 విలువ చేసే వినికిడి యంత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకులు, ఎన్టీఆర్ జిల్లా రెడ్ క్రాస్ నిర్వహణ కమిటీ సభ్యులు, సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పి-ఫోర్ కార్యక్రమానికి తమ ట్రస్ట్ భాగస్వామ్యం అవుతూ పౌష్టికాహార లోపం తగ్గించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమానికి దేసు రామచంద్ర సహకరించగా, ఈ కార్యక్రమంలో 2వ వార్డు కౌన్సిలర్ కొలగాని రాము, శ్రేయస్సు సిబ్బంది లక్ష్మి, ట్రస్ట్ ప్రతినిధి సిహెచ్ కోటేశ్వరరావు, ట్రస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.



## 10వ తరగతి పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన తపోవన్ విద్యార్థులను సత్కరించిన సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట, ప్రజాభూమి ప్రతినిధి

జగ్గయ్యపేట పట్టణంలోని తపోవన్ విద్యాలయంలో 2025-26 విద్యాసంవత్సరానికి గాను 10వ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినులు బుధవారం ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను ను మర్యాదపూర్వకంగా కలిశారు._ఈ సందర్భంగా ప్రతిభ చూపిన విద్యార్థినులు: వి. గోపిక సాహితి – 595/600, బి. వర్షిత – 594/600, వి. జాత్విక – 592/600, సి. హెచ్. సాహితి – 585/600, కె. అమృత – 584/600, యస్. కె. అర్షియా తబసుమ్ – 582/600 వారిని అభినందిస్తూ, సత్కరించి భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఉదయభానుఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో తపోవన్ విద్యాలయం డైరెక్టర్ మందడపు రాధాకృష్ణ , ప్రిన్సిపాల్ & కరెస్పాండెంట్ మందడపు సుధీర్ , పెనుగంచిప్రోలు మాజీ ఎంపీపీ గుడపాటి శ్రీనివాసరావు ,అలాగే పెనుగంచిప్రోలు బ్రాంచ్ ప్రిన్సిపాల్ గుమ్మడపు శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్‌లో కృష్ణా జిల్లా బెస్ట్.. పదవ తరగతిలో స్టేట్ ఫస్ట్ హాసిని

**కృష్ణా జిల్లా విద్యార్థుల అపూర్వ ప్రతిభ**
**మంత్రి కొల్లు రవీంద్ర చేతుల మీదుగా ఘన సత్కారం**



మచిలీపట్నం /ప్రజాభూమి ప్రతినిధి

ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ మరియు పదవ తరగతి ఫలితాల్లో కృష్ణా జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో సత్తా చాటారు. సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో ఉంటూ చదువుకున్న విద్యార్థులు సాధించిన అద్భుత విజయాలను పురస్కరించుకుని బుధవారం మచిలీపట్నంలో ప్రత్యేక అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గనుల, భూగర్భ మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ప్రతిభావంతులైన విద్యార్థులను ఘనంగా సన్మానించారు.రాష్ట్ర స్థాయిలో జిల్లా రికార్డులుఇంటర్‌లో నంబర్ 1 రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సాంఘిక సంక్షేమ వసతి గృహాల ఫలితాల్లో కృష్ణా జిల్లా ప్రథమ స్థానం కైవసం చేసుకుంది.పదవ తరగతిలో టాప్-3 ఎస్ఎస్‌సీ ఫలితాల్లో జిల్లా రాష్ట్ర స్థాయిలో మూడవ స్థానాన్ని దక్కించుకుంది.ప్రభుత్వ విద్యార్థిని ప్రభంజనంనాగాయలంక బాలికల వసతి గృహానికి చెందిన పోనుగుమాటి హాసిని పదవ తరగతిలో 591/600 మార్కులు సాధించి, రాష్ట్ర స్థాయిలోనే ప్రథమ స్థానంలో నిలిచి జిల్లా గర్వపడేలా చేసింది. ఈ సందర్భంగా మంత్రి హాసినిని ప్రత్యేకంగా అభినందించి జ్ఞాపికను అందజేశారు.17 హాస్టళ్లలో 100 శాతం ఉత్తీర్ణతజిల్లాలో సాంఘిక సంక్షేమ శాఖ పరిధిలోని 22 వసతి గృహాలకు గాను, ఏకంగా 17 హాస్టళ్లు వంద శాతం ఫలితాలను సాధించడం విశేషం.

మొత్తం 144 మంది విద్యార్థులు పరీక్ష రాయగా, 135 మంది (94 శాతం) ఉత్తీర్ణులయ్యారు. వీరిలో 19 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించి సత్తా చాటారు.కార్యక్రమంలో భాగంగా ఇంటర్మీడియట్‌లో అత్యధిక మార్కులు సాధించిన మొదటి ఐదుగురు (టాప్-5) విద్యార్థులను, పదవ తరగతిలో ప్రతిభ కనబరిచిన టాప్-10 విద్యార్థులను మంత్రి కొల్లు రవీంద్ర సన్మానించారు. విద్యార్థుల వెనుక ఉండి ప్రోత్సహించిన అధికారులు, ఉపాధ్యాయులను ఈ సందర్భంగా డిప్యూటీ డైరెక్టర్ ఎస్.కె. షాహిద్ బాబు అభినందించారు.

## ప్రభుత్వ విద్యార్థులకు కలెక్టర్ విందు గౌరవం

**క్యాంపు కార్యాలయంలో టెన్త్, ఇంటర్ టాపర్లకు వినూత్నంగా అభినందన సభ**
**క్రమశిక్షణ, పట్టుదలతోనే ఉన్నత శిఖరాలకు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ**
**రాష్ట్రంలోనే తొలిసారి.. విద్యార్థులతో కలిసి డిన్నర్ చేసిన కలెక్టర్**



ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

ప్రతి విద్యార్థి క్రమశిక్షణ, పట్టుదల, వ్యక్తిత్వ వికాసం వంటి అలవాట్లను అలవర్చుకుం టేనే జీవితంలో అత్యున్నత స్థాయికి చేరుకోగలరని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఉద్బోధించారు. మంగళవారం రాత్రి జిల్లా కలెక్టర్ తన క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో చదువుతూ ఇటీవలి ఫలితాల్లో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన 56 మంది విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు మునుపెన్నడూ లేని విధంగా వినూత్నంగా డిన్నర్ విత్ కలెక్టర్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి వారిలో స్ఫూర్తిని నింపారు.పుస్తక పఠనం.. భవిష్యత్తుకు మార్గంఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పాఠ్య పుస్తకాలను కేవలం పరీక్షల కోసమే కాకుండా, భవిష్యత్తులో పోటీ పరీక్షలకు ఉపయోగపడేలా క్షుణ్ణంగా చదవాలని తన సొంత అనుభవాలను వివరించారు. ప్రస్తుత ప్రపంచంలో ఆంగ్ల భాషపై పట్టు సాధించడం అత్యవసరమని సూచించారు.ఉద్యోగాల కోసం కాదు.. ఇచ్చే స్థాయికి ఎదగాలిప్రతిభావంతులైన విద్యార్థులు కేవలం డాక్టర్లుగానో, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగానో స్థిరపడిపోకూడదు. పదిమందికి ఉపాధి కల్పించే ఆసుపత్రులు, సాఫ్ట్‌వేర్ కంపెనీలు స్థాపించే స్థాయికి ఎదగాలి అని ఆయన ఆకాంక్షించారు. నేటి కాలంలో అందుబాటులో ఉన్న చాట్ జీపీటీ, వాట్సాప్ వంటి సాంకేతితను స్మార్ట్‌గా వాడుకోవాలని, కానీ మొబైల్ ఫోన్లకు బానిసలై మేధో సామర్థ్యాన్ని త గ్గించుకోవ ద్దని హెచ్చరించారు. ముఖ్యంగా యుక్త వయసులో ఆకర్షణలకు లోనై పక్కదారి పట్టకుండా లక్ష్యం దిశగా సాగాలన్నారు.రాష్ట్రంలోనే తొలి ప్రయోగం డీఈఓ సుబ్బారావుజిల్లా విద్యాశాఖాధికారి సుబ్బారావు మాట్లాడుతూ.. రాష్ట్రంలోనే తొలిసారిగా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం గర్వకారణమన్నారు. కలెక్టర్ కృషితోనే పదవ తరగతి ఫలితాల్లో జిల్లా 75% నుండి 80% ఉత్తీర్ణత సాధించి పదవ స్థానంలో నిలిచిందన్నారు. అలాగే 1852 మంది విద్యా వాలంటీర్ల నియామకంతో ప్రభుత్వ విద్యలో విప్లవాత్మక మార్పులు వచ్చాయన్నారు.ఘనంగా సత్కారం - పుస్తకాల బహుకరణ అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా కలెక్టర్ మరియు శిక్షణ కలెక్టర్ నమ్రత అగర్వాల్ శాలువాలతో ఘనంగా సత్కరించారు. విద్యార్థులకు ప్రశంసా పత్రాలతో పాటు మనసును జయించండి నాకు ఉంది ఒక కల వంటి ప్రేరణాత్మక పుస్తకాలను బహుకరించారు.ఈ కార్యక్రమంలో శిక్షణ కలెక్టర్ నమ్రత అగర్వాల్, డీఈఓ యు.వి. సుబ్బారావు, ఎస్సీ సంక్షేమ అధికారి షాహిద్ బాబు, బీసీ సంక్షేమ అధికారి రమేష్, డీటీడబ్ల్యూఓ ఫణి ధూర్జటి, ఆర్డీఓ సాంబశివరావు, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.





## అల్లుడి అక్రమ బాగోతం.. మామ బడిత పూజ



**ఓణీల ఫంక్షన్‌లో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న మామ**
**సాఫ్ట్ వేర్ అల్లుడి అసలు స్వరూపం బయట పడటంతో ఉద్రిక్తత**
**మచిలీపట్నం గోల్డెన్ ఫంక్షన్ హాల్‌లో హైడ్రామా**
**పోలీసుల రంగప్రవేశం.. అల్లుడు పరారీ**

మచిలీపట్నం /క్రైమ్ ప్రజాభూమి ప్రతినిధి

నమ్మి కూతురిని ఇస్తే.. ఆ నమ్మకాన్ని వమ్ము చేస్తూ మరో మహిళతో అక్రమ సంబంధం కొనసాగిస్తున్న ఓ సాఫ్ట్‌వేర్ అల్లుడి బాగోతాన్ని అతని మామ రట్టు చేశారు. మచిలీపట్నంలోని గోల్డెన్ ఫంక్షన్ హాల్ సాక్షిగా జరిగిన ఈ హైడ్రామా స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఒక పక్క తన భార్యకు (మామ కూతురికి) అన్యాయం చేస్తూ, మరోపక్క ప్రియురాలి కూతురికి ఘనంగా వేడుకలు నిర్వహిస్తున్న అల్లుడికి మామ బడిత పూజ చేయడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.సాఫ్ట్‌వేర్ అని నమ్మితే.. అసలు రంగు బయట పడింది.బాధిత మామ వృత్తిరీత్యా డాక్టర్. తన కూతురిని సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అయిన అల్లుడికి ఇచ్చి అంగరంగ వైభవంగా వివాహం జరిపించారు. అయితే, పెళ్లయిన కొంతకాలానికే అల్లుడి ప్రవర్తనలో మార్పు వచ్చింది. భార్యను నిర్లక్ష్యం చేస్తూ మరో మహిళతో అక్రమ సంబంధాన్ని కొనసాగిస్తున్నాడనే విషయం మామ దృష్టికి వచ్చింది. ఈ విషయాన్ని తన కూతురికి తెలియకుండా, పద్ధతిగా పరిష్కరించాలని ఆయన అల్లుడిని గమనిస్తూ వచ్చారు.

ఓణీల ఫంక్షన్‌లో ఊహించని ఎంట్రీ

ప్రియురాలి కూతురికి మచిలీపట్నంలోని గోల్డెన్ ఫంక్షన్ హాల్‌లో ఓణీల వేడుకను అల్లుడు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నాడనే సమాచారం మామకు అందింది. దీంతో ఆగ్రహంతో అక్కడికి చేరుకున్న మామ.. వేడుక జరుగుతుండగానే అల్లుడిని అడ్డగించారు. నా కూతురి జీవితాన్ని నాశనం చేసి, ఇక్కడ వేరే మహిళతో వేడుకలు జరుపుకుంటావా? అంటూ నిలదీశారు. తన కూతురికి జరిగిన అన్యాయాన్ని తలుచుకుంటూ ఆవేదనతో అల్లుడి కాళ్లు పట్టుకుని న్యాయం చేయమని అడగడం అక్కడి వారిని కలిచివేసింది.

సీన్‌లోకి మీడియా, పోలీసులు.. అల్లుడు పరారీ

ఈ గొడవతో ఫంక్షన్ హాల్‌లో ఉన్నవారంతా షాక్‌కు గురయ్యారు. విషయం తెలుసుకున్న మీడియా ప్రతినిధులు, పోలీసులు అక్కడికి చేరుకోవడంతో పరిస్థితి ఒక్కసారిగా మారిపోయింది. తన బాగోతం బయటపడటం, పోలీసులు రంగ ప్రవేశం చేయడంతో అల్లుడు అక్కడి నుండి పరారయ్యాడు. ఈ ఘటనపై బాధిత కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నారు.మొత్తానికి, సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ముసుగులో అక్రమ సంబంధం కొనసాగిస్తున్న అల్లుడి బాగోతం బట్టబయలు కావడంతో మచిలీపట్నంలో ఈ విషయం చర్చనీయాంశంగా మారింది.

## వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరం సందడిగా... చిన్నారుల్లో సృజనాత్మకతకు వేదిక




ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

ఏలూరు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరం ఉత్సాహంగా కొనసాగుతోంది. చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన ఈ శిబిరం వినోదంతో పాటు విజ్ఞానాన్ని అందిస్తూ ఆకట్టుకుంటోంది. ఈ సందర్భంగా ఉదయం 8 గంటలకు చిన్నారులతో పుస్తక పఠనం నిర్వహించి, నీతి కథలను చదివించి వాటి భావాన్ని వివరించారు. అనంతరం ఉదయం 9 గంటలకు వాలంటీర్ జి. అశోక్ కుమార్ స్పోకెన్ ఇంగ్లీష్‌పై శిక్షణ ఇచ్చి, ఆంగ్ల భాషలోని గ్రామర్ సందేహాలను నివృత్తి చేశారు. ఉదయం 10 గంటలకు వాలంటీర్ సీహెచ్. పద్మావతి చిన్నారులను అలరిస్తూ పురాతన తెలుగు కథలు, పద్య కావ్యాలు, తెలుగు భాష గొప్పతనాన్ని వివరించారు. విరామ సమయంలో ప్రముఖ ప్రభుత్వ పాఠశాల ఉత్తమ ఉపాధ్యాయ గ్రహీత తిరుపతి రమేష్ బాబు తరఫున చిన్నారులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. తరువాత ఏలూరుకు చెందిన వెస్ట్రన్ డాన్స్ మాస్టర్, నృత్య కళాకారుడు వై. కృష్ణఫణి కాంత్ డాన్స్ శిక్షణ అందిస్తూ చిన్నారుల్లో ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమం డిప్యూటీ లైబ్రేరియన్ ఎ. నారాయణరావు పర్యవేక్షణలో జరిగింది. శిబిరంలో జిల్లా కేంద్ర గ్రంథాలయ సిబ్బంది, చిన్నారుల తల్లిదండ్రులు, పెద్ద సంఖ్యలో చిన్నారులు పాల్గొన్నారు.

## శ్రామికులతో కలిసి మట్టి పనిలో ఎమ్మెల్యే చింతమనేని



ప్రజాభూమి ప్రతినిధి-పెదవేగి

మండలంలోని విజయరాయి గ్రామంలో ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ శ్రామికులతో ఆత్మీయంగా మమేకమయ్యారు. స్వయంగా పార పట్టి కాసేపు మట్టి పని చేసి అందరిని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధిలో శ్రామికుల పాత్ర ఎంతో ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. వేసవి ఎండల దృష్ట్యా శ్రామికులకు తగిన వసతులు, మంచినీరు అందించాలని అధికారులకు ఆదేశించారు. ఎమ్మెల్యే తమతో కలిసి పని చేయడంతో శ్రామికులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అధికారులు, స్థానిక నాయకులు, శ్రామికులు పాల్గొన్నారు.

## మంత్రి నిమ్మల ఆదేశాలతో ఉపాధి హామీ శ్రామికులకు మజ్జిగ పంపిణీ



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

నియోజకవర్గంలోని గ్రామాల్లో వేసవిలో ఉపాధి హామీ పనులు చేస్తున్న శ్రామికులకు ప్రతిరోజు ఔదార్యంతో మజ్జిగ అందజేయాలని టిడిపి పార్టీ శ్రేణులకు మంత్రి నిమ్మల రామానాయుడు ఇచ్చిన పిలుపులో భాగంగా బుధవారం పలు గ్రామాల్లో జరిగింది. యలమంచిలి మండలంలో గుంపర్రు, పెనుమర్రు, మేడపాడు, నేరేడుమిల్లి, లక్ష్మీ పాలెం, కే ఎస్ పాలెం, ఆర్య పేట గ్రామాల్లో పార్టీ శ్రేణులు దాతలు సహకారంతో నిర్వహించారు. పాలకొల్లు మండలంలో తిల్లపూడి, దగ్గులూరు, గవరపేట, అరట్లకట్ట, వరిధనం, కొత్తపేట, సగం చెరువు, గోరింటాడ, వేలివెల, పూలపల్లి, అగర్తిపాలెం, చింతపర్రు, వడ్లవానిపాలెం , లంకల కోడేరు, వెంకటాపురం, దిగమర్రు, పెద్ద మామిడిపల్లి, ఆగర్రు, చందపర్రు, పోడూరు మండలంలో కొమ్ముచిక్కాల, జిన్నూరు గ్రామాల్లో మజ్జిగను అందజేశారు. ఆయా గ్రామాల్లో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఏలూరు కొత్త బస్టాండ్ వద్ద వాహనాల తనిఖీలు

### -నిబంధనలు ఉల్లంఘించిన వారికి చలానాలు, హెల్మెట్లు పంపిణీ

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు



నగరంలోని కొత్త బస్టాండ్ పరిసరాల్లో ట్రాఫిక్ నియంత్రణ, రోడ్డు భద్రతను కట్టుదిట్టం చేయడానికి పోలీసులు ప్రత్యేక వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా సరైన పత్రాలు లేని వాహనదారులు, హెల్మెట్ ధరించకుండా ప్రయాణిస్తున్న వారు, డ్రైవింగ్ లైసెన్స్ లేని వ్యక్తులను గుర్తించి వారికి చలానాలు విధించారు. ప్రత్యేకంగా హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులకు పోలీసులు అవగాహన కల్పిస్తూ, అక్కడికక్కడే కొత్త హెల్మెట్లను అందజేసి వాటిని ధరింపజేశారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో హెల్మెట్ ఎంత ముఖ్యమో వివరించి, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో త్రీటౌన్ సీఐ కోటేశ్వరరావు, ఎస్ఐ రాంబాబు, ఎస్ఐ అప్పారావు, ట్రాఫిక్ ఎస్ఐ సుధాకర్ తదితర సిబ్బంది సంయుక్తంగా పాల్గొన్నారు. ప్రజల భద్రత కోసం ఇలాంటి తనిఖీలు మరింత కఠినంగా కొనసాగిస్తామని పోలీసులు తెలిపారు.

## స్వయం సహాయక సంఘాలకు రూ.90 కోట్ల రుణ ప్రణాళిక

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి



ఆగిరిపల్లి మండలం భోద్దనపల్లి పంచాయతీ పరిధిలో స్వాతి గ్రామ సంఘంలో ముందస్తు రుణ జీవనోపాధి ప్రణాళిక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల ప్రాజెక్టు మేనేజర్ దయాల రాజశేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల మహిళలకు జీవనోపాధి కల్పించేందుకు ప్రభుత్వం ముందస్తు రుణ ప్రణాళికను అమలు చేస్తోందని తెలిపారు. సభ్యుల అవసరాలకు అనుగుణంగా రుణాలు అందించేందుకు వివరాలు సేకరించి, సంబంధిత పథకాల ద్వారా రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని చెప్పారు. 2026-27 సంవత్సరానికి మండల స్థాయిలో రుణ ప్రణాళిక రూపొందించగా, సభ్యులు మొత్తం రూ.90 కోట్ల రుణ అవసరాన్ని వ్యక్తపరిచారు. ఈ రుణాలను బ్యాంకు అనుసంధానం, స్త్రీనిధి మరియు సమాఖ్య నిధుల ద్వారా అందజేస్తామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది మరియు స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.

# గుత్తేదారుని అవినీతిపై సమగ్ర విచారణ జరిపించాలి

### అఖిలభారత ఆదివాసి వేదిక.

ప్రజాభూమి ప్రతినిధి-బుట్టాయగూడెం



రెండు దశాబ్దాలుగా గిరిజన సంక్షేమ వసతి గ్రహాలకు సరుకుల గుత్తేదారుడి అవినీతిపై సమగ్ర విచారణ జరిపించాలని అఖిలభారత ఆదివాసి వేదిక జాతీయ కన్వీనర్ సరియం రామ్మోహన్ డిమాండ్ చేశారు. స్థానిక పత్రికలకు బుధవారం ఆయన విడుదల చేసిన ఒక ప్రకటనలో కోట రామచంద్రపురం సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలోని గిరిజన సంక్షేమ వసతి గృహాలకు గుత్తేదారుడు నాసిరకం కూరగాయలు, పాలు, కోడి మాంసం, స్నాక్స్ పంపిణీ చేస్తూ తీవ్ర అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. వసతి గృహాలకు సరుకుల పంపిణీ పై ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్ల గుత్తేదారుడు ఇష్టారాజ్యంగా వ్యవహరించారని అన్నారు. విద్యార్థులకు ఇవ్వవలసిన మెనూకు సంబంధించిన ఆహార పదార్థాల సరఫరాలో జరిగిన అవినీతిపై అవినీతి నిరోధక శాఖ, విజిలెన్స్, సి బి సి ఐ డి ద్వారా సమగ్ర విచారణ చేస్తే వాస్తవాలు బయటపడతాయని చెప్పారు. వాస్తవాలను వెలికి తీసి బాధ్యులపై అధికారులు చర్యలు తీసుకోవాలని రామ్మోహన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు కోట రామచంద్రపురం, ఐటిడిఎ గిరిజన దర్బార్ లో ప్రాజెక్టు ఆఫీసర్‌కు వినతి పత్రం అందించినట్లు చెప్పారు. సుమారు 20 సంవత్సరాల కాలం నుండి గుత్తేదారుని ఆర్థిక లావాదేవీలపై సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నూతన టెండర్ల సమయంలో అవినీతిపరుడైన గుత్తేదారుని ఏజెన్సీ(సంస్థ)ను నిషేధ జాబితాలో ఉంచాలని అన్నారు. గుత్తేదారిని వ్యవహారాలపై జిల్లా కలెక్టర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, విద్యాశాఖ మంత్రి లోకేష్ లకు ఫిర్యాదు చేయనున్నట్లు రామ్మోహన్ తెలిపారు.

### అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

# ప్రజా సమస్యల పరిష్కారానికి వేగవంత చర్యలు

### ఎమ్మెల్యే బడేటి చంటి

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు



అర్హులందరికీ సంక్షేమ పథకాల ఫలాలు సమృద్ధిగా అందించాలనే లక్ష్యంతో అహర్నిశలు శ్రమిస్తున్నామని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు,ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. అదే సమయంలో ప్రజా సమస్యల పరిష్కారానికి కూడా శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని ఆయన వెల్లడించారు. బుధవారం ఏలూరులోని తన క్యాంపు కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉన్న ఎమ్మెల్యే బడేటి చంటి, తనను కలిసేందుకు వచ్చిన వారిని ఆప్యాయంగా పలకరించారు. ప్రజల నుండి వినతులు స్వీకరించి, వారి సమస్యలను క్షుణ్ణంగా తెలుసుకున్నారు. అనంతరం ఆయా సమస్యలపై తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికి అనుగుణంగా అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించడమే కాకుండా, వాటి అమలు సమర్థవంతంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా ప్రజా సమస్యల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### శ్రీరామునిగా శ్రీఅష్టభుజలక్ష్మీనారాయణ స్వామి అలంకరణ



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

పాలకొల్లు దివ్యనగరం లో వేంచేసియున్న శ్రీఅష్టభుజలక్ష్మీనారాయణ స్వామి వారి సన్నిధిలో శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా నాలుగవ రోజున ఆలయ అర్చకులు శ్రీమాన్ కరి పవన్ స్వామి వారు శ్రీస్వామి వారిని శ్రీరామునిగా సర్వాంగసుందరంగా అలంకరించినారు. ఈరోజు ఉదయం స్వామి వారు హనుమంత వాహనం పై పుర వీధులలో ఊరేగుతూ భక్తులుకి దర్శనం ఇచ్చినారు. .ఆలయ కార్యనిర్వహణాధికారి బిరుదుకోట శంకర్ గారు ట్రస్టు బోర్డు చైర్మన్ రేపాక ప్రవీణ్ భాను, ట్రస్టు బోర్డు సభ్యులు,ఉత్సవ కైంకర్యపరులు శ్రీ సత్యాని రామకృష్ణ ప్రసాద్ మరియు బ్రహ్మోత్సవ కమిటీ సభ్యులు నున్న కోటి, మాజేటి రాంబాబు, దాసరి నగేష్, రేపాక సుబ్బారావు, మామిడి బాబు ఏర్పాట్లు చేశారు.

# జిల్లాలో ప్రతినెల వన్ మంత్ బి వన్ విలేజ్ కార్యక్రమం.

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.



జిల్లాలో "వన్ మంత్... వన్ విలేజ్... 4 విజిట్స్" కార్యక్రమాన్ని ప్రతీ నెల ఒక గ్రామంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని రెవిన్యూ అధికారులను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుండి బుధవారం "వన్ మంత్... వన్ విలేజ్... 4 విజిట్స్" కార్యక్రమం నిర్వహణపై రెవిన్యూ అధికారులకు టెలి కాన్ఫరెన్స్ ద్వారా దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ గ్రామ స్థాయిలో సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రధానంగా రెవిన్యూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం "వన్ మంత్... వన్ విలేజ్... 4 విజిట్స్" కార్యక్రానికి రూపకల్పన చేసిందన్నారు. మండల తహసీల్దార్లు తమ పరిధిలోని గ్రామాలలో నెలకు ఒక గ్రామంలో వారానికి ఒక రోజు చొప్పున 4 రోజుల పాటు గ్రామ సభలు నిర్వహించి, ఆ గ్రామంలో సమస్యలను తెలుసుకుని, వాటిని పరిష్కరించేలా పనిచేయాలన్నారు. ముందుగా మండల పరిధిలో రెవిన్యూ, ఇతర శాఖలకు సంబంధించిన సమస్యలు ఎక్కువగా ఉన్న గ్రామాన్ని గుర్తించాలని, రీ సర్వే జరిగిన గ్రామానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈనెల 7వ తేదీ గురువారం ఆ గ్రామంలో పర్యటించి గ్రామ సమస్యలను గుర్తించాలని, అనంతరం ఆ గ్రామంలో గ్రామ సభ నిర్వహించి ప్రజల నుండి రెవిన్యూ, తదితర అంశాలపై వారి సమస్యలకు సంబందించిన వినతి పత్రాలను స్వీకరించి, వాటిల్లో అక్కడికక్కడే పరిష్కరించే సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం మిగిలిన వినతులను ఆన్లైన్ లో నమోదు చేయాలన్నారు. ఆ గ్రామంలోని ప్రభుత్వ, ప్రైవేట్ భూములు, చెరువులు పరిశీలించాలన్నారు. తదుపరి గురువారం సర్వే రికార్డుల ప్రకారం ఆ గ్రామంలోని భూములు, చెరువులు వంటి వాటిని గుర్తించాలన్నారు. ప్రజలు అందించి ఫిర్యాదులపై అధికారులు క్షేత్రస్థాయిలో తీసుకున్న చర్యలను పరిశీలించాలన్నారు. 3వ గురువారం ప్రజల ఫిర్యాదులకు సంబంధించి మ్యుటేషన్, ఆర్ ఓ ఆర్ సవరణలు, తదితర ఫిర్యాదుల పరిష్కారం చర్యలను ఫిర్యాదీదారులకు తెలిజేసి, సంబంధింత ఉత్తరువులను అందించాలన్నారు. 4వ గురువారం గ్రామంలో గ్రామ సభ నిర్వహించి పరిష్కరించిన ప్రజల ఫిర్యాదుల వివరాలను తెలియజేయాలని, పరిష్కార విధానంపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకోవాలన్నారు. కోర్ట్ లలో పెండింగ్ లో ఉన్న ఫిర్యాదుల మినహా గ్రామంలో రెవిన్యూ సమస్యలు లేకుండా పరిష్కారం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం అనంతరం ఆ నెలలో సంబంధిత గ్రామంలో సమస్యలు అనేవి లేకుండా ఉండాలన్నారు. ఈ కార్యక్రమాన్ని ఈనెల 7వ తేదీ గురువారం నుండి జిల్లావ్యాప్తంగా ప్రతీ మండలంలోనూ ఒక గ్రామంలో ప్రారంభం కావాలన్నారు. "వన్ మంత్... వన్ విలేజ్... 4 విజిట్స్" కార్యక్రమ నిర్వహణకు సంబంధించి ఏ నెలలో ఏ గ్రామంలో నిర్వహించేది ముందుగానే ప్రజలకు సమాచారం అందించాలని, "వన్ మంత్... వన్ విలేజ్... 4 విజిట్స్ కార్యక్రమాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకునేలా విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ, ఇంచార్జ్ డిఆర్ఓ దేవకీదేవి, సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, ఆర్డీఓ లు కిషోర్, రమణ, మండలాల తహసీల్దార్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా

# గ్యాసు సిలిండర్ల పంపిణీ జరగాలి

### జాయింటు కలెక్టరు డా.యం.జె.అభిషేక్ గౌడ్.

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.



జిల్లా కలెక్టరేటు జిల్లా జాయింటు కలెక్టరు ఛాంబర్లో బుధవారం "ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా గ్యాసు సిలిండర్ల పంపిణీ, ఎల్పీజీ సంబంధిత పలు ముఖ్య అంశాలుపై" సంబంధిత అధికారులు, ఎల్పీజీ అధికార్లు,గ్యాసు ఏజెన్సీ ప్రతినిధులతో జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింటు కలెక్టరు యం.జె. అభిషేక్ గౌడ మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా గ్యాసు సిలిండర్ల పంపిణీ జరగాలని, ఎక్కడా ఎటువంటి చిన్న పిర్యాదు వచ్చినా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. గ్యాసు కనెక్షన్లకు సంబంధించిన ఈ కేవైసీ ప్రక్రియ పురోగతి, సిలిశీడర్లు డెలివరీలన ఓటిపి లేకుండా నిర్వహించే విధానంపై పూర్తి అవగాహన ఉండేలా చూడాలని ఆదేశించారు. డెలివరీ బాయ్స్ అదనపు చార్జీలు వసూలు చేస్తున్నారన్న అలాగే వారి సేవా ప్రవర్తనపై ప్రత్యేక ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. ఏటువంటి ఫిర్యాదు వచ్చినను వెనువెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. రేషన్ కార్డులకు సంబంధించిన సమస్యలు, ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులు మరియు పరిష్కారానికి ప్రత్యేక దృష్టిపెట్టాలని అన్నారు. ఎల్పీజీ సంబంధిత పలుముఖ్య అంశాలుపై అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఎప్పటికప్పుడు పంపిణీపై పరిశీలన చేసుకుని, పూర్తిస్థాయిలో నివేదికలు ఇవ్వాలని అన్నారు. ఈ కేవైసీ ప్రక్రియను వేగవంతం చెయ్యాలని, సిలిండరు డెలివరీలు తప్పనిసరిగా ఓటిపి విధానంలోనే నిర్వహించాలని అన్నారు. డెలివరీ సిబ్బంది ఎటువంటి అదనపు రుసుములు వసూలు చేయకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, ప్రజలతో మర్యాద పూర్వకంగా ప్రవర్తించాలని సూచించారు. రేషన్ కార్డులు సమస్యలను త్వరితగతిన పరిష్కరించి, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరా అధికారి ఇ.బాబు విలియమ్స్, అసిస్టెంటు సప్లయ్ ఆఫీసరు వై.ప్రతాప్ రెడ్డి, బిపిసిఎల్ సేల్స్ ఆఫీసరు చాంద్ మండల్, హెచ్పిసిఎల్ సేల్స్ ఆఫీసరరు శ్రీనివాసు, ఐఓసిఎల్ సేల్స్ ఆఫీసరరు వినోద్, ఏలూరు జిల్లా లోని సివిల్ సప్లై డిప్యూటీ తహశీల్దార్లు, సివిల్ సప్లై ఆర్ఐలు, జిలాలోని గ్యాసు ఏజన్సీలు ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

### పారదర్శకంగా, సమగ్రంగా జనగణన నిర్వహణకు కట్టుబడి ఉండాలి



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

జనగణన ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, సమగ్రంగా క్షేత్రస్థాయిలో నిబద్ధతతో నిర్వహించాలని మండల ఏపీఎం, సెన్సస్ సూపర్వైజర్ దయ్యాల రాజశేఖర్ సూచించారు. బుధవారం వట్టిగుడిపాడు, అనంతసాగరం, ఈదులగూడెం గ్రామాలలో కొనసాగుతున్న జనగణన కార్యక్రమాన్ని ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ, జనగణన సక్రమంగా జరిగితేనే భవిష్యత్తులో వివిధ వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాల రూపకల్పనకు ప్రభుత్వానికి స్పష్టమైన అవగాహన ఏర్పడుతుందని తెలిపారు. అందుకే ప్రతి కుటుంబం తమ వివరాలను నిజాయితీగా నమోదు చేయించుకోవాలని సూచించారు. ప్రజలు ఇచ్చే సమాచారాన్ని పూర్తిగా గోప్యంగా ఉంచుతామని, ఎటువంటి సందేహాలు లేకుండా అధికారులు అడిగే వివరాలను సహకరించాలని ఆయన కోరారు.

### ప్రభుత్వ ఆసుపత్రిలో..

# శిశు మరణాలు తగ్గించేందుకు అత్యాధునిక వైద్య పరికరాలు.

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.

ఏలూరులోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ప్రసవ సమయంలో శిశు మరణాలు నివారించేందుకు 8,86,900 రూపాయలతో ఆధునిక వైద్య పరికరాలను కొనుగోలు చేసి అందుబాటులోనికి తీసుకువచ్చామని ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. ఎం. ఎస్. రాజు చెప్పారు. మంగళవారం నూతర వైద్యపరిరకాలను ఆసుపత్రి లోని డాక్టర్ల సమక్షంలో పరిశీలించారు. సిపిఏపి మిషన్ విత్ అనలైజర్ శ్వాసకోశ వ్యాధులు ఉన్న శిశువులకు ఉపయోగపడుతుందని, హెమటాలజీ అనలైజర్ శిశువులు, పీడియాట్రిక్ వార్డ్ లో ఉన్న పిల్లలందరికీ రక్త పరీక్షల కోసం ఉపయోగపడుతుందన్నారు. పల్స్ ఆక్సీమీటర్ స్పెషల్ న్యూ బోర్న్ కేర్ యూనిట్ లో శిశువుల ఆరోగ్య పరిస్థితులను పర్యవేక్షించేందుకు ఉపయోగపడుతుందన్నారు. సిరంజ్ పంప్స్ తక్కువ బరువుతో జన్మించిన శిశువులకు ఐవి ఫ్లూయిడ్స్ అందించేందుకు అలాగే ఐవి మెడికేషన్ ప్రాణరక్షక మందులు ఇవ్వడానికి ఉపయోగపడుతుందన్నారు. పోర్టబుల్ సక్షన్ మిషన్ అనారోగ్యంతో ఉన్న నూతన శిశువులకు చికిత్స నిమిత్తం ఉపయోగించవచ్చన్నారు. నిరంతర విద్యుత్ సరఫరా అందించడానికి ఉపయోగించబడుతుంది ఇన్వర్టర్ విత్ బ్యాటరీలు ఎస్ఎన్ సియూ లో నిరంతర విద్యుత్ సరఫరాకు వినియోగించడం జరుగుతుందన్నారు.

వీన్ ఫైండర్స్ కష్టమైన కేన్యులేషన్ కోసం ఉపయోగించవచ్చన్నారు. ఈ పరికరాల ద్వారా తక్కువ బరువుతో పుట్టిన శిశువులు, మరియు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న నూతన శిశువులకు మెరుగైన చికిత్స అందించడం జరుగుతుందని, ఈ కొత్త పరికరాలు శిశు మరణాల రేటును తగ్గించడంలో ముఖ్యపాత్రను పోషిస్తాయన్నారు. వీటి వినియోగంతో రిఫెరల్ రేటు తగ్గుతుందన్నారు. ఆసుపత్రి డాక్టర్లు డా. బ్రహ్మయ్య, డా. ప్రశాంత్ కుమార్, డా. మాధవి, డా. ప్రియదర్శిని, డా. పూర్ణ రాజీవ్ కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ , బయో మెడికల్ ఇంజనీరింగ్ మరియు నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# రామాలయ పునర్నిర్మాణ శంకుస్థాపనకు ఎంపీ పురందేశ్వరి, రూడా చైర్మన్‌లకు ఆహ్వానం



**ప్రజాభూమి ప్రతినిధి - తాళ్లపూడి**
మండలంలోని అన్నదేవరపేట గ్రామంలో సుమారు 100 సంవత్సరాల చరిత్ర కలిగిన పురాతన శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థాన పునర్నిర్మాణానికి ఈ నెల 11 సోమవారం ముహూర్తం ఖరారైంది. అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ ఆలయ పునర్నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమానికి రావాలని కోరుతూ గ్రామ ప్రముఖులు అల్లూరి విక్రమాదిత్య ఆధ్వర్యంలో రాజమండ్రి పార్లమెంట్ సభ్యులు దగ్గుపాటి పురందేశ్వరికి, రూడా చైర్మన్ మరియు జిల్లా టీడీపీ అధ్యక్షులు బొడ్డు అనంత వెంకటరమణ చౌదరికి ఆహ్వాన పత్రాలను అందజేశారు. ఆహ్వానాన్ని స్వీకరించిన ఎంపీ, ఆధ్యాత్మిక చింతనతో చేపడుతున్న ఈ పునర్నిర్మాణ కార్యక్రమానికి తాను తప్పని సరిగా హాజరవుతానని హామీ ఇచ్చారు. రాష్ట్ర పరిపాలనపై శ్రీరాముడి ఆశీస్సులు మెండుగా ఉన్నాయని పేర్కొంటూ, ఇంతటి బృహత్తర కార్యక్రమానికి తనను ఆహ్వానించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమానికి ఖచ్చితంగా వస్తానని ఆయన మాట ఇచ్చారు. వందేళ్ల నాటి ఈ ఆలయ పునర్నిర్మాణ శంకు స్థాపనను గ్రామంలో పండుగ వాతావరణంలో, అత్యంత వైభవంగా నిర్వహించేందుకు నిర్వాహకులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. కార్యక్రమంలో అల్లూరి విక్రమాదిత్యతో పాటు ముళ్ళపూడి శ్రీరామచంద్రమూర్తి (పైడిమెట్ట ఎత్తిపోతల పథకం అధ్యక్షులు), డాక్టర్ పసుపులేటి దత్తాత్రేయులు, తాళ్లపూడి మాజీ ఎంపీటీసీ పెదపాటి కృష్ణ మోహన్, అర్చకులు పెద్దింటి భార్గవ, డాక్టర్ రవికుమార్ రెడ్డి మరియు ఇతర గ్రామస్తులు పాల్గొన్నారు.

# కొవ్వాడ కాలవ వంతెనను పునర్నిర్మించాలి

- ఎంపీ పురందేశ్వరికి విన్నపం



**ప్రజాభూమి ప్రతినిధి - తాళ్లపూడి**
చారిత్రక నేపథ్యం ఉన్న కొవ్వాడ కాలవ వంతెన శిథిలావస్థకు చేరిన నేపథ్యంలో, దానికి తక్షణమే మరమ్మతులు చేపట్టాలని కోరుతూ యువ నాయకుడు అల్లూరి విక్రమాదిత్య రాజమండ్రి ఎంపీ పురందేశ్వరికి వినతిపత్రం సమర్పించారు. పురాతన కాలంలో నిర్మించిన ఈ వంతెన పిల్లర్లు ఇటీవల కాల్వ ప్రవాహానికి దెబ్బతి న్నాయి. వెంకటాయపాలెం, అన్నదేవరపేట గ్రామాలకు ఇది ప్రధాన రహదారి. వంతెన పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. రానున్న వర్షాకాలంలో వంతెన మరింత దెబ్బతింటే రైతులు తమ ఉత్పత్తులను తరలించడానికి, రాకపోకలు సాగించడానికి తీవ్ర ఇబ్బందులు పడతారని విక్రమార్క ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమస్యపై ఎంపీ పురందేశ్వరి సానుకూలంగా స్పందించారు. అధికారులతో మాట్లాడి వంతెన మరమ్మతు పనులు త్వరితగతిన పూర్తయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పైడిమెట్ట ఎత్తుపద్దుల పథక అధ్యక్షులు ముళ్ళపూడి శ్రీరామచం ద్రమూర్తి మాట్లాడుతూ.. ఈ వంతెన లేకపోవడం వల్ల స్థానిక రైతులు ఎదుర్కొంటున్న కష్టాలను ఎంపీకి వివరించారు. ఈ కార్యక్రమంలో తాళ్లపూడి మాజీ ఎంపీటీసీ పెదపాటి కృష్ణమోహన్, గ్రామ ప్రముఖులు పసుపులేటి దత్తాత్రేయలు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# వాడపల్లి కొత్త వంతెన వద్ద రూ.60 లక్షల రిటర్నింగ్ వాల్ పనులకు శ్రీకారం

## భక్తుల సౌకర్యాల కోసం నూతన బస్టాండ్‌కు స్థల పరిశీలన



**ప్రజాభూమి ప్రతినిధి - కొత్తపేట**
కోనసీమలో ప్రసిద్ధ క్షేత్రమైన వాడపల్లి అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. వాడపల్లి కొత్త వంతెన వద్ద రూ.60 లక్షల వ్యయంతో నిర్మించనున్న రిటర్నింగ్ వాల్ పనులను బుధవారం ఆయన కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వాడపల్లి తిరుమలగా పేరుగాంచిన ఈ ప్రాంతానికి రోజురోజుకు భక్తుల రాక పెరుగుతోందని తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందన్నారు. కొత్త వంతెన వద్ద రిటర్నింగ్ వాల్ నిర్మాణం పూర్తయితే రవాణా సౌకర్యాలు మరింత మెరుగుపడతాయని పేర్కొన్నారు. అనంతరం, వాడపల్లి వచ్చే భక్తుల రాకపోకలను దృష్టిలో ఉంచుకుని నూతన బస్టాండ్ నిర్మాణానికి అనువైన స్థలాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. త్వరలోనే ఈ పనులకు కూడా శ్రీకారం చుడతామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, ముళ్లపూడి భాస్కరరావు, కాయల జగన్నాధం, కుసంపూడి రామకృష్ణరాజు, తదితర కూటమినాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాచినేని శ్రీకాంత్‌ను పరామర్శించిన రంపచోడవరం ఎమ్మెల్యే



**ప్రజాభూమి ప్రతినిధి - ఏటపాక**
ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై తీవ్ర గాయాలు పాలై, సర్జరీ చేసుకుని ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్న ఐటీడీపీ ఛాంపియన్ బాచినేని శ్రీకాంత్‌ను రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు శ్రీకాంత్‌కి ఏ అవసరం ఉన్నా సరే నేనున్నానంటూ భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు ముువ్వ శ్రీనివాస్, అన్నవరం దేవస్థానం ట్రస్ట్ మెంబెర్ గోడేటి భగవత్‌కుమారి, వల్లభనేని చందు, పాటి చలపతి, గోసులవీర్రాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి ప్రతిభ సాధించిన విద్యార్థులకు ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి సన్మానం



**ప్రజాభూమి ప్రతినిధి - కూనవరం**
మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇటీవల విడుదలైన పదో తరగతి ఫలితాల్లో 600 మార్కులకు 550 మార్కులు మొదటి స్థానం మల్లెల. జ్యోష్ణ సాగరిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థిని రంపచోడవరం ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి దుశా శాలువాతో సన్మానించారు. రెండవస్థానం మోతుకూరి.శృతి కీర్తన, మూడో స్థానం కూనారపు హాసిని, బొర్రా.జ్వాలా, దల్లి .కవిత రెడ్డి లను ఆమె అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మీ కష్టంతో పాటు , పట్టుదల ఈ విజయానికి నిదర్శనం. ఈ స్థాయికి చేరుకునేలా మార్గదర్శకత్వం చేసిన గురువుల సేవలు అమూల్యం పెద్దలు గురువులు తల్లిదండ్రులు మంచి పేరు తెచ్చే విధంగా రానున్న ఉన్నత చదువులను అధిగమించి మీ ఊరికి ఈ రాష్ట్రానికి మంచి పేరు తేవాలని మీ తల్లిదండ్రులు తలెత్తుకునేలా ఉండాలని ఎటువంటి చెడు సావాసాలకు వెళ్లకుండా మీ విద్యను పూర్తి చేసి మీరు జీవితంలో ఎదగాలని కోరుకుంటున్నాను అని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు ప్రధాన ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు పిల్లల తల్లిదండ్రులు విద్యార్థులు విద్యార్థినిలు పాల్గొన్నారు

# కరకట్ట సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే హామీ



**ప్రజాభూమి ప్రతినిధి - ఏటపాక**
గోదావరి నదికి వరదలు వచ్చే సమయంలో లోతట్టు ప్రాంతాలు మరియు గిరిజన గ్రామాలు ముంపునకు గురికాకుండా ఉండేందుకు కరకట్టల పటిష్టతను ఆమె స్వయంగా తనిఖీ చేశారు. మండల కేంద్రంలో గోదావరి కరకట్ట స్లూయిజ్ లీకుల కారణంగా దెబ్బతింది స్లూయిజ్ లీక్ అవుతున్న ప్రాంతాన్ని సందర్శించి ఎమ్మెల్యే శిరీషదేవి మాట్లాడుతూ కరకట్ట ఎత్తు పెంచి పటిష్ట పరచాలని విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని , కరకట్ట ఎత్తు పెంచి పటిష్ట పరిచేలా రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మలో టిడిపి రాష్ట్ర నాయకులు మువ్వా శ్రీని వాస్, వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు , మాజీ జెడ్పిటిసి గోడేటి రవికుమార్, అన్నవరం ట్రస్ట్ బోర్డు నెంబర్ గోడేటి భగవత్ కుమారి , మాజీ సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు, బీసీ సెల్ నాయకులు గోసుల వీర్రాజు , ఎస్సీ సెల్ నాయకులు పసుపులేటి రాంబాబు , తదితరులు ఉన్నారు.

# ర్యాలిలో స్వచ్ఛపథం కార్యక్రమం - 4 టన్నుల చెత్త తొలగింపు



**ప్రజాభూమి ప్రతినిధి - కొత్తపేట**
గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని డి.ఎల్.డి.ఓ టి. రాజేశ్వం`రావు అన్నారు. ప్రతి బుధవారం నిర్వహించే స్వచ్ఛపథం కార్యక్రమంలో భాగంగా బుధవా రం ర్యాలి గ్రామంలో విస్తృత పారిశుధ్య కార్య క్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో డి.ఎల్. డి.ఓ టి. రాజేశ్వర రావు, ఎంపీడీవో బి.కె.ఎస్. ఎస్. వెంకట రామన్, డిప్యూటీ ఎంపీడీవో పి.వి.ఆర్.కె. రాజు పాల్గొని బుల్లియరేవు రోడ్డు పై సుమారు 2 కిలోమీటర్ల మేర ఇరువైపులా పేరుకుపోయిన చెత్తకుప్పలను తొలగించి రహదారిని శుభ్రపరిచే పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సుమారు 4 టన్నుల చెత్తను తొలగించి ట్రాక్టర్ల ద్వారా తరలించారు. అనంతరం మాట్లాడిన డి.ఎల్.డి.ఓ టి. రాజేశ్వరరావు, గ్రామ పరిశుభ్రతకు పంచా యతీ పారిశుధ్య సిబ్బంది నిరంతరం కృషి చేయాలని, చెత్త పేరుకుపోకుండా తగిన జాగ్ర త్తలు తీసుకోవాలని సూచించారు. గ్రామాన్ని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచేందుకు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అభివృద్ధి అధికారి జె. సాయిరాం రెడ్డి, ర్యాలి పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# యువతకు వ్యవస్థాపక నైపుణ్యం అవసరం

- నేటి యువతే రేపటి వ్యవస్థాపకులు
- జిల్లా మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్ప్రైజెస్ డైరెక్టర్:నల్లె
- వీర ప్రసన్నకుమార్ చేతులమీదుగా బుక్స్ పంపిణీ



**ప్రజాభూమి ప్రతినిధి - కాజులూరు**
జిల్లాలో యువతకు వ్యవస్థాపక నైపుణ్యం అవసరమని కాకినాడ జిల్లా మైక్రో, స్మాల్, అండ్ మీడియం ఎంట్రప్రెస్స్ డైరెక్టర్ నల్లె వీర ప్రసన్న కుమార్ అన్నారు. ఈ మేరకు రైసింగ్ అండ్ ఆక్సిలరేటింగ్ ఎం.ఎస్ఎండ్ పెర్ఫార్మెన్స్ (రాంప్) కార్యక్రమాన్ని నాగమల్లి తోట జంక్షన్ ప్రమీల అపార్ట్మెంట్ యస్ 1లో ఉన్న ఇన్స్టిట్యూట్లో నిర్వహించారు. 20 రోజుల నైపుణ్య శిక్షణా తరగతుల ముగింపులో భాగంగా అయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రస్తుతం ఆహార ఉత్పత్తులకు మంచి ప్రాధాన్యత ఉందని, యువత ఆ వైపుగా అడుగులు వెయ్యాలని సూచించారు. ప్రపంచ బ్యాంకు నిధులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహాయ సహకారాలతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల్లో వ్యస్థాపక నైపుణ్యం అభివృద్ధి చేసే దిశగా 20 రోజుల పాటు ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్టు ఆయన తెలియజేశారు. ఇలాంటి మంచి అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఈసందర్భంగా వీర ప్రసన్న కుమార్ కోరారు. త్వరలో మరిన్ని బ్యాచ్లు ప్రారంభించనున్నట్లు ఆయన ఈసందర్భంగా తెలియజేశారు. అలాగే విద్యార్థులు పారిశ్రామిక వ్యాపార రగంలో అవగాహన కలిగి ఉండాలని ర్యాంప్ కార్యక్రమం కోఆర్డినేటర్ రంజీత్ తెలియజేశారు. ఈసందర్బంగా ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా మైక్రో, స్మాల్, అండ్ మీడియం ఎంట్రప్రెస్స్ డైరెక్టర్ నల్లె వీర ప్రసన్న కుమార్ శిక్షణ తరగతులకు హాజరైన వారికి పుస్తకాలను ఆయన చేతులమీదుగా పంపించేశారు. అలాగే నేటి యువతే రేపటి వ్యవస్థాపకులు అని వీర ప్రసన్న కుమార్ ఈసంధర్బంగా పేర్కొన్నారు.

# మండల పరిషత్ కార్యాలయంలో ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణపై శిక్షణ




**ప్రజాభూమి ప్రతినిధి - కొత్తపేట**
మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ (ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్)పై పంచాయితీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపిడిఓ బి.కె.ఎస్.ఎస్. వెంకట రామన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ప్లాస్టిక్ వ్యర్థాల వర్గీకరణ, సేకరణ, రీసైక్లింగ్ విధానాలు, సింగిల్-యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించే చర్యలు, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరి బాధ్యతపై సమగ్రంగా అవగాహన కల్పించారు. గ్రామ స్థాయిలో ప్లాస్టిక్ వ్యర్థాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అనుసరించాల్సిన మార్గదర్శకాలను వివరించారు. గ్రామ పంచాయతీల పరిధిలో ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, స్వచ్ఛత కార్యక్రమాల్లో భాగంగా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి ఎంపిడిఓ పి.వి.ఆర్.కె. రాజు, మండల పరిషత్ పరిపాలనాధికారి వి. రామ స్వరూప్, మండల పరిషత్ సిబ్బంది, పంచాయితీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

# రావులపాలెంలో అర్బన్ పోలీస్ స్టేషన్ ప్రారంభం

## శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర కీలకం: ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.



**ప్రజాభూమి ప్రతినిధి - కొత్తపేట**
సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర అత్యంత కీలకమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. బుధవారం రావులపాలెంలో నూతనంగా నిర్మించిన అర్బన్ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, కొత్తపేట డీఎస్పీ సుంకర మురళీమోహన్‌లతో కలిసి ఆయన ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన భద్రతా సేవలు అందించాలనే లక్ష్యంతో అర్బన్ పోలీస్ స్టేషన్‌ను నిర్మించినట్లు తెలిపారు. ఆధునిక సౌకర్యాలతో ఏర్పాటు చేసిన ఈ పోలీస్ స్టేషన్ ప్రజలకు మరింత చేరువగా పనిచేసి, భద్రతా వ్యవస్థను బలోపేతం చేస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పోలీస్ స్టేషన్ నిర్మాణంలో విశేషంగా కృషి చేసిన తాడి నాగమోహన్ రెడ్డిని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం సిఆర్పీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించి, ప్రజలకు తాగునీరు అందించే సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పోలీసు సిబ్బంది, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అయితపూడి హైస్కూల్లో నూరుశాతం ఉత్తీర్ణత




- నూరుశాతంతో మండలంలో ప్రథమ స్థానం కైవసం
- నలుగురు స్కూల్ టాపర్స్ 12 మందికి 500 పైబడి మార్కులు
- విజేతలకు అభినందనలు ఘనంగా సత్కారాలు

**ప్రజాభూమి ప్రతినిధి, కాజులూరు**
ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా విడుదలైన 10వ తరగతి పరిక్షా ఫలితాలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అయితపూడి విద్యార్థులు 100 శాతం ఉత్తిర్ణత సాధించి ప్రభంజనం సృష్టించడమే కాకుండా కాజులూరు మండల పరిధిలో మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నారు.27 మంది విద్యార్థు లకు 27 మంది ఉత్తిర్ణత సాధించడంతో నూరుశాతం ఫలితాన్ని సొంత చేసుకున్న విద్యార్థులను గ్రామంతో పాట మండలంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, అభినందనలు ప్రశంసలు అందుకుంటున్నారు. స్కూల్ టాప్పర్స్ గా అనాల లావణ్య , సూరంపూడి మహేష్ బాబులకు 568 మార్కులు పొందగా గునిపే చరణ్ కుమార్-566 మార్కులు,బుంగా లహరి-565 దాసరి లక్ష్మి ప్రణతి-563 మార్కులు చాదించి స్కూల్ టాపర్స్ గా నిలిచారు.అలాగే 27 మందిలో 12మంది విద్యార్థులు 500 మార్కులు పైబడి చాదించారు . దీంతో 25 మంది విద్యార్థులు ఫస్ట్ క్లాస్ లో ఉత్తిర్ణత సాధించగా ఇద్దరువిద్యార్థులు సెకండ్ క్లాస్ లో ఉత్తిర్ణత చాదించారు. ఇదిలా ఉండగా మాథ్స్ సబ్జెక్టులో 100(ఇద్దరు) సైన్స్-100(ఒకరు) తెలుగు-99(ఇద్దరు) సోషల్-98 (ఇద్దరు) హిందీ -97(ఒకరు)ఇంగ్లీష్-94(ఒకరు) మార్కులు చాదించి తమ ప్రతిభను చాటుకున్నారు. దీంతో హైస్కూల్లో విజేతలైన విద్యార్థులకు అభినందన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సంర్భంగా హైస్కూల్ ప్రధానోపాధ్యయురాలు పద్మావతి తమ పాఠశాల విద్యార్థులు సాధించిన ఉత్తీర్ణతకు విద్యార్థుల అభినందిస్తూ హర్షం వ్యక్తం చేసారు . అలాగే తమ హైస్కూల్ విద్యార్థులు 10వ తరగతి పరిక్షా ఫలితాలు సాధించడంలో విద్యార్థుల పట్టుదల, ఉపాధ్యాయుల కృషి ఎంతో ఉందని తాము అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.అలాగే విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రమశిక్షణ కలిగిఉండి ఎవరైతే కష్టపడి చదువుతారో వాళ్లు గొప్ప విజయాలు సాధిస్తారని ఆమెపేర్కొన్నారు. ఈ సంర్భంగా ఏర్పాటు చేసినవిద్యార్థుల సన్మాన కార్యక్రమంలో ప్రధానోపాధ్యయురాలు, ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, గ్రామపెద్దలు, విద్యాదాతలు, ఎస్ ఎం సి కమిటీ చైర్మన్, సభ్యులు, విద్యార్థులు తల్లితండ్రులు తదితరులు పాల్గొని విజేతలను శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.

# గ్రంథాలయం వేసవి శిక్షణలో విద్యార్థులకు పలు సూచనలు



**ప్రజాభూమి ప్రతినిధి - తాళ్లపూడి**
శాఖా గ్రంథాలయం తాళ్లపూడి నందు 2026 వేసవి విజ్ఞాన శిక్షణ తరగతులు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది గ్రంథాలయ అధికారి నరేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులుగా రిటైర్డ్.ఎం.ఈ.ఓ సి.హెచ్. ఆంజనేయులు, తాళ్లపూడి మండలం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు వి.శ్రీనివాస్ విద్యార్థుల పరిచయ కార్యక్రమంతో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయం పట్ల ఆసక్తి మరియు ప్రయోజనాల గురించి తెలియజేశారు. అదేవిధంగా విద్యార్థులకు సి.హెచ్. ఆంజనేయులు మాస్టర్ ఇంగ్లీష్ గ్రామర్ వివరించారు. తాళ్ల పూడి మండలం మానవత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు వి. శ్రీనివాస్ ఆరోగ్యం మరియు యోగ అనే కార్యక్రమం నిర్వహించి, మనిషి జీవించడానికి ఆరోగ్యం చాలా ముఖ్యం ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సరైన వ్యాయామం లేకుండా ధ్యానం లేకుండా ఆరోగ్యంగా జీవించలేమని అనారోగ్య పాలే ఆసుపత్రిలోకి వెళ్లకుండా యోగా తోటి సకల రోగాలను నయం చేసే శక్తి కలగని, రోడ్డు పక్కన దొరికే జంక్ ఫుడ్ తినకుండా ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ సంతోషంగా జీవించాలని విద్యార్థులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో యోగాలోని ఆసనాలను విద్యార్థులతో వేయించి వాటి యొక్క ఉపయోగాలు ఫలితాలను తెలియజేశారు. అదేవిధంగా అడిగినటువంటి అన్ని ప్రశ్నలకు సమాధానం ఇచ్చినటువంటి విద్యార్థిని విద్యార్థులకు చిరు కానుకలు వి. శ్రీనివాస్ అందజేయడం జరిగింది.

# పెన్నహోబిళం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారికి పట్టు వస్త్రాలను సమర్పించిన మంత్రి పయ్యావుల, చీఫ్ విప్ కాలువ



ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం

పెన్నహోబిళం శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారికి పట్టువస్త్రాలను సమర్పించిన రాష్ట్ర మంత్రి పయ్యావుల కేశవ్ అనంతరం మడుగుతేరు



(రథోత్సవం)లో పాల్గొన్న మంత్రి పయ్యావుల కేశవ్, మంత్రితో పాటు కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, తదితరులు.. ఉరవకొండ మండలం పెన్నహోబిళం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా బుధవారం ఉదయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారికి పట్టువస్త్రాలను సమర్పించారు. ముందుగా శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయానికి చేరుకున్న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులుకి ఆలయ ఈఓ, అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి, ప్రభుత్వ విప్ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం స్వామివారి పల్లకి సేవలో మంత్రి పాల్గొన్నారు. తదనంతరం అశేష జన సందోహం మధ్య మడుగుతేరు (రథోత్సవం)లో మంత్రి పయ్యావుల కేశవ్, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత ఖత్నా కార్యక్రమం రెండవ రోడ్డు మసీదు వద్ద

ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం




అనంతపురం నగరంలోని రెండవ రోడ్డు మసీదు వద్ద సున్నతి (ఖత్నా) చేయడం అనేది ముస్లిం మతంలో ఒక ముఖ్యమైన సాంప్రదాయం. ఇది సాధారణంగా మగపిల్లలకు చేస్తారు. దీనిని పరిశుభ్రతకు చిహ్నంగా భావిస్తారు. అలాగే ఇది ప్రవక్త ముహమ్మద్ అనుసరించిన మార్గంగా కూడా నమ్ముతారు. ఏ వయసులో చేయాలి అనేది ప్రాంతాన్ని బట్టి మారవచ్చును. కొంతమంది పుట్టిన వెంటనే, మరికొన్ని ప్రాంతాల్లో కొంచెం 1వ, 3వ, 5వ సంవత్సరాలు వయస్సు అనగా పెద్దయ్యాక చేస్తారు. గుల్షన్ ఏ మౌలా అలీ ఖిదమత్ కమిటి అనంతపురం వారి ఆద్వర్యంలో ఉచిత ఖత్నా కార్యక్రమం ఆదివారం ఉదయం 7 గంటల నుంచి దాదా పాలీ క్లినిక్ బహుఉద్దీన్ మసిదు ప్రక్కన 2వ రోడ్డు. అనంతపురం ఖత్నా మీ పిల్లలకు చేయించవలసిన వారు సంప్రదించవలసిన క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లకు మీ పేరు సెల్ నెంబరు అడ్రస్ తెలుపగలరు. హాజీ మహబూబ్ భాష (మున్నా) 8886068844, హాజీ మహమ్మద్ షఫి 9490032959 ఈ కార్యక్రమంలో స్టార్ యార్డ్స్ కుళ్లాయి, ప్రజాభూమి ప్రతినిధి డి రాజా హెున్నూర్ మొదలగునవారు పాల్గొనున్నారు.

# రీ సర్వే పనులు సక్రమంగా నిర్వహించాలి జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్

**- : సెట్టూరు మండలంలోని కైరేవు గ్రామంలో రీసర్వే పనులను పరిశీలించిన జాయింట్ కలెక్టర్..**



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

రీ సర్వే పనులు సక్రమంగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం సెట్టూరు మండలంలోని కైరేవు గ్రామంలో రీ సర్వే పనులలో భాగంగా సర్వేనెంబర్ 25 లో జరుగుతున్న గ్రౌండ్ ట్రూథింగ్ పనులను జాయింట్ కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. అలాగే అక్కడ ఉన్న రైతులతో రీసర్వే వలన ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా, లేవా అనే విషయమును మాట్లాడి జెసి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు రీసర్వే అన్నది తమకు ఉపయోగకరంగా ఉన్నదని, ఎన్నో ఏళ్ల నుంచి ఉన్న గట్టు వివాదాలు పరిష్కారం అవుతున్నాయని తెలియజేశారు. అలాగే రీ సర్వే పనులలో



ఏవైనా అవకతవకలు అలసత్వం ప్రదర్శించిన సంబంధిత అధికారులపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏడి సర్వే అన్లైన్ రికార్డ్స్, అనంతపురం, తహసిల్దార్ ఈశ్వరమ్మ, మండల సర్వేయర్, ఇతర క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం కైరేవు గ్రామంలో ఉన్న స్వర్ణ గ్రామ కార్యాలయాన్ని జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ హాజరు రిజిస్టర్ సిబ్బంది బయోమెట్రిక్ హాజరు వేస్తున్నారా, లేదా, సమయమునకు వస్తున్నారా లేదా, ఎన్ని సేవలందిస్తున్నారు, కార్యాలయంలో ఉన్న కంప్యూటర్లు, ప్రింటర్లు పనిచేస్తున్నాయా లేదా అన్న విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. అలాగే సెట్టూరు మండలంలోని లక్ష్మంపల్లి గ్రామంలో జరుగుచున్న పట్టాదార్ పాస్ బుక్ ల పంపిణీ ఏ విధంగా జరుగుతున్నదో జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పట్టాదారు పాస్ బుక్ లను పంపిణీ చేయనప్పుడు సంబంధిత విఆర్వోలు పట్టాదారులతో ఏ విధంగా ఈ ఈకెవైసి యాప్ ద్వారా తీసుకుంటున్నారు అనేది జెసి పరిశీలించారు. అలాగే అక్కడ ఉన్న ప్రజలకు ప్రభుత్వము అందించుచున్న సేవల గురించి తెలియజేశారు.

# విద్యాభివృద్ధే లక్ష్యంగా గూడూరులో 'బడి పిలుస్తోంది'!

ప్రజాభూమి, పుట్లూరు.

పుట్లూరు మండలం, గూడూరు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో బుధవారం విద్యార్థుల నమోదు కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవ శాసనసభ్యులు శ్రీమతి బండారు శ్రావణి శ్రీ ముఖ్య అతిథిగా పాల్గొని, చిన్నారులను బడిలో చేర్పించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తూ, ప్రతి బిడ్డను విద్యావంతునిగా తీర్చిదిద్దడమే మన లక్ష్యం అని బండారు శ్రావణి శ్రీ తెలిపారు. చదువుల తల్లి ముద్దుబిడ్డలం, భావి భారత పౌరులను తీర్చిదిద్దే ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీదేవి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# సత్వర న్యాయమే లక్ష్యం -హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లీసాగిల్

## -వర్చువల్ లో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నాలుగు న్యాయస్థానాలు ప్రారంభం





ప్రజాభూమి, హిందూపురం టౌన్

కక్షిదారులకు సత్వర న్యాయం అందించడమే లక్ష్యమని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లీసాగిల్ పేర్కొన్నారు. అందుకోసం ప్రస్తుతం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సైతం అందుబాటులోకి తీసుకోవడం జరిగిందన్నారు. బుధవారం ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా నాలుగు అదనపు న్యాయస్థానాలను ప్రధాన న్యాయమూర్తి అమరావతి నుండి వర్చువల్ పద్ధతిలో ప్రారంభించారు. హిందూపురం, ధర్మవరం, కళ్యాణదుర్గం, రాయదుర్గంలో ఆయా న్యాయస్థానాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ధర్మవరంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా న్యాయమూర్తి భీమారావు పాల్గొని అదనపు కోర్టులు ఏర్పాటు చేయడం వల్ల ఒనగూరే ప్రయోజనాలను వివరించారు. హిందూపురంలో జరిగిన న్యాయస్థానాల ప్రారంభోత్సవంలో సీనియర్ సివిల్ జడ్జి హేమలత, అదనపు జూనియర్ సివిల్ జడ్జి లలితా లక్ష్మీ హారిక కోట, ప్రత్యేక న్యాయమూర్తి రమణయ్య, రెండవ తరగతి న్యాయమూర్తి రమాదేవి పాల్గొన్నారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లీసాగిల్ వర్చువల్ పద్ధతిలో న్యాయస్థానాలను ప్రారంభించిన అనంతరం పలు సూచనలు చేశారు. కక్షిదారులు ఇబ్బందులు పడకూడదన్న ఉద్దేశంతో కేసులను సత్వరం పరిష్కరించాలని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆయన న్యాయమూర్తులు సైతం సత్వరంగానే అందించేందుకు విశేష కృషి చేయాలని సూచించారు. అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని సైతం ఎప్పటికప్పుడు ఉపయోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. హిందూపురం బార్ అసోసియేషన్ అధ్యక్షులు సుదర్శన్ మాట్లాడుతూ, ప్రస్తుతం ఉన్న న్యాయస్థానాలకు అదనంగా మరో ఏర్పాటు చేయడం వల్ల అటు న్యాయవాదులకు ఇటు కక్షిదారులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. అదనంగా జూనియర్ సివిల్ జడ్జి న్యాయస్థానం ఏర్పాటు చేయడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం జిల్లా న్యాయమూర్తి భీమారావు హిందూపురం లో న్యాయస్థానం ప్రారంభించేందుకు విచ్చేయగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షులు సుదర్శన్ పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం జిల్లా న్యాయమూర్తి నూతన కోర్టు భవనాన్ని ప్రారంభించారు. అలాగే ప్రత్యేక పూజలతో పాటు సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం నూతన కోర్టులో ఇంచార్జి న్యాయమూర్తి లలితా లక్ష్మి హారిక కోట జిల్లా న్యాయమూర్తి సమక్షంలో నిర్వహణ విధులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ క్రాంతికుమార్, డి.ఎస్.పి మహేష్, తహసిల్దార్ వెంకటేష్, ఏపీపీలు గోపాలకృష్ణ, నగేష్, ఏజిపి రామచంద్రప్ప లతోపాటు బార్ అసోసియేషన్ ప్రతినిధులు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి



## - ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలి -విద్యార్థి సంఘాల ధర్నా

ప్రజాభూమి, హిందూపురం టౌన్

ప్రభుత్వం నుండి ఎలాంటి ఆదేశాలు లేకుండా ముందస్తు ప్రచారాలు, అడ్మిషన్లు చేసుకుంటున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని బుధవారం విద్యార్థి సంఘాల నాయకులు ధర్నా నిర్వహించారు. ఇందులో భాగంగా పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పిడిఎస్ యూ జిల్లా అధ్యక్షులు బాబావలి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నరసింహమూర్తి మాట్లాడుతూ, హిందూపురం పట్టణంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు ప్రచారాలు, అడ్మిషన్లు నిర్వహిస్తున్న శ్రీ చైతన్య పాఠశాల పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ పాఠశాలలోనే పాఠ్య పుస్తకాలు, యూనిఫాం, టైలు, బెల్ట్, ఇతర సామాగ్రి ఇక్కడే కొనుగోలు చేయాలని నిబంధనలు పెట్టి మరీ అధిక ఫీజు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించకుండా వేల రూపాయల అధిక ఫీజులను వసూలు చేస్తున్నారన్నారు. శ్రీ చైతన్య పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయులు ముందస్తు అడ్మిషన్లు, ప్రచారాలు నిర్వహిస్తేనే ఇంక్రిమెంట్ లు, జీతాలు ఇస్తామని సెలవు రోజుల్లో కూడా ప్రచార క్యాంపియన్లను నిర్వహిస్తున్నారని తెలిపారు. దీనికి తోడు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ దానాన్ని అమలు చేయాలన్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి ప్రభుత్వ ప్రభుత్వ నిబంధనలో ఉల్లంఘించిన శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యంపై సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున రాబోవు రోజులలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జిల్లా, మండల విద్యాశాఖ కార్యాలయాల ముందు ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా విద్యార్థి సంఘాల పట్టణ నాయకులు చంద్రశేఖర్, నాగేంద్ర, బద్రీ , మహేష్, నయన్, నంజుండేశ్వర, దేవ, పవన్, సునీల్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# దారి తప్పితే కఠినచర్యలు -సత్ప్రవర్తనతో మెలగాలి

## -రౌడీ షీటర్ల ఇళ్ల వద్దకే వెళ్లి కౌన్సిలింగ్ ఇచ్చిన అదనపు ఎస్పీ



ప్రజాభూమి, హిందూపురం టౌన్

రౌడీ షీటర్లు మంచి ప్రవర్తనతో మెలిగి కుటుంబ సభ్యులకు ఇబ్బందులు కలగకుండాభ చూసుకోవాలని, లేనిపక్షంలో కఠిన చర్యలు తప్పవని శ్రీ సత్యసాయి జిల్లా అదనపు ఎస్పీ అంకిత సురాన హెచ్చరించారు. జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు బుధవారం హిందూపురంలో స్థానిక డి.ఎస్.పి మహేష్, సిఐలతో కలిసి గుడ్డం, రహమత్ పురం, బోయపేట, నింకంపల్లి, మోతుకపల్లిలలో ఆపరేషన్ పీస్ఫ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో ఆమె కలియ తిరుగుతూ పలు సూచనలు చేశారు. ముఖ్యంగా మీ పిల్లల పట్ల మీరు జాగ్రత్తలు తీసుకోవాలి కుటుంబ సభ్యులకు తెలియజేశారు. పట్టణంలో టాప్ రౌడీ షీటర్ల కార్యకలాపాలు, కదలికలపై దృష్టి పెట్టడమే కాకుండా ప్రతిరోజూ వారు ఏమి చేస్తున్నారు, వారి జీవన విధానం ఏమిటి, మళ్లీ ఏమైనా నేరాలకు పాల్పడుతున్నారా, నడవడికపై ప్రత్యేక దృష్టి సారించినట్లు పేర్కొన్నారు. పలుమార్లు గొడవలలో పాల్గొని, ఎక్కువ కేసులు నమోదై, రౌడీ షీట్లు ఓపెన్ చేయబడిన వారి ఇళ్లలో తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. అటువంటి వ్యక్తులు భవిష్యత్తులో మళ్లీ గొడవల్లో పాల్గొంటే, వారిపై పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయడంతో పాటు, పట్టణ బహిష్కరణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. రౌడీ షీటర్ లతోపాటు కుటుంబ సభ్యులకు కూడా కౌన్సెలింగ్ నిర్వహించినట్లు తెలిపారు. గొడవలలో పలుమార్లు కేసులు నమోదు అయి, జైలుకు వెళ్లి వచ్చిన రౌడీ షీట్లు ఓపెన్ చేసినట్లు పేర్కొన్నారు. వారిలో కొంత మందిని చురుకైనా రౌడీ షీటర్లుగా గుర్తించడం జరిగిందన్నారు. ఆయా వ్యక్తులం దరూ కనీసం 3 నుండి 10 కేసుల వరకు నమోదై పట్టణంలో క్రియాశీలకంగా ఉండి తరచుగా గొడవలలో పాల్గొంటుండటంతో తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రౌడీ షీటర్ల కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించి, మళ్లీ ఏదైనా గొడవలో పాల్గొంటే నాన్-బెయిలబుల్ కేసులు నమోదు చేయడం, పీడీ యాక్ట్ అమలు చేయడం,శపట్టణ బహిష్కరణ చేయడం, తహసీల్దార్ వద్ద తీసుకున్న బైండ్ ఓవర్ ప్రకారం ప్రభుత్వానికి రూ. 5,00,000/- వసూలు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. అంతేకాకుండా, హిందూపురం పట్టణంలో ఉన్న మిగిలిన రౌడీ షీటర్ల ఇళ్లలో కూడా దశలవారీగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎవరైనా శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే వారిపై కూడా ఇలాంటి కఠిన చర్యలు తీసుకోనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐలు ఆంజనేయులు, అబ్దుల్ కరీం, జనార్ధన్, ఎస్సైలు లింగన్న, రాజేష్, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 12 లోగా అన్ని ప్లాంట్లు పనిచేసేలా చర్యలు తీసుకోవాలి

## -వాటర్ ప్లాంట్లపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో ఎంఈఓ గంగప్ప



ప్రజాభూమి, హిందూపురం టౌన్

ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ లు అన్ని జూన్ 12 లోగా మరమ్మత్తులు చేసి పనిచేసేలా చర్యలు తీసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి గంగప్ప టెక్నీషియన్లకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు శుద్ధమైన తాగునీరు అందించేందుకు ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ల నిర్వహణపై బుధవారం పట్టణంలోని చిన్మయ పాఠశాలలో హిందూపురం మండలంలో తో పాటు డివిజన్ వ్యాప్తంగా 13 మండలాలకు చెందిన ప్రధానోపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ గంగప్ప మాట్లాడుతూ, 'మనబడి నాడు-నేడు' కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో ఆహ్లోద్గా, లివ్ ప్యూర్, ఇన్నోవేటివ్ ఇండస్ట్రీస్, ఇన్నోవేటివ్ ఆక్వా సిస్టం, హైడ్రో మెటీరియల్ సంస్థల ద్వారా వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అయితే అనేక పాఠశాలల్లో ఈ ప్లాంట్లు సక్రమంగా పనిచేయకపోవడం, సంబంధిత కంపెనీలకు సమాచారం ఇచ్చినా స్పందన లేకపోవడం గమనించామని చెప్పారు. ఈ సమస్యను రాష్ట్రస్థాయి అధికారులు ఎస్పీడీ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లగా, కంపెనీ ప్రతినిధులతో చర్చించి టెక్నీషియన్లను నియమించి డివిజన్ స్థాయి సమావేశాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ శిక్షణలో టెక్నీషియన్లు ప్లాంట్లలో తలెత్తే సమస్యలను ఎలా గుర్తించాలి, ఎలాంటి విధంగా ఫిర్యాదు నమోదు చేయాలి, వాటిని ఎలా పరిష్కరించుకోవాలో వివరంగా అవగాహన కల్పించారు. జూన్ 12వ తేదీ లోపు అన్ని పాఠశాలలలోని వాటర్ ప్లాంట్లను మరమ్మతులు పూర్తి చేసి విద్యార్థులకు నిరంతరం శుద్ధజలం అందేలా చూడాలని గంగప్ప స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు ప్రకాష్, నాగరాజ్, కుళ్లాయప్ప, గోపాల్, జిల్లా సమగ్ర శిక్ష విభాగం సీఎంఓ హరి ప్రసాద్, ఏపీఓ మాధవ రెడ్డి, 13 మండలాలకు చెందిన హెచ్ఎంలు, రాష్ట్ర స్థాయి టెక్నీషియన్లు, ఎం.ఆర్.సి సిబ్బంది పాల్గొన్నారు.

# సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు

## -లాటరీ పద్ధతి ద్వారా ఎంపిక

ప్రజాభూమి, హిందూపురం టౌన్

రాష్ట్ర ప్రభుత్వం 2025-26 సంవత్సరానికి రైతుల అభివృద్ధి కోసం రైతు భరోసా సాగు పరికరాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు రైతు సేవా కేంద్రం ఇంచార్జ్ రాజేష్ బాబు తెలిపారు. ఈ పథకం ద్వారా రైతులకు ఆధునిక వ్యవసాయ పరికరాలను సబ్సిడీపై అందించడం జరుగుతుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, చిన్న, సన్నకారు రైతులు, మహిళా రైతులకు 50% సబ్సిడీ, ఇతర రైతులకు 40% సబ్సిడీ అమలు చేయనున్నట్లు తెలిపారు. అవసరమైన రైతుల నుంచి మే 19వ తేదీ వరకు దరఖాస్తుల స్వీకరణ చేయడం జరుగుతుందన్నారు. మే 23 నుండి 25వ తేదీ వరకు లాటరీ పద్ధతిలో లబ్ధిదారులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. మే 26 నుండి జూన్ 9వ తేదీ వరకు లబ్ధిదారుల ఎంపిక, మే 26 నుండి జూన్ 26వ తేదీ వరకు వ్యవసాయ పరికరాల పంపిణీ జరుగుతుందని చెప్పారు. జూన్ 30వ తేదీన సబ్సిడీ విడుదల చేయనున్నట్లు పేర్కొన్నారు. దరఖాస్తు తో పాటు సొంత భూమి ఆధారాలు, కౌలు రైతుల ధృవపత్రాలు, ఆర్.ఎఫ్.ఆర్ పత్రాలు జత చేయాలన్నారు. రైతులకు సబ్సిడీపై అందించేందుకు 5 బాటమ్ డక్ ఫుట్ కల్టివేటర్, 9 టైన్ స్ప్రింగ్ లోడెడ్ కల్టివేటర్, 5 టైన్ డక్ ఫుట్ కల్టివేటర్, 9 టైన్ రిజిడ్ కల్టివేటర్, 7 బాటమ్ డక్ ఫుట్ కల్టివేటర్, పైప్ గుంటక బ్లేడ్ / హారో,బండ్ ఫార్మర్ నాన్-పిటిఓ, హాఫ్ కేజ్ వీల్స్, డిస్క్ పుడ్లర్ అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ఆయా పరికరాలు ప్రభుత్వ నిర్ణయించిన ధరలకు సబ్సిడీతో రైతులకు అందుబాటులో ఉంటాయని, అవసరమైన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# జర్నలిస్టుపై దాడిని నిరసిస్తూ ఆందోళన

## -గీతం కళాశాల గుర్తింపు రద్దు చేయాలి

## -దళిత సంఘాల నాయకులు డిమాండ్



ప్రజాభూమి, హిందూపురం టౌన్

అనంతపురం నగరంలోని గీతం కళాశాల యాజమాన్యం దళిత జర్నలిస్టు లక్ష్మీనారాయణపై దాడి చేసిన ఘటనను ఖండిస్తూ బుధవారం దళిత సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు ఆందోళన చేసి, రెవెన్యూ అధికారికి వినతిని అందించారు. దాడికి పాల్పడిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని,కళాశాల గుర్తింపును తక్షణం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా దళిత నాయకులు రవికుమార్ మాట్లాడుతూ, మూడు రోజుల క్రితం గీతం కళాశాల యాజమాన్యంపై వచ్చిన అవినీతి ఆరోపణలపై వార్తలు ప్రచురించినందుకు ప్రతీకారంగా కళాశాల యాజమాన్యం జర్నలిస్టు లక్ష్మీనారాయణ ఇంటికి వెళ్లి దుర్భాషలాడుతూ, కులంపేరుతో దూషిస్తూ దాడి చేయడం అత్యంత దారుణమనిఆగ్రహంవ్యక్తం చేశారు.ప్రజాస్వామ్యాన్నికాపాడేవిలేకరులపైనే దాడులు జరుగుతుంటే ప్రజలకు ప్రజాస్వామ్యంపై నమ్మకం ఎలా ఉంటుందో ప్రశ్నించారు. ఈ ఘటనపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే సంబంధిత కళాశాల గుర్తింపును రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ భారత్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఊటుకూరు నాగరాజు, దళిత నాయకులు ఎంఎస్ఆర్ మధు, నాగరాజు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమయ్య 
గురువారం 07 మే 2026

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల విజయం - ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే నల్లారి

ప్రజభూమి :పీలేరు



పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో, అన్నమయ్య జిల్లా కలికిరి మండలంలోని నగిరిపల్లిలో ఉన్న ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రత్యేక అభినందన సభ ఘనంగా నిర్వహించారు. ఈ సభలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివి పదవ తరగతి పరీక్షల్లో 560 నుండి 595 మార్కుల మధ్య అత్యుత్తమ ఫలితాలు సాధించిన 100 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వారితో పాటు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కూడా హాజరై విద్యాశాఖ అధికారులు, ఎమ్మెల్యే చేతుల మీదుగా సన్మానం పొందారు.ఈ కార్యక్రమం సాధారణ సన్మాన సభ కాకుండా, ఒక ఆత్మీయ సమావేశంలా సాగింది. ఎమ్మెల్యే ప్రతి విద్యార్థిని వ్యక్తిగతంగా అభినందిస్తూ, వారి కృషిని కొనియాడారు. విద్యార్థులకు శాలువాలు కప్పి, జ్ఞాపికలు అందజేసి గౌరవించారు. ఈ సందర్భంగా పిల్లల్లో మరింత ఆత్మవిశ్వాసం పెరిగేలా ప్రోత్సాహకరమైన మాటలు చెప్పారు.అదనంగా, కార్యక్రమానికి వచ్చిన అందరికీ అల్పాహార విందు ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే స్వయంగా విద్యార్థులతో కలిసి కూర్చొని అల్పాహారం తీసుకోవడం కార్యక్రమానికి మరింత సన్నిహితతను తెచ్చింది. విద్యార్థులతో, వారి తల్లిదండ్రులతో, గురువులతో సరదాగా మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్రంలో విద్యా రంగ అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రస్తావించారు. ముఖ్యంగా నారా లోకేష్ నాయకత్వంలో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, బోధన విధానాలు మెరుగుపడటం వల్లే ఈసారి పదవ తరగతి ఫలితాలు మెరుగ్గా వచ్చాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు కూడా ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని ఈ టాపర్లు నిరూపించారని అన్నారు.అన్నమయ్య జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ కె. సుబ్రహ్మణ్యం కూడా ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ, విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల అంకితభావం కలిసి ఇలాంటి ఫలితాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత లక్ష్యాలను సాధించాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ఏపీసీ రాధా, డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వై.లోకేశ్వర్ రెడ్డి, డి.సి.ఇ.బి కార్యదర్శి తాటిపర్తి గంగాధరం, పీలేరు, కలికిరి, కె.వి పల్లి, కలకడ, గుర్రంకొండ, వాల్మీకిపురం మండలాల విద్యాశాఖాధికారులు, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు,కూటమి నాయకులు కూడా పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## పేదవారి ఆరోగ్యానికి భరోసా ముఖ్యమంత్రి సహాయనిధి ..

### స్వయంగా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి చెక్కులు అందించిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా



మదనపల్లి, ప్రజాభూమి ప్రతినిధి :- మదనపల్లి పట్టణం గ్రామీణ మండలంలో వివిధ వ్యాధులకు ప్రైవేటు ఆసుపత్రులలో చికిత్స పొందిన 12 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే షాజహాన్ భాష బుధవారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఇంటికి వెళ్లి నేరుగా అందజేశారు.. మదనపల్లి పట్టణంతోపాటు గ్రామీణ మండలంలోని కోళ్ల బైలు, బసినికొండ, కొత్త ఇండ్లు పంచాయతీలోని లబ్ధిదారుల ఇంటికి ఎమ్మెల్యే షాజహాన్ భాష స్వయంగా వెళ్లి చెక్కులను అందించారు.. 12 మంది లబ్ధిదారులకు 11.75 లక్షల రూపాయల చెక్కులను అందించారు.. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ నియోజవర్గ పరిధిలో ఇప్పటివరకు 6 కోట్ల రూపాయలకు పైగా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందించామని, ఒక్కరోజే 12 మంది లబ్ధిదారులకు 11 లక్షల 75 వేల రూపాయల చెక్కులను అందించడం జరిగిందని తెలిపారు.. పేదల పక్షాన కూటమి ప్రభుత్వం ఉంటుందని చెప్పడానికి ఇదే నిదర్శనం అని అన్నారు.. ఈ కార్యక్రమంలో నవీన్ చౌదరి, దొరస్వామి నాయుడు, జెసిబి వేణు, జాఫరున్నిస, శ్రీరామ నాగమణి, లాల్ బాషా, రెడ్డి రాయల్, చల్లా, శ్రీనివాస్ నాయుడు, రమేష్ రెడ్డి, టైగర్ సురేందర్ రెడ్డి, బాలమణి శేఖర్, మల్లికార్జున్ నాయుడు పెద్ద ఎత్తున తెలుగుదేశం నేతలు పాల్గొన్నారు...

## స్కూల్ బస్సుల భద్రతపై రాజీ లేదు

### -టీ విజయ కుమారి స్పష్టం

ప్రజభూమి :పీలేరు




విద్యార్థుల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని పీలేరు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ టీ విజయ కుమారి హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనలు పాటించని స్కూల్ బస్సులపై జరిమానాలు, వాహనాల సీజ్, ఫిట్‌నెస్ సర్టిఫికేట్ రద్దు వంటి కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. 1988 మరియు సంబంధిత నిబంధనల ప్రకారం స్కూల్ బస్సులు అనుసరించాల్సిన భద్రతా ప్రమాణాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. స్కూల్ బస్సులు తప్పనిసరిగా పసుపు రంగులో ఉండాలని, ముందుభాగం మరియు బయట వైపులా స్కూల్ పేరు స్పష్టంగా ప్రదర్శించాల్సి ఉంటుందని తెలిపారు. బస్సుల నాలుగు వైపులా అంబర్ ఫ్లాషింగ్ లైట్లు ఏర్పాటు చేయడం, పిల్లల రక్షణ కోసం రక్షణ గార్డులు (వెల్లింగ్) అమర్చడం తప్పనిసరి అని పేర్కొన్నారు. పిల్లలు ఎక్కే, దిగే సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, పికప్--డ్రాప్ పాయింట్లు అనవసరంగా దూరంగా ఉండకూడదని సూచించారు. ప్రతి బస్సులో ఫైర్ ఎక్స్టింగ్విషర్, ఎమర్జెన్సీ పరికరాలు సక్రమంగా పనిచేసేలా ఉండాలని, ప్రతి సీటు వద్ద పానిక్ బటన్ ఏర్పాటు చేయాలని, బస్సు చివరి వరకు పర్యవేక్షణ సదుపాయాలు ఉండాలని ఆదేశించారు. విద్యార్థుల భద్రత విషయంలో స్కూల్ యాజమాన్యాలు నిర్లక్ష్యం వహించరాదని, తల్లిదండ్రులు కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పీలేరు నియోజకవర్గంలోని అన్ని పాఠశాల బస్సులను తనిఖీ చేస్తూ, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న వాటిని స్కూల్ ప్రారంభానికి ముందే సరిచేసుకోవాలని యాజమాన్యాలకు నోటీసులు జారీ చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు పీలేరు నియోజకవర్గంలో 37 స్కూల్ బస్సులను తనిఖీ చేసినట్లు వెల్లడించిన ఆమె, నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని మరోసారి హెచ్చరించారు. భద్రతా ప్రమాణాలు పాటించని బస్సులపై కఠిన చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.

## పీలేరుగ్రంధాలయంలోఘనంగావేసవి శిక్షణ శిబిరాల కార్యక్రమలు



ప్రజభూమి:పీలేరు పీలేరుగ్రంధాలయంలో వేసవి శిక్షణ శిబిరాల కార్యక్రమలు ఘనంగా జరిగాయాని పీలేరు గ్రంధాలయఅధికారి అమరనాధ్ తెలిపారు. బుధవారం పీలేరు ద్వితీయ శ్రేణి శాఖ గ్రంథాలయము నందు వేసవి శిక్షణ శిబిరాల కార్యక్రమాలలో భాగంగా, పిల్లలు మరియు తల్లిదండ్రులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారని అన్నారు. అంతేకాకుండా పిల్లలు వారి అభిరుచుల మేరకు కథలు చదవడం, కథలు చెప్పడం, చిత్రలేఖనం, చెస్, క్యారమ్స్. యోగ సాధన, మరియు డాన్స్ కార్యక్రమాలతో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు.గ్రంథాలయాలపై అవగాహన కల్పించడం, పుస్తక పఠనాన్ని ప్రోత్సహించడం, మరియు గ్రంథాలయాల ప్రాముఖ్యతను తెలియజేయడం దీని ముఖ్య ఉద్దేశ్యమని అయన పేర్కొన్నారు.త్వరలో యోగా మాస్టర్ లతాచే యోగా సాధన, మరియు సంగీత మాస్టారు లక్ష్మీ శ్రీనివాసులు వారిచే సంగీత శిక్షణ ఇవ్వబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి డి సి ఎల్. పి. మంజుల, సహాయకులు డి. వెంకటేష్ పాఠకులు పాల్గొన్నారు.

## మొదటి సెమిస్టర్ ఫలితాలలో కృష్ణశారద డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

ప్రజాభూమి పోరుమామిళ్ల :



పోరుమామిళ్ల పట్టణంలోని కృష్ణశారద డిగ్రీ కళాశాల విద్యార్థులు బుధవారం విడుదలైన యోగి వేమన యూనివర్సిటీ మొదటి సెమిస్టర్ ఫలితాలలో ఉత్తమ ప్రదర్శనను కనబరిచి జిల్లా లోనే మంచి ఫలితాలను సాధించారు .వీరిలో బి జెడ్ సి జువాలజీ హానర్స్ లో 10/10 జిపిఏ గ్రేడింగ్ పాయింట్లు సాధించి యూనివర్సిటీ పరిధిలోనే మొదటి ర్యాంకును సాధించిన విద్యార్థిని షేక్ సమ్రీన్ మరియు దుర్గం సుప్రజ 9.25/10 జిపిఏ గ్రేడ్ పాయింట్లను సాధించారని కళాశాల యాజమాన్యం తెలియజేశారు. వీరిని కళాశాల యాజమాన్యం తరఫున కరస్పాండెంట్ పోతిరెడ్డి నాగార్జున రెడ్డి మరియు కళాశాల ప్రిన్సిపల్ జయప్రద మరియు కళాశాల బోధన సిబ్బంది మరియు వారి తల్లిదండ్రులు అభినందించారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించాలి

### -ముద్దిరెడ్డిపల్లిలో బడి పిలుస్తోంది

ప్రజాభూమి,
హిందూపురం టౌన్



రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను పటిష్టం చేసేందుకు ఎన్నో చర్యలు తీసుకోవడం జరుగుతోందని, దీని దృష్టిలో ఉంచుకొని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని మండల విద్యాశాఖ అధికారి గంగప్ప సూచించారు. బుధవారం స్థానిక ముద్దిరెడ్డిపల్లి సౌత్ ప్రాథమిక పాఠశాలలో బడి పిలుస్తోంది కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న పథకాలు, పాఠ్యాంశాల బోధన తీరు తదితర అంశాలను పిల్లల తల్లిదండ్రులకు వివరించారు. ఇందులో భాగంగా ఒకటవ తరగతికి పదిమంది విద్యార్థులను చేర్పించారు. అదే విధంగా ఐదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులతో పాటు పదవ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన లీలా మానస, సౌమ్య, ప్రీతీలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మహాలక్ష్మి, నాగేంద్ర, పాఠశాల కమిటీ చైర్మన్ రవి, ప్రధానోపాధ్యాయురాలు వహిదాఖానం, దేవరాజు, స్థానిక నాయకులు బండారు బాలాజీ, బండి కొండప్ప, గిరి ఆచారి, నాగరాజు, మధు, మంజు, ఎమ్మార్సీ సిబ్బంది తౌసిఫ్, సురేష్, మంజు, లలిత, నందిని తదితరులు పాల్గొన్నారు.

## రేపు అచ్చవెల్లి గంగమ్మ తల్లి 23వ వార్షికోత్సవ వేడుకలు

### భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల మండలం పరిధిలోని అచ్చవెల్లి గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ అచ్చవెల్లి గంగమ్మ తల్లి 23వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు అచ్చవెల్లి గ్రామ ప్రజలు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా మే 8వ తేదీ జరగబో యే ఈ వేడుకలకు ప్రతి ఒక్కరూ ఆహ్వానితులేనని వారు పిలుపునిచ్చారు. ఎనిమిదో తేదీ ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు, మధ్యాహ్నం అన్నప్రసాద కార్యక్రమం, చెక్కభజన కార్యక్రమం, డాన్స్ ప్రోగ్రాం, కోలాటం, అనేక వేషధారణలు ఉంటాయన్నారు. సాయంత్రం ఐదు గంటలకు అమ్మవారి గ్రామోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. నియోజకవర్గ ప్రజలు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకోవాలని వారు పిలుపునిచ్చారు.

## రోడ్డు ప్రమాద బాధితులకు 'పీఎం-రాహత్' వరం: రూ.1.5 లక్షల వరకు ఉచిత వైద్యం..

- గోల్డెన్ అవర్‌లో స్పందిస్తే ప్రాణాపాయం నుంచి రక్షణ..
- సహాయం చేసిన వారికి రూ.25 వేల నగదు బహుమతి..
- వివరాలు వెల్లడించిన అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి



మదనపల్లి,ప్రజాభూమి ప్రతినిధి : - రోడ్డు ప్రమాదానికి గురైన బాధితులకు అత్యవసర సమయాల్లో మెరుగైన వైద్యం అందించి ప్రాణాలు కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'పీఎం-రాహత్' (రావీ--=ూనాూు) పథకం ఒక గొప్ప వరమని, అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి పేర్కొన్నారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఈ పథకానికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. రోడ్డు ప్రమాదాల్లో మరణాల రేటును తగ్గించడమే లక్ష్యంగా ఈ 'నగదు రహిత చికిత్స' (ఝుంష్త్రశ్రీవంం ుతీమ్‌ఎవత్) విధానాన్ని అమలు చేస్తున్నట్లు ఆయన వివరించారు.

**గోల్డెన్ అవర్.. ప్రాణాలకు ఆధారం!**

ప్రమాదం జరిగిన మొదటి 60 నిమిషాలను (గోల్డెన్ అవర్) అత్యంత కీలకమైనదిగా ఎస్పీ అభివర్ణించారు. ఈ సమయంలో బాధితుడికి సరైన వైద్యం అందితే ప్రాణాలు నిలిచే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. "ప్రమాదం జరిగిన వెంటనే భయపడకుండా 112 నంబర్‌కు ఫోన్ చేస్తే అంబులెన్స్ సేవలు అందుబాటులోకి వస్తాయి. బాధితులను వెంటనే నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో చేర్చి చికిత్స ప్రారంభించవచ్చు" అని ఎస్పీ తెలిపారు.

**పథకం విశేషాలు ఇలా ఉన్నాయి..**

ఉచిత చికిత్స:
ప్రమాదానికి గురైన వ్యక్తికి గుర్తింపు పొందిన ఆసుపత్రుల్లో గరిష్టంగా రూ.1.5 లక్షల వరకు ఉచిత వైద్యం అందించబడుతుంది.

ఏడు రోజుల పరిమితి:
ప్రమాదం జరిగిన రోజు నుండి వరుసగా 7 రోజుల పాటు నగదు చెల్లించాల్సిన అవసరం లేకుండా చికిత్స పొందవచ్చు.

ఎవరెవరు అర్హులు?:
రోడ్డుపై నడిచే పాదచారులు, సైకిల్ దారులు, ద్విచక్ర వాహనదారులు, డ్రైవర్లు మరియు విదేశీయులు సైతం ఈ పథకానికి అర్హులే.

నిబంధన:
ప్రమాదం జరిగిన అనంతరం వీలైనంత త్వరగా, సాధారణంగా 24 గంటల లోపు బాధితుడిని ఆసుపత్రిలో చేర్చితే పథకం ప్రయోజనాలు సంపూర్ణంగా పొందే అవకాశం ఉంటుంది.

సహాయం చేసే వారికి 'రక్ష'.. నగదు బహుమతి:
ప్రమాద బాధితులను ఆసుపత్రికి తరలించే 'గుడ్ సమారిటన్ (రహ-వీర్)'లకు ప్రభుత్వం నుంచి పూర్తి రక్షణ ఉంటుందని ఎస్పీ స్పష్టం చేశారు. బాధితులను కాపాడిన వారికి పోలీసుల నుంచి ఎటువంటి ఇబ్బందులు ఉండవని, పైగా వారి సాహసాన్ని గుర్తిస్తూ ప్రభుత్వం రూ.25,000 వరకు నగదు బహుమతిని అందజేస్తుందని ఆయన వెల్లడించారు. పోలీసు శాఖకు సమాచారం అందిన 24 గంటల్లోనే ప్రమాద ధృవీకరణ ప్రక్రియ పూర్తి చేసి, వైద్య ఆరోగ్య శాఖతో సమన్వయం చేసుకుంటామని చెప్పారు.

ఎస్పీ విజ్ఞప్తి :"మీ ఒక్క అడుగు ఒక ప్రాణాన్ని నిలబెడుతుంది. రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు సాక్ష్యంగా ఉండాల్సి వస్తుందని భయపడకండి. మానవత్వంతో స్పందించి బాధితులను ఆసుపత్రికి తరలించి పీఎం-రాహత్ పథకాన్ని సద్వినియోగం చేసుకునేలా చూడాలి" అని జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ఉప్పరపల్లెలో లో-వోల్టేజ్ సమస్యతో నరకయాతన.. పట్టించుకోని అధికారులు!



ప్రజాభూమి, సిద్దవటం: మండలంలోని ఉప్పరపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల మాధవరం పీహెచ్‌సీ సెంటర్ సమీపం నేషనల్ హైవే, రైల్వే ట్రాక్ మధ్యలో ఉప్పరపల్లె చివరి ప్రాంత ప్రజలు తీవ్ర విద్యుత్ సమస్యతో అల్లాడుతున్నారు. సుమారు 50 కుటుంబాలు గత కొన్నేళ్లుగా లో-వోల్టేజ్ కారణంగా నరకయాతన అనుభవిస్తున్నాయని స్థానికులు బుధవారం ఆవేదన వ్యక్తం చేశారు. ఎండల తీవ్రత పెరుగుతున్నా, కనీసం ఫ్యాన్లు కూడా తిరగని పరిస్థితి ఉందని.. మిక్సీలు, మోటార్లు పనిచేయక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని మహిళలు, చిరు వ్యాపారులు వాపోయారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు ఉక్కపోతతో తల్లడిల్లుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు.ఈ విషయంపై ఒంటిమిట్ట విద్యుత్ శాఖ ఏఈ జయకేశవరెడ్డి స్పందిస్తూ.. సమస్య తన దృష్టికి రాలేదని, త్వరలోనే ఆ ప్రాంతాన్ని సందర్శించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### టిడిపి రాష్ట్ర కార్యదర్శి మోహన్ రెడ్డి



ప్రజాభూమి,సిద్ధవటం: మండలంలోని జ్యోతి గ్రామంలో ఉపాధి హామీ నిధులతో నిర్మించిన 'గోకులం' షెడ్డును టిడిపి రాష్ట్ర కార్యదర్శి శనివారపు మోహన్ రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనను మాట్లాడుతూ, రైతు సంతోషమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గ్రామగ్రామాన మినీ గోకులాలు నిర్మిస్తున్నారని తెలిపారు. ఈ షెడ్లు పశువుల సంరక్షణకు రైతులకు ఎంతో ఊరటనిస్తాయని పేర్కొన్నారు.గత ఐదేళ్లలో గ్రామాల్లో అభివృద్ధి శూన్యమని విమర్శించిన ఆయన, ప్రస్తుత ప్రభుత్వం సిసి రోడ్ల నిర్మాణం వంటి పనులతో గ్రామాలను అభివృద్ధి చేస్తోందని చెప్పారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో కూటమి విజయం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే మా లక్ష్యం

### సిద్ధవటం పంచాయతీ కార్యదర్శి సునీల్



ప్రజాభూమి, సిద్ధవటం: ప్రజల సమస్యలను పరిష్కరించడం కోసం నిరంతరం కృషి చేస్తామని సిద్ధవటం మండలం ఉప్పరపల్లి పంచాయతీ కార్యదర్శి సునీల్ పేర్కొన్నారు. బుధవారం ఉప్పరపల్లి గ్రామ సచివాలయంలో ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో ప్రధానంగా తాగునీరు, వీధి దీపాలు, పారిశుద్ధ్యం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. గ్రామంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, వాటిని త్వరితగతిన పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

## గృహ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

### -హౌసింగ్ ఏఈ చెన్నయ్య



ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని ఉప్పరపల్లి, మాధవరం గ్రామాల్లో గత ప్రభుత్వం మంజూరు చేసిన పక్కా గృహాల నిర్మాణ పనులను లబ్ధిదారులు త్వరితగతిన పూర్తి చేయాలని హౌసింగ్ ఏఈ చెన్నయ్య సూచించారు. బుధవారం ఎస్కే నగర్‌లో లబ్ధిదారులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ.. చాలా చోట్ల పనులు నత్తనడకన సాగుతున్నాయని, లబ్ధిదారులు చొరవ తీసుకుని పనులు వేగవంతం చేసేలా అవగాహన కల్పించామని తెలిపారు.

## తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం

### - టిడిపి మండల కన్వీనర్ రామముని రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



గ్రామ పంచాయతీ పరిధిలో తాగునీటి సమస్య లేకుండా పరిష్కారానికి కృషి చేస్తామని టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి పేర్కొన్నారు. స్థానిక పట్టణానికి నీటిని సరఫరా చేసే నాలుగు ప్రధాన విద్యుత్ మోటార్లు ఇటీవల సాంకేతిక కారణాలతో కాలిపోయిన విషయం తెలిసిందే. ఈ సమస్యపై నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) తక్షణమే స్పందించి, యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేయించాలని స్థానిక నాయకులను ఆదేశించారు. నియోజకవర్గ ఇంచార్జ్ బీటెక్ రవి ఆదేశాల మేరకు మండల కన్వీనర్ రామముని రెడ్డి, పార్టీ నాయకుడు మొండోడు గౌస్ లు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. పాపాగ్ని నదిలో రెండు మోటార్లు, సాయిబాబా గుడి వద్ద ఒకటి, చింతలమడుగు పల్లి వద్ద



మరొకటి మొత్తం నాలుగు మోటార్లను సొంత ఖర్చులతో బాగు చేయించి పునరుద్ధరించారు. బుధవారం సాయంత్రం ఈ మోటార్ల ద్వారా నీటి సరఫరాను పునఃప్రారంభించారు. ఈ సందర్భంగా రామముని రెడ్డి మాట్లాడుతూ, వేసవి దృష్ట్యా ప్రజలు నీటి కోసం ఇబ్బంది పడకూడదన్నదే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఎక్కడైనా పైపులైన్ల సమస్య ఉన్నా లేదా నీటి ఎద్దడి తలెత్తినా వెంటనే ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు. ప్రజలు తాగునీటి సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. శ్రీరాంనగర్ కాలనీలో ట్యాంకర్ల ద్వారా ప్రజలకు తాగునీటిని సరఫరా చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పసుపులేటి వీరభద్ర, మహమ్మద్, జబీబుల్లా, దక్కా రమేష్, మారుతి, బాబు, మేస్త్రీ రమణ తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు అనుగుణంగా ధూప, దీప, నైవేద్యాలకు రూ. 5 వేల నుండి రూ.10 వేలకు పెంపు

- త్వరలో "అక్షర గోవిందం" - అలిపిరి వద్ద శాశ్వత యాగశాల.
- విద్య, వైద్య సేవల విస్తరణ : టీటీడీ ఛైర్మన్ బీ ఆర్ నాయుడు.
- టీటీడీ ధర్మకర్తల మండలి సమావేశంలో ముఖ్య నిర్ణయాలు.

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు బీ ఆర్ నాయుడు. అధ్యక్షతన మంగళవారం తిరుమల అన్నమయ్య భవనంలో ధర్మకర్తల మండలి సమావేశం జరిగింది. ఇందులో ముఖ్య నిర్ణయాలు ఇలా ఉన్నాయి. 1. తిరుమల ఆళ్వార్ ట్యాంక్ అతిథి గృహం సర్కిల్ నుండి బాట గంగమ్మ సర్కిల్ వరకు ఉన్న సర్వదర్శనం క్యూలైన్లలో రూ. 4.55 కోట్లతో అదనపు మరుగుదొడ్లు నిర్మించేందుకు ఆమోదం. 2. తిరుమలలోని రోడ్లు, సర్కిళ్లకు కమిటీ సూచించిన ఆధ్యాత్మిక, పురాణ ప్రాశస్త్యం కలిగిన పేర్లను పెట్టేందుకు ఆమోదం. 3. టిటిడి బోర్డు విద్యా కమిటీ ఇచ్చిన నివేదిక మేరకు టీటీడీ విద్యా సంస్థలలో అత్యాధునిక మౌళిక వసతుల ఏర్పాటుకు అదనంగా రూ. 43.40 కోట్లు మంజూరుకు ఆమోదం. ఇప్పటికే గత బోర్డు సమావేశంలో రూ. 118 కోట్లు కేటాయించిన విషయం తెలిసిందే. మొత్తం కలిపి రూ. 161.40 కోట్లు కేటాయించాం. 4. తిరుమలలో నీటి వృధాను అరికట్టేందుకు, రోజు రోజుకు పెరుగుతున్న నీటి అవసరాల దృష్ట్యా గోగర్భం డ్యామ్ నుండి ఫిల్టర్ ప్లాంట్ వరకు రూ. 6 కోట్లతో దాదాపు 2 కిలో మీటర్ల మేర అదనపు పైపులైన్ ఏర్పాటుకు ఆమోదం. 5. టీటీడీ అవసరాల నిమిత్తం రూ. 44.20 కోట్లతో ఏపీకి చెందిన ఆప్కో, తమిళనాడుకు చెందిన కో-ఆప్టెక్స్ సంస్థల నుండి పట్టు వస్త్రాలు, దుప్పటాలు తదితరాలు కొనుగోలు చేసేందుకు ఆమోదం. 6. అల్లూరు సీతారామరాజు జిల్లా పాడేరు మండలంలోని వర్ధనపల్లి గ్రామంలో శివాలయం నిర్మాణానికి రూ. 55 లక్షలు ఆర్థిక సాయం అందించేందుకు ఆమోదం. 7. సనాతన ధర్మాన్ని మరింత వ్యాప్తి చేసేందుకు తలపెట్టిన "అక్షర గోవిందం" కార్యక్రమంలో పాల్గొనే చిన్న పిల్లలకు పంపిణీ చేసే కిట్‌ను ఉచితంగా అందించేందుకు నిర్ణయం. 8. తమిళనాడు రాష్ట్రం కోయంబత్తూరు జిల్లా, పెరూర్ తాలూకాలోని శెట్టిపాళ్యం గ్రామంలో జీస్క్వేర్ రియల్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులు టీటీడీకి రిజిష్టర్ చేసి ఇచ్చిన 19.43 ఎకరాల స్థలాన్ని టీటీడీలో విలీనం చేసుకోవడానికి ఆమోదం. 9. మహారాష్ట్రలోని నవీ ముంబైలో టీటీడీ నూతనంగా నిర్మించిన శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో త్వరలో మహా సంప్రోక్షణ జరుగనున్న నేపథ్యంలో అవసరమైన సిబ్బందిని కాంట్రాక్ట్ / ఔట్ సోర్సింగ్ పద్ధతిలో నియామకానికి ప్రభుత్వ అనుమతికై నివేదించాలని నిర్ణయం. 10. ముంబైలో శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయ నిర్మాణానికి అయ్యే ఖర్చును టీటీడీ బోర్డు సభ్యులు సౌరబ్ బోరా భరించేందుకు ముందుకు వచ్చినట్లు తెలిపారు. 11. తిరుమలలోని వరాహస్వామి విశ్రాంతి భవనం - 1లో రూ. 3.61 కోట్లతో పలు అభివృద్ధి పనులకు ఆమోదం. 12. తిరుపతిలోని అలిపిరి వద్ద రూ. 4.75 కోట్లతో శ్రీ శ్రీనివాస దివ్యానుగ్రహ హోమం కోసం యాగశాల నిర్మించేందుకు నిర్ణయం. 13. పద్మశ్రీ అవార్డు గ్రహిత డా. శోభారాజును టీటీడీ ఆస్థాన విద్వాన్‌గా నియమించేందుకు నిర్ణయం. 14. గుంటూరు జిల్లాలోని తుళ్ళూరు మండలంలో ఉన్న అనంతవరంలో ఉన్న శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో రూ. 2.71 కోట్లతో రాజ గోపురం నిర్మాణానికి ఆమోదం. 15. రాష్ట్ర రాజధాని అమరావతిలోని వెంకటపాలెంలో ఉన్న శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో రూ. 36.95 కోట్లతో ఏడు అంతస్తుల మహా రాజ గోపురం, ఆర్జిత సేవా మండపం, అద్దాల మండపం, వాహన మండపం, రథ మండపం, శ్రీ ఆంజనేయస్వామి ఆలయం, పుష్కరిణి నిర్మాణానికి ఆమోదం. 16. ప్రస్తుతం తిరుమలలో కార్యాలయాలు వివిధ ప్రాంతాల్లో ఉన్నాయి. పాలనా సౌలభ్యం కోసం అన్ని కార్యాలయాలను ఒకే చోటు తీసుకొచ్చేందుకు నూతనంగా పరిపాలనా భవనాన్ని నిర్మించేందుకు నిర్ణయం. 17. సత్యసాయి జిల్లా లేపాక్షిలో నూతన కల్యాణ మండపం నిర్మించేందుకు ఆమోదం. 18. దాతల ప్రివిలేజెస్ కు సంబంధించిన విధి విధానాల ఏర్పాటు చేయడానికి టిటిడి బోర్డు సభ్యులతో కమిటి ఏర్పాటు చేసేందుకు నిర్ణయం. 19. ఖమ్మంలో శ్రీవారి ఆలయ నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం కేటాయించిన 20 ఎకరాల స్థలాన్ని టీటీడీ స్వాధీనం చేసుకుని ఆలయం నిర్మించేందుకు ఆమోదం. 20. టీటీడీలో పని చేసే కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులందరికీ శ్రీవారి దర్శనం, లడ్డూ కార్డు జారీ చేయాలని నిర్ణయం. 21. టీటీడీ ఉద్యోగులకు హెల్త్ స్కీమ్ లో భాగంగా ఇప్పుడిస్తున్న రూ. 3 లక్షలకు అదనంగా మరో రూ. 2 లక్షలను రీఎంబర్స్మెంట్ చేసేందుకు ఆమోదం. 22. అలిపిరి టోల్ గేట్ వద్ద వాహనాల రద్దీని తగ్గించేందుకు అలిపిరిలోని శ్రీ వినాయకస్వామి ఆలయ సమీపంలో రూ. 4.25 కోట్లతో బస్సుల తనిఖీల కోసం శాశ్వత షెల్టర్లు ఏర్పాటు చేయాలని నిర్ణయం. 23. ప్రభుత్వ నిబంధనలను అనుసరించి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న ఆలయాలకు ధూప, దీప, నైవేద్యాలకు ప్రస్తుతం ఇస్తున్న రూ. 5000/- నుండి రూ. 10,000/- కు పెంచేందుకు నిర్ణయం. 24. శ్రవణం ప్రాజెక్టులో శిక్షణ పొందుతున్న వినికిడి లోపం గల 150 మంది పిల్లలకు ఉచితంగా వినికిడి యంత్రాలు ఇవ్వాలని నిర్ణయం. ఈ సమావేశంలో టీటీడీ ఈవో ఎం రవిచంద్ర, బోర్డు సభ్యులు, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవో శ్రీ వి. వీరబ్రహ్మం, సివిఎస్ఓ కే.వి. మురళీకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## స్వర్గీయ బొజ్జల గోపాలకృష్ణారెడ్డి వర్ధంతి ని ఘనంగా నిర్వహించిన టిడిపి నాయకులు

ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.




మండల పార్టీ అధ్యక్షులు పేరం నాగరాజు నాయుడు ఆధ్వర్యంలో... ప్రజల మనిషి .....మా మార్గదర్శి!!! మాజీ మంత్రి, "స్వర్గీయ బొజ్జల గోపాలకృష్ణా రెడ్డి" వర్ధంతి సందర్భంగా వారికి ఏర్పేడు తెలుగుదేశం పార్టీ ఆఫీస్ నందు ఘన నివాళులు. అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ధనంజయల్ నాయుడు పున్నారావు సూరి నాయుడు క్లస్టర్ ఇంచార్జి రాఘవేంద్ర నాయుడు కృష్ణప్ప యూనిట్ ఇన్చార్జి రాచేటి సుబ్రహ్మణ్యం కేసు నేనే సుబ్రహ్మణ్యం గుణ యాదవ్ సుధాకర్ రెడ్డి కె కె రమణ ముని రెడ్డి నరసింహనాయుడు ముని రాజా యాదవ్ బాలకృష్ణ బాబు నాయుడు రాంబత్తయ్య రామదాసు గోల్డ్ మ్యాన్ శ్రీనివాసులు వెంకటయ్య నారాయణ మారయ్య తదితరులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది

## సముద్ర అలల్లో శివలింగం దర్శనం.. స్థానికుల్లో ఆశ్చర్యం !

ప్రజా భూమి ప్రతినిధి నాయుడుపేట



తిరుపతి జిల్లా నాయుడుపేట సమీపంలోని తూపిలిపాలెం బీచ్‌లో బుధవారం అరుదైన ఘటన చోటుచేసుకుంది. సముద్ర అలల మధ్య శివలింగం బయటపడటం స్థానికులను ఆశ్చర్యానికి గురిచేసింది. బీచ్‌లో స్నానాలు చేస్తున్న వారు ముందుగా దీన్ని గుర్తించారు. తర్వాత శ్రమించి శివలింగాన్ని ఒడ్డుకు తీసుకువచ్చారు. విషయం తెలుసుకున్న భక్తులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. శివలింగాన్ని దర్శించుకుని భక్తి భావంతో పూజలు నిర్వహించారు. ఈ ఘటనతో బీచ్ ప్రాంతంలో ఒక్కసారిగా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. నంది, నాగ పడగలతో కూడిన విగ్రహాలు కూడా బయటపడ్డాయనే సమాచారం వినిపిస్తోంది. ఈ దృశ్యాలను పలువురు తమ సెల్‌ఫోన్లలో చిత్రీకరించి సోషల్ మీడియాలో పంచుకుంటున్నారు.

## శ్రీ సిటీ పర్యటనలో మంత్రి నారా లోకేష్‌కు ఘన స్వాగతం

ప్రజాభూమి ప్రతినిధి తడ



శ్రీ సిటీ పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర మంత్రి నారా లోకేష్కు తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ఘన స్వాగతం పలికారు. తిరుపతి పర్యటన సందర్భంగా ఈ ఆత్మీయ ఆహ్వానం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధిలో భాగంగా, ప్రపంచ ప్రఖ్యాత ఎయిర్ కండిషనింగ్ సంస్థ తన తయారీ కేంద్రాన్ని శ్రీ సిటీలో నెలకొల్పేందుకు భూమి పూజ నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నారా లోకేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ, యువగళం నాయకత్వంలో రాష్ట్రాన్ని ఐటీ మరియు ఇండస్ట్రియల్ హబ్‌గా అభివృద్ధి చేసే దిశగా జరుగుతున్న కృషి అభినందనీయమని తెలిపారు. లోకేష్ నాయకత్వంలో తిరుపతి జిల్లా పారిశ్రామికంగా మరింత పురోగతి సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నడివీధి గంగమ్మ తల్లికి సారే సమర్పించిన ఎమ్మెల్యే పులివర్తి నాని

ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి రూరల్



తిరుపతిరూరల్ మండలం వేదాంతపురం పంచాయతీలో అంగరంగ వైభవంగా నిర్వహించిన గంగజాతర. పంచాయతీ నాయకులు, గ్రామపెద్దల ప్రత్యేక ఆహ్వానం మేరకు గంగజాతరకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పులివర్తి నాని. ముందుగా జాతరకు విచ్చేసిన ఎమ్మెల్యే కి డప్పులు, వాయిద్యాల మోతతో





నాయకులు , గ్రామ పెద్దలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం గ్రామదేవత నడివీధి గంగమ్మ తల్లికి సారె సమర్పించి... జాతర మొక్కులు చెల్లించుకున్నారు. స్థానిక నాయకులతో కలిసి గంగమ్మతల్లి వద్ద ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. జాతరలో పాల్గొన్న భక్తులను, ప్రజలను పేరుపేరునా ఎమ్మెల్యే ఆప్యాయంగా పలకరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

## ఉన్నత లక్ష్యాలను సాధించాలి : ప్రగతి సంస్థ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ కె.నారాయణ

ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.



ప్రగతి సంస్థ ఆధ్వర్యంలో పల్లం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10 వ తరగతిలో 500 కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు అభినందన సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆనంద్ మాట్లాడుతూ ఏర్పేడు మండలంలో తమ పాఠశాలకు ప్రథమ స్థానం రావడం ఆనందంగా ఉంది. ప్రగతి సంస్థ వారు ఇచ్చిన స్టెమ్ ల్యాబ్ ద్వారా బోధన కూడా ఫలితాలలో కీలక పాత్ర పోషించింది అని చెప్పవచ్చు.




భవిష్యత్తులో మరెన్నో ఉత్తమ ఫలితాలను మా పాఠశాల అందిస్తుందని విశ్వసిస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతి సంస్థ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ కె.నారాయణ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను అభినందించారు. 500 కు పైగా మార్కులు సాధించిన 15 మంది విద్యార్థులకు ప్రగతి సంస్థ తరపున ప్రోత్సాహకాలను అందజేశారు. భవిష్యత్తులో ఉన్నతమైన లక్ష్యాలను సాధించాలని, గురువుల మార్గ నిర్దేశంలో అద్భుతమైన విజయాలను అందుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ప్రగతి సంస్థ ఎం ఐ ఎస్ కో ఆర్డినేటర్ చంద్ర శేఖర్, ఏర్పేడు మండల కో ఆర్డినేటర్ శిరీష, శ్రీకాళహస్తి కో ఆర్డినేటర్ చంద్ర శేఖర్, సిబ్బంది వెంకటేష్, మురగయ్య పాల్గొన్నారు

# ఏపీకి మరో దిగ్గజ ఎయిర్ కండిషనర్ తయారీ సంస్థ క్యారియర్

- శ్రీసిటీలో క్యారియర్ ఏసీ పరిశ్రమకు శంకుస్థాపన చేసిన మంత్రి లోకేష్
- రూ.వెయ్యి కోట్ల పెట్టుబడి, 3వేల ఉద్యోగాల కల్పన







ప్రజా భూమి ప్రతినిధి,శ్రీసిటీ,(తిరుపతి) : ఏపీకి అంతర్జాతీయ పరిశ్రమలు క్యూ కడుతున్నాయి. తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం శ్రీసిటీ పారిశ్రామికవాడలో బుధవారం ఉదయం అమెరికాకు చెందిన దిగ్గజ ఎయిర్ కండిషనర్ తయారీ సంస్థ క్యారియర్ ఏసీ తయారీ యూనిట్ కు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేశారు. ముందుగా వేదిక ప్రాంగణానికి చేరుకున్న మంత్రి లోకేష్ కు సంస్థ ప్రతినిధులు ఘనస్వాగతం పలికారు. అనంతరం క్యారియర్ గ్లోబల్ కార్పోరేషన్ ఛైర్మన్, సీఈవో డేవిడ్ ఎల్ గిట్లిన్ తో కలిసి మంత్రి లోకేష్ క్యారియర్ ఏసీ తయారీ పరిశ్రమకు భూమిపూజ చేశారు. అనంతరం సంస్థ ప్రతినిధులతో కలిసి గ్రూప్ ఫోటో దిగారు. దేశంలో క్యారియర్ సంస్థ కార్యకలాపాలు ఐదు దశాబ్దాలకు పైగా కొనసాగుతున్నాయి. హర్యానాలోని గుర్ గ్రామ్ లో తయారీ యూనిట్, హైదరాబాద్ లో గ్లోబల్ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్‌ను ఈ సంస్థ కలిగి ఉంది. ఏసీ తయారీరంగంలో పేరుగాంచిన క్యారియర్ గ్లోబల్.. రూ.వెయ్యి కోట్ల పెట్టుబడితో శ్రీసిటీలో అత్యాధునిక తయారీ యూనిట్ ను స్థాపించనుంది.




ఈ ప్లాంట్ హెచ్ వీ ఏసీ(హెచ్ విఏసి), సంబంధిత ఉత్పత్తులపై పెరుగుతున్న డిమాండ్ ను తీర్చడమే కాకుండా.. కార్యకలాపాల సామర్థ్యాన్ని, విస్తృతిని పెంచనుంది. శ్రీసిటీ పరిధిలోని ఆరూరు వద్ద ఈ పరిశ్రమకు 39 ఎకరాలను ప్రజాప్రభుత్వం కేటాయించింది. ఈ కార్యక్రమంలో క్యారియర్ గ్లోబల్ కార్పోరేషన్ క్లైమేట్ సొల్యూషన్స్ ఏసియా పసిఫిక్, మిడిల్ ఈస్ట్ అండ్ ఆఫ్రికా ప్రెసిడెంట్ మేకేల్ ఎల్.గియర్టెస్, క్యారియర్ ఎయిర్ కండిషనింగ్ అండ్ రిఫ్రిజిరేషన్ లిమిటెడ్(క్యారియర్ ఇండియా) మేనేజింగ్ డైరెక్టర్ సుందరేశన్ నారాయణన్, రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, జిల్లా కలెక్టర్ డా. ఎస్. వేంకటేశ్వర్, జేసి ఆర్. గోవిందరావు, క్యారియర్ గ్లోబల్ కార్పోరేషన్ ఆపరేషన్స్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మైక్ డుయిజర్, చీఫ్ పీపుల్ అండ్ కమ్యూనికేషన్స్ ఆఫీసర్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నడియా విల్లెనెవ్, శ్రీసిటీ కో-ఫౌండర్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా తాతయ్య గుంట గంగమ్మ తల్లి జాతర మహోత్సవాలు

### అమ్మవారికి సారే సమర్పించిన శ్రీ ప్రతాప్ స్వామీజీ

ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి



తిరుపతి గంగమ్మ జాతర మహోత్సవాల పర్వదినంలో, పూజ్యశ్రీ ప్రతాప్ స్వామి జీ ఆధ్వర్యంలో ఏకవీర సేవా ఫౌండేషన్ తరపున అమ్మవారైన తిరుపతి గంగమ్మ తల్లికు భక్తిశ్రద్ధలతో సంప్రదాయబద్ధంగా "సారె" సమర్పించబడింది. ఈ పవిత్ర సారెలో పట్టుచీరలు, పుష్పాలు, పసుపు కుంకుమలు, పవిత్ర దారాలు, పండ్లు తదితర మంగళ ద్రవ్యాలు సమర్పించి గంగమ్మ తల్లి



అనుగ్రహం కోరారు. గ్రామదేవతపై అపారమైన భక్తి, సంస్కృతి పరిరక్షణ భావంతో ఈ సేవా కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించబడింది. "అమ్మ తల్లి కటాక్షం ప్రజలపై ఎల్లప్పుడూ నిలిచి ఉండాలి...లోకక్షేమం, వర్షాభివృద్ధి, పంటల సస్యశ్యామలం, ప్రజల ఆయురారోగ్యాలు కలగాలి..." అనే సంకల్పంతో పూజ్యశ్రీ ప్రతాప్ స్వామి జీ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. తిరుపతి గంగమ్మ తల్లి జాతర ఆధ్యాత్మిక వైభవాన్ని ప్రతిబింబించే ఈ సారె సమర్పణ కార్యక్రమంలో భక్తులు, సేవా కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని గంగమ్మ తల్లి దివ్య ఆశీస్సులు పొందారు.

## తిరుపతిలో హ్యూమన్ రైట్ కౌన్సిల్ నూతన కార్యాలయం ప్రారంభం

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి



తిరుపతి నగరంలో హ్యూమన్ రైట్ కౌన్సిల్ నూతన కార్యాలయం ఘనంగా ప్రారంభించబడింది. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో సంస్థకు చెందిన కార్యకర్తలు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు మాట్లాడుతూ, సమాజంలో ప్రతి ఒక్కరి హక్కులను పరిరక్షించడం అత్యంత ముఖ్యమని తెలిపారు. ముఖ్యంగా బలహీన వర్గాల హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం సాధనలో హ్యూమన్ రైట్ కౌన్సిల్ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ప్రజల్లో హక్కులపై అవగాహన పెంపొందించడం, అన్యాయాలపై పోరాటం చేయడం సంస్థ ప్రధాన




లక్ష్యమని వెల్లడించారు. నూతన కార్యాలయం ద్వారా ప్రజలకు మరింత సులభంగా సేవలు అందించగలమని, బాధితులకు న్యాయం కల్పించే దిశగా కృషి చేస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యాలయం ప్రజలకు మార్గదర్శక కేంద్రంగా ఉండాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమం అనంతరం కార్యకర్తలు సంస్థ లక్ష్యాలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. ఈ కార్యక్రమంలో డా"అంబూరుసింధూజ, హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ స్టేట్ చైర్మన్. డా" ఎ.మల్లికార్జునరావు, సెక్రటరీ జనరల్. హెచ్‌ఆర్సీ సభ్యులు కోలాలక్ష్మీపతి, డా"పుష్పలత చౌదరి, డా"వంశీకృష్ణ, ఏ ఎన్ ఎస్ కార్తీక్, ఎ. సోనియా, పార్థసారథి, జి.మురళి, సుమంత్, డి.సుబ్రహ్మణ్యం, సుమన్, నాజిర్ బాషా, మునిరత్నం, వినోద్ కుమార్, నరేష్, రమేష్, బాబు, సుధాకర్, మనోజ్, కుమార్, ఇవి మురళి, మురళి, నందగోపాల్, చందన, మరియు తిరుపతి డిస్ట్రిక్ట్ చైర్మన్ సుబ్రహ్మణ్యం రెడ్డి, సెక్రటరీ నాసిర్ భాష పాల్గొన్నారు.

## స్వచ్ఛపథం కార్యక్రమం మండల పరిశుభ్రతకు సూచిక

ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు



వాకాడు మండలంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి బుధవారం నిర్వహించే "స్వచ్ఛ పథం" కార్యక్రమంలో భాగంగా రహదారులు పరిసరాలను శుభ్రపరచడం ప్రధాన అంశంగా బుధవారం నాడు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వాకాడు పంచాయతీలో, వాకాడు మెయిన్ బజార్ నుండి అశోక్ పిల్లర్ వరకు సుమారు 2 కిలోమీటర్ల మేర ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాకాడు మండలంలోని నెల్లిపూడి పంచాయతీ ప్రత్యేక అధికారి సి .శ్రీనివాసులు అలాగే నెల్లిపూడి పంచాయతీ కార్యదర్శి, స్థానిక రాజకీయ నాయకులు మరియు పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు. ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో స్వచ్ఛతపై చైతన్యం పెంపొందించడమే లక్ష్యంగా జరిగింది .

## రైతులకు సువర్ణావకాశం - 50% వరకు సబ్సిడీ, బి.ఎన్. కండ్రిగకు రూ.12.75 లక్షల కేటాయింపు

### వ్యవసాయ అధికారి కె. షణ్ముగం

ప్రజాభూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బి.ఎన్. కండ్రిగ మండలంలోని రైతులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో శుభవార్తను అందించింది. 2025--26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి సాగు పరికరాలపై రాయితీ పథకానికి దరఖాస్తులను ప్రారంభించారు. ట్రాక్టర్లు, పవర్ టిల్లర్లు, పిచికారీ యంత్రాలు వంటి వ్యవసాయ పరికరాల కొనుగోలుపై 40 శాతం నుండి 50 శాతం వరకు సబ్సిడీ అందించనున్నారు. ఈ పథకానికి రాష్ట్ర ప్రభుత్వం మొత్తం రూ. 112.50 కోట్లను కేటాయించి, 28 జిల్లాల్లో అమలు చేయనుంది. బి.ఎన్. కండ్రిగ మండలానికి రూ. 12,75,000 సబ్సిడీ కేటాయించినట్లు వ్యవసాయ అధికారి కె. షణ్ముగం తెలిపారు. దరఖాస్తు ప్రక్రియ మే 5వ తేదీ నుండి ప్రారంభమై, మే 19వ తేదీ వరకు కొనసాగుతుంది. ఈ పథకంలో ఎస్సీ, ఎస్టీ రైతులు, చిన్న, సన్నకారు రైతులు, మహిళా రైతులకు 50 శాతం సబ్సిడీ ఇవ్వగా, ఇతర రైతులకు 40 శాతం సబ్సిడీ వర్తిస్తుంది. ఈ సందర్భంగా మండలంలోని వ్యవసాయ అధికారులు రైతులకు సూచిస్తూ, అర్హత కలిగిన వారు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ వ్యవసాయాన్ని అభివృద్ధి చేసుకోవాలని కోరారు. అలాగే అవసరమైన పత్రాలతో సమీప వ్యవసాయ కార్యాలయాలను సంప్రదించి గడువులోపు దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు.



# టీటీడీ కీలక నిర్ణయాలు: ధూపదీప నైవేద్యాల పెంపు - అలిపిరిలో యాగశాల, 'అక్షర గోవిందం' ప్రారంభానికి సిద్ధం

ప్రజాభూమి ప్రతినిధి తిరుమల



తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తల మండలి సమావేశం బుధవారం తిరుమల అన్నమయ్య భవనంలో ఛైర్మన్ బి.ఆర్ నాయుడు అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సమావేశంలో భక్తుల సౌకర్యాలు, సనాతన ధర్మ ప్రచారం, విద్యా--వైద్య సేవల విస్తరణకు సంబంధించిన పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రాష్ట్రంలోని ఆలయాల్లో ధూప, దీప, నైవేద్యాలకు ప్రస్తుతం ఇస్తున్న రూ.5,000ను రూ.10,000కు పెంచాలని నిర్ణయించారు. అలాగే సనాతన ధర్మ ప్రచారం కోసం "అక్షర గోవిందం" కార్యక్రమాన్ని త్వరలో ప్రారంభించనున్నారు. తిరుపతిలో అలిపిరి వద్ద శ్రీనివాస దివ్యానుగ్రహ హోమం కోసం శాశ్వత యాగశాల నిర్మాణానికి ఆమోదం తెలిపారు. తిరుమలలో భక్తుల సౌకర్యాల దృష్ట్యా ఆళ్వార్ ట్యాంక్ అతిథి గృహం సర్కిల్ నుండి బాట గంగమ్మ సర్కిల్ వరకు ఉన్న సర్వదర్శనం క్యూలైన్లలో రూ.4.55 కోట్లతో అదనపు మరుగుదొడ్లు నిర్మించనున్నారు. తిరుమలలోని రోడ్లు, సర్కిళ్లకు ఆధ్యాత్మిక, పురాణ ప్రాశస్త్యం కలిగిన పేర్లు పెట్టాలని నిర్ణయించారు. టీటీడీ విద్యాసంస్థల అభివృద్ధికి అదనంగా రూ.43.40 కోట్లు మంజూరు చేసి, మొత్తం రూ.161.40 కోట్లు కేటాయించారు. నీటి వృథాను అరికట్టేందుకు గోగర్భం డ్యామ్ నుండి ఫిల్టర్ ప్లాంట్ వరకు రూ.6 కోట్లతో అదనపు పైపులైన్ ఏర్పాటు చేయనున్నారు. టీటీడీ అవసరాల కోసం రూ.44.20 కోట్లతో పట్టు వస్త్రాలు, దుప్పట్లు కొనుగోలు చేయాలని, అల్లూరి సీతారామరాజు జిల్లా వర్ధనపల్లి గ్రామంలో శివాలయ నిర్మాణానికి రూ.55 లక్షలు ఆర్థిక సహాయం అందించాలన్నారు. తమిళనాడులోని శెట్టిపాళ్యం గ్రామంలో టీటీడీకి రిజిస్టర్ చేసిన 19.43 ఎకరాల భూమిని విలీనం చేసుకోవడానికి ఆమోదం తెలిపారు. నవీ ముంబైలో నిర్మించిన శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో మహా సంప్రోక్షణకు అవసరమైన సిబ్బందిని కాంట్రాక్ట్/ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో నియమించేందుకు చర్యలు తీసుకోనున్నారు. ముంబైలో పద్మావతి అమ్మవారి ఆలయ నిర్మాణానికి ఖర్చును ఒక బోర్డు సభ్యుడు భరించేందుకు ముందుకు వచ్చినట్లు తెలిపారు. తిరుమలలో వరాహస్వామి విశ్రాంతి భవనం--1లో రూ.3.61 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. గుంటూరు జిల్లా అనంతవరంలో రూ.2.71 కోట్లతో రాజగోపురం నిర్మాణం, అమరావతిలో వెంకటపాలెంలో రూ.36.95 కోట్లతో మహా రాజగోపురం సహా పలు నిర్మాణాలకు ఆమోదం తెలిపారు. పాలనా సౌలభ్యం కోసం తిరుమలలో అన్ని కార్యాలయాలను ఒకేచోట కలిపే విధంగా నూతన పరిపాలనా భవనం నిర్మాణం చేపట్టనున్నారు. సత్యసాయి జిల్లా లేపాక్షిలో కొత్త కల్యాణ మండపం నిర్మాణానికి ఆమోదం తెలిపారు. టీటీడీ ఉద్యోగులకు హెల్త్ స్కీమ్‌లో భాగంగా రీఎంబర్స్‌మెంట్ పరిమితిని రూ.3 లక్షల నుండి రూ.5 లక్షలకు పెంచారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు శ్రీవారి దర్శనం, లడ్డూ కార్డులు జారీ చేయాలని నిర్ణయించారు. అలిపిరి టోల్ గేట్ వద్ద వాహన రద్దీ తగ్గించేందుకు రూ.4.25 కోట్లతో శాశ్వత షెల్టర్లు ఏర్పాటు చేయనున్నారు. శ్రవణం ప్రాజెక్టులో శిక్షణ పొందుతున్న వినికిడి లోపం గల 150 మంది పిల్లలకు ఉచితంగా వినికిడి యంత్రాలు అందించనున్నారు. ఈ సమావేశంలో ఈవో జె. శ్యామల రావు, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవో వీరబ్రహ్మం, సివిఎస్ఓ మురళీకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సర్వే నెంబర్ 30 లోనే పేదలకు అందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలి. సి,పి,ఐ డిమాండ్





ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

సర్వే నెంబర్ 30 లో ప్రభుత్వము ఇంటి స్థలాలు ఇవ్వకుండా ఉంటే పోరాటం తీవ్రతరం చేస్తాం, ప్రభుత్వ భూమిని కబ్జా చేసి అమ్ముకోవాలనుకుంటే కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పేదలందరూ ఇంటి స్థలాల్లో ఇండ్లు నిర్మించుకుంటామని. సిపిఐ జిల్లా కార్యదర్శి పి .మురళి . రేణిగుంట మండలం తూకివాకం పంచాయతీలోని సర్వే నెంబర్ 30 లో పేదలకు అందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలని, బుధవారంనుంచి కలెక్టర్ కార్యాలయం వద్ద పేదలందరూ నిరసన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి మురళి గారు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరములుగా ఈ సర్వే నెంబర్ 30 లో పేదలకు ఇంటి స్థలాలు కోసం పోరాటం చేశారు. ప్రభుత్వాలు మారుతున్న పేదలకు ఇంటి స్థలాలు మాత్రం ఇవ్వలేదు. ప్రజలందరూ పోరాడుతా ఉంటే పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వకుండా గత ప్రభుత్వం అక్రమంగా ఈ స్థలాన్ని అమ్ముకోవడం జరిగిందన్నారు. దీన్ని వ్యతిరేకిస్తూ జరిగిన పోరాటం ఫలితంగానే అక్రమంగా నిర్మించిన ఇండ్లను ప్రస్తుత ప్రభుత్వం తొలగించిందన్నారు. మన ముఖ్యమంత్రి కుమారుడు ప్రస్తుత మంత్రి నారాలోకేష్ గతంలో జరిగిన పాదయాత్రలో భాగంగా ఆ ప్రాంతాన్ని సందర్శించి పేదలకు అందరికీ ఇంటి స్థలాలు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఆ హామిని నిలబెట్టుకోవాలని శ్రీ కాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డినికూడా కోరడం జరిగిందన్నారు. అయినా ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన లేని దానివల్ల ప్రజలందరూ బుధవారం కలెక్టర్ ఆఫీస్ నందు నిరసన కార్యక్రమానికి పూనుకోవడం జరిగిందన్నారు. ప్రజలందరికీ ఇంటి స్థలాలు ఇచ్చే అంతవరకు ఈ పోరాటాన్ని అంచలంచలుగా ఉ ద్ధృతంచేసి,ముందుకు తీసుకెళ్తామని తెలిపారు .ఇప్పటికైనా ప్రభుత్వం పేదల పట్ల సానుకూలతతో సర్వే.నెం .30లో ఇంటి స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి సిపి రేణిగుంట మండల కార్యదర్శి వైయస్ మణి అధ్యక్షత వహించగా మహిళా సంఘం నాయకురాలు పూమణి, శారద, అజ్జమ్మ, గోవిందమ్మ, నాయకత్వం వహించగ, ఎస్ఎన్ పురం, గంగుంట, నేతాజీ కాలనీ ,అంబేద్కర్ కాలనీ మహిళలు పాల్గొన్నారు.

## రేణిగుంట గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన తరగతులుబిబిచైర్మన్ రెడ్డి వారి గురువారెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.



రేణిగుంట ప్రభుత్వ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన తరగతులను చిత్తూరు--తిరుపతి ఉమ్మడి జిల్లాల గ్రంథాలయ ఛైర్మన్ రెడ్డి వారి గురవారెడ్డి ప్రారంభించారు.యువతలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు ఈ సమ్మర్ సైన్స్ క్యాంపులను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ క్యాంపుల ద్వారా విద్యార్థులకు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పిస్తూ,వారి ప్రతిభను వెలికితీయడమే ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గురువారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా ప్రాయోగిక (ప్రాక్టికల్) పరిజ్ఞానం కూడా పొందాల్సిన అవసరం ఉందన్నారు. సైన్స్ క్యాంపుల ద్వారా ప్రయోగాలు, ప్రాజెక్టులు,డెమో కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో ఆసక్తి పెరుగుతుందని వివరించారు.ఈ క్యాంపుల్లో పాల్గొని విద్యార్థులు తమ అనుభవాలను పంచుకుంటూ,కొత్త విషయాలు నేర్చుకునే దిశగా ముందుకు వెళ్లాలని సూచించారు.తల్లిదండ్రులు కూడా ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్సహించాలని,తద్వారా భవిష్యత్తులో మంచి శాస్త్రవేత్తలు, ఇంజినీర్లు తయారవుతారని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ముందు తరాలను ఉదాహరణగా తీసుకుంటే, స్వతంత్ర సమరయోధులు, విజ్ఞానవంతులు, ప్రతిభావంతులు, గ్రంథాలయాల్లోనే పుస్తక పఠనం చేసి, దేశ ప్రగతికి అంకితమయ్యారని, ఈ కార్యక్రమం ద్వారా, గుర్తు చేశారు .ఈ కార్యక్రమంలో నాగరాణి (గ్రంథాలయ అధికారిని),పంచాయతీ సెక్రటరీ రమేష్,పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా, మాజీ పార్లమెంట్ ఉపాధ్యక్షుడు చెర్లోపల్లి సుబ్రహ్మణ్యంరెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ పుష్ప నా దన్,సింగిల్ విండో చైర్మన్ భాస్కర్ రెడ్డి, త్యాగరాజు (సీనియర్ జనసేన నాయకులు),సిపిఎం రమణ,కుప్పస్వామి,గంటా మురళి, ,టీడీపీ నాయకులు కన్నా రెడ్డి,విద్యాసాగర్, గ్రంథాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పిల్లలను ప్రభుత్వ బడులలో చేర్పించండి

### బడి పిలుస్తోంది కార్యక్రమంలో ఎంఈఓ టు ఉష

ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.

తల్లిదండ్రులు ప్రతి ఒకరు వారి పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని స్థానిక మండల విద్యాశాఖ అధికారి 2 ఉష కోరారు.బడి పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల పరిధిలోని మదనంబెడు గ్రామంలో ఆమె ఉపాధ్యాయులతో కలిసి ఇంటింటికి వెళ్లి విద్యా ఆవశ్యకతను వివరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ టు ఉష మాట్లాడుతూ పిల్లలను ప్రభుత్వ బడులలో చేర్పించడం, డ్రాప్ అవుట్సు అయిన పిల్లలను గుర్తించి బడిలో చేర్పించడం, నాణ్యమైన విద్య అందించడం వంటి లక్ష్యంతోనే బడి పిలుస్తోంది కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్టు గుర్తు చేశారు. ముఖ్యంగా ఈ కార్యక్రమంలో పిల్లలను గుర్తించి ప్రభుత్వ బడుల్లో చేర్పించడం వల్ల ఎన్రోల్మెంట్ శాతం పెరుగుతుందన్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే 26 మంది పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించడం జరిగిందన్నారు.తదనంతరం పిల్లలను ప్రైవేటు పాఠశాలకు పంపుతున్న తల్లిదండ్రులతో విద్యాశాఖ అధికారులు సమావేశం నిర్వహించి ప్రభుత్వ బరుడలో పిల్లలకు కల్పిస్తున్న సౌకర్యాలను వివరించడంతోపాటు దీనిపై అవగాహన కల్పించడం జరిగింది.ఈ నేపథ్యంలో బడి పిలుస్తోంది కార్యక్రమం పై ప్రతి ఇంటికి వెళ్లి పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కనిపిస్తున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నింద్ర విక్రమ్,ఖాదర్ వేడు,పాఠశాల ఉపాధ్యాయులు లోకేష్,సిఆర్ఎంటి రామారావు తదితరులు పాల్గొన్నారు.



## రాస్ సంస్థ మునిరత్నం సేవలు మరువలేనివి

ప్రజా భూమి ప్రతినిధి పాపానాయుడు పేట.



రాష్ట్రీయ సేవా సమితి (రాస్) ఆధ్వర్యంలో నేడు రాస్ కార్యాలయం నందు ఉచిత మెగా వైద్య శిబిరము మరియు క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరిగినది. రాస్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి స్వర్గీయ పద్మశ్రీ డాక్టర్ గుత్తా మునిరత్నం.



5వ వర్ధంతిని పురస్కరించుకొని నేడు వినూత్నమైన సేవా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించడం జరిగినది. వినికిడి సమస్య ఉన్నవారికి వినికిడి యంత్రాలు, చేతి కర్రలు, దుప్పట్లు, వితంతువులకు టైలరింగ్ మిషన్లు మరియు పారిశుధ్యం పై సాంకేతిక ధ్రువీకరణ పత్రాలు అందించడం అయినది. అలాగే స్విమ్స్ ఆసుపత్రి వారి సహకారంతో క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు, డిఎన్ఆర్ ఆసుపత్రి వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరము జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన స్థానిక కరకంబాడి గ్రామ పెద్దలు బుజ్జి నాయుడు.ముఖ్య అతిథిగా విచ్చేసినారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మునిరత్నం.సేవలు మరువలేము ఆయన తన జీవితం మొత్తం సమాజ సేవకే అంకితమిచ్చినారు నిస్వార్థమైన ఆయన సేవలు వేలాది కుటుంబాలకు ప్రత్యక్షంగా పరోక్షంగా ఆయన చేసిన సహాయము మరువలేము, ఆయన ప్రస్తుతం లేకున్నా వారి ఆశయాలు నిర్వాహకులు కొనసాగించడం గొప్పదని ప్రశంసించినారు. తదుపరి వైద్య శిబిరంలో సుమారు 160 మంది కి వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించినారు. ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా 85 మంది మహిళలు క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చూసుకున్నారు ఈ కార్యక్రమంలో స్విమ్స్ వైద్యులు ప్రొఫెసర్ అంజు, కమ్యూనిటీ మెడిసిన్ విభాగము, డిఎన్ఆర్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ జెన్నీఫర్, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు డాక్టర్ పుష్పలత, రాస్ కెవికె డైరెక్టర్ డా. శ్రీనివాసులు, రాస్ చైల్డ్ ఫండ్ మేనేజర్ రమేష్ రెడ్డి, రాస్ అధికారులు రవి, రాస్ ట్రస్టీ సభ్యులు పాల్గొన్నారు. ఎస్ వి ఇంజనీరింగ్ కళాశాల నందు రాస్ మునిరత్నం.5వ వర్ధంతిని పురస్కరించుకొని స్వచ్ఛంద రక్తదాన శిబిరము నిర్వహించడం జరిగింది. ప్రతి సంవత్సరం రాస్ మునిరత్నం.జయంతి మరియు వర్ధంతిని పురస్కరించుకొని ఎస్ వి ఆర్ ఆర్ జి జి హెచ్ బ్లడ్ బ్యాంకు ద్వారా స్వచ్ఛంద రక్తదానం అందిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విజయ గుంటూరు తెలియజేసినారు. 87 మంది విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదానం అందించారు. నిరుపేదలకు అత్యవసర సమయంలో ఉచితంగా రక్తం అందించడం జరుగుతుందని కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి చంద్రయ్య. తెలిపినారు. ఈ కార్యక్రమంలో రాస్ అధికారులు శైలజ, భారతి, నాగేంద్ర, తేజ మరియు రుయా ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీకాళహస్తి చాంబర్ ఆఫ్ కామర్స్ నూతన కార్యవర్గ ఎన్నిక ప్రమాణస్వీకారం

ప్రజా భూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తి పట్టణంలో సరస్వతి ఆడిటోరియం లో శ్రీకాళహస్తి చాంబర్ ఆఫ్ కామర్స్ సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఈ సమావేశానికి 300 మంది స్థానిక వ్యాపారస్తులందరూ విచ్చేయడం జరిగినది. తిరుపతి జిల్లా అధ్యక్షులు శ్రీ కేవీ చౌదరి తిరుపతి నగరం చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యుల నవంక్షంలో నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం జరిగినది. స్థానిక ఎమ్మెల్యే వారి సందేశం పంపించడం జరిగినది. అధ్యక్షులుగా ముచ్చెల్లి సురేంద్రబాబు కార్యవర్గ సభ్యులందరూ ప్రమాణస్వీకారం చేశారు. స్థానిక వ్యాపారస్తులందరూ ఒక గొడుగు కిందకు వచ్చి ఈ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ను ఏర్పాటు చేశారు మరియు ఈ కార్యక్రమమును విజయవంతం చేశారు. స్థానిక మల్లికార్జున ఆడిటర్ ఎన్నో అమూల్యమైన సలహాలను సభాముఖంగా తెలియజేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీకాళహస్తి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ కొట్టే సాయి సమావేశమును ఉద్దేశించి తమ విలువైన సందేశాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగా ఎన్నుకున్న సభ్యులు తదితరులు పాల్గొన్నారు



## రైతులకు సువర్ణావకాశం -- 50% వరకు సబ్సిడీ, ఆర్ సి పురం కు రూ.5.8 లక్షల కేటాయింపు

### వ్యవసాయ అధికారి మమత



ప్రజాభూమి ప్రతినిధి రామచంద్రపురం

తిరుపతి జిల్లా రామచంద్రాపురం మండలంలోని రైతులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో శుభవార్తను అందించింది. 2025--26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి సాగు పరికరాలపై రాయితీ పథకానికి దరఖాస్తులను ప్రారంభించారు. ట్రాక్టర్లు, పవర్ టిల్లర్లు, పిచికారీ యంత్రాలు వంటి వ్యవసాయ పరికరాల కొనుగోలుపై 40 శాతం నుండి 50 శాతం వరకు సబ్సిడీ అందించనున్నారు. ఈ పథకానికి రాష్ట్ర ప్రభుత్వం మొత్తం రూ.112.50 కోట్లను కేటాయించి, 28 జిల్లాల్లో అమలు చేయనుంది. రామచంద్రాపురం మండలానికి రూ.5.8 లక్షలు సబ్సిడీ కేటాయించినట్లు వ్యవసాయ అధికారి శ్రీమతి మమత తెలిపారు. దరఖాస్తు ప్రక్రియ మే 5వ తేదీ నుండి ప్రారంభమై, మే 19వ తేదీ వరకు కొనసాగుతుంది. ఈ పథకంలో ఎస్సీ, ఎస్టీ రైతులు, చిన్న మరియు సన్నకారు రైతులు, మహిళా రైతులకు 50 శాతం సబ్సిడీ ఇవ్వగా, ఇతర రైతులకు 40 శాతం సబ్సిడీ వర్తిస్తుంది. ఈ సందర్భంగా మండలంలోని వ్యవసాయ అధికారులు రైతులకు సూచిస్తూ, అర్హత కలిగిన వారు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ వ్యవసాయాన్ని అభివృద్ధి చేసుకోవాలని కోరారు. అలాగే అవసరమైన పత్రాలతో సమీప వ్యవసాయ కార్యాలయాలను సంప్రదించి గడువులోపు దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు. అదేవిధంగా ఈ సైట్ ద్వారా రైతులు నేరుగా దరఖాస్తు చేసుకోవచ్చని తెలియజేశారు

## ప్రజా నాయకునికి ఆత్మీయ నివాళి

### -డా.యం.ఉమేష్ రావు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి

ప్రజా భూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయ చరిత్రలో తనకంటూ ఒక ప్రత్యేకమైన స్థానం సంపాదించుకున్న ప్రజా నాయకుడు గోపాలన్నకు ఆత్మీయ నివాళులు అర్పించడం మనందరి బాధ్యతగా భావించాలని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి మరియు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి చంద్రబాబు నాయుడు కి చేదోడు వాదోడుగా ఉంటూ, నిఖార్సైన అభివృద్ధి సాధకుడిగా కీర్తి గడించిన స్వర్గీయ బొజ్జల గోపాలకృష్ణారెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని, వారిని స్మరించుకుంటూ శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన వారి చిత్రపటానికి నివాళులు అర్పించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిధిలో ఉన్న యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని స్వర్గీయ గోపాలకృష్ణా రెడ్డి తన పాలనాకాలంలో తీసుకున్న నిర్ణయాల ఫలితంగా ఈరోజు నియోజకవర్గ పరిధిలో ఉన్నత విద్యాసంస్థలు మరియు అనేక చిన్న చితకా పరిశ్రమలు ఏర్పాటైన విషయాన్ని గుర్తు చేశారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిశ్రమల మ్యాప్‌లో శ్రీకాళహస్తి నియోజకవర్గం కీలక స్థానాన్ని సంపాదిస్తోంది అంటే, అది ఆనాడు గోపాలకృష్ణా రెడ్డి వేసిన పునాదే కారణమని కొనియాడారు. శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని ఇతర ప్రాంతాలతో అనుసంధానం చేయాలన్న ఆలోచనతో గోపాలకృష్ణా రెడ్డి జాతీయ మరియు రాష్ట్ర రహదారుల నిర్మాణానికి అవసరమైన అన్ని చర్యలు చేపట్టి, అభివృద్ధి చేసిన నిజమైన దార్శనికుడు గోపాలన్న అని కొనియాడారు. ప్రముఖ శైవ క్షేత్రంగా ప్రసిద్ధి చెందిన శ్రీకాళహస్తికి విచ్చేసే భక్తులకు అవసరమైన సౌకర్యాల కల్పనకు సంబంధించి బృహత్ ప్రణాళికను రూపొందించిన గొప్ప దార్శనికత గోపాలకృష్ణా రెడ్డి సొంతం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు, తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, తంగేళ్ళ పాలెం పిఏసియస్ ఛైర్మన్ బీమాల భాస్కర్ ముదిరాజ్, శ్రీకాళహస్తి మండల అధ్యక్షుడు కృష్ణా యాదవ్, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, శ్రీకాళహస్తి పట్టణ సహకార బ్యాంకు మాజీ ఛైర్మన్ డి.వి.నారాయణ, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, తొట్టంబేడు మండల ప్రధాన కార్యదర్శి చిల్లకూరు మణి, తిరుపతి పార్లమెంటు నాయకులు చాంద్ బాషా, మురళీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ తీర్థ వెంకయ్య స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,



డక్కిలి మండలం దగ్గవోలు గ్రామంలో వెలసి ఉన్న భగవాన్ శ్రీ తీర్థ వెంకయ్య స్వామి విగ్రహ ప్రతిష్టాప మహోత్సవ కార్యక్రమం బుధవారం వైభవంగా నిర్వహించారు. ఈనెల రెండవ తేదీ నుండి వైభవంగా పూజాధి కార్యక్రమాలు ప్రారంభమైనాయి. రెండవ తేదీ అంకురార్పణ అగ్నిప్రతిష్ట జలాధివాసం తీర్థప్రసాదాలు నిర్వహించారు. మూడున మహన్యాస పూర్వక ఏకాదశ ద్వారా రుద్రాభిషేకము విష్ణు సహస్రనామ పారాయణం తదితరాలు నిర్వహించారు. నాలుగున యంత్రాలకు అభిషేకం ఆవాహిక హోమములు గ్రామోత్సవం నిర్వహించారు. ఐదున మృత్యుంజయ శాంతి పౌష్టిక హోమాలు పుష్పాదివాసం నిర్వహించారు. ఉదయం 7:12 గంటలకు మేష లగ్న పుష్కరాంశమందు యంత్ర ప్రతిష్ట అనంతరం విగ్రహ ప్రతిష్ట ప్రాణ ప్రతిష్ట బలిహరణ పూర్ణాహుతి కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు .భగవాన్ తీర్థ వెంకయ్య స్వామి ఆశ్రమ నిర్వాహకులు రమణానంద స్వామి ఆధ్వర్యంలో ఈ వేడుకలను గ్రామస్తుల సహాయ సహకారాలతో వైభవంగా నిర్వహించారు. ప్రతిరోజు భజనలు వేద పారాయణం తదితరాలు వేద పండితులు నిర్వహించారు. వెంకయ్య స్వామి విగ్రహ ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమాలు గాలి పాలెం చిన్న వెంకయ్య స్వామి ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించారు. భక్తులు విశేష సంఖ్యలో ఈ వేడుకల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## తుమ్మలగుంట గంగమ్మ జాతరలో చెవిరెడ్డి కుటుంబం

### గ్రామంలోకి గంగమ్మను తీసుకు వచ్చిన చెవిరెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి రూరల్



రాష్ట్ర ప్రభుత్వ మాజీ విప్, రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుటుంబ సభ్యులు జాతరలో పాలు పంచుకున్నారు. తిరుపతి రూరల్ మండలం, తుమ్మల గుంట గ్రామంలో బుధవారం నిర్వహించిన గంగమ్మ జాతర నిర్వహణలో భాగస్వాములై నడిపించారు. ఊరి పొలిమేర్ల నుంచి గ్రామంలోకి గంగమ్మ ను తీసుకు వచ్చే ఘట్టంలో చెవిరెడ్డితో పాటు ఆయన ఇద్దరు కుమారులు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిలు పాల్గొని భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. అనంతరం అమ్మవారి ఆలయం ముందు సంప్రదాయ బద్ధంగా పూజాది కాలను పూర్తి చేయగా మహిళలు పొంగళ్ళు పెట్టి నైవేద్యంగా సమర్పించారు. ఈ క్రమంలో గ్రామ పెద్దలు, జాతర నిర్వహణ కమిటీ సభ్యులు ఉన్నారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 10

గురువారం 07 మే 2026

# 17న విజయవాడలో బీసీల మేధో మదన్ సదస్సు

## -: ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర్రావు

ప్రజాభూమి ప్రతినిధి, తిరుపతి

బీసీల ప్రధాన డిమాండ్ల సాధన లక్ష్యంగా మే 17వ తేదీ ఆదివారం విజయవాడ బెంజి సర్కిల్ వద్దనున్న లారీ ఓనర్స్ అసోసియేషన్ హాల్లో ఉదయం 10 గంటలనుండి సాయంత్రం ఐదు గంటల వరకు బిసి సంక్షేమ సంఘం నాయకులు వివిధ బీసీ కుల సంఘ నాయకులు ఉద్యోగులు మేధావులతో మేదో మదన సదస్సు జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర్రావు అన్నారు బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు అదేవిధంగా బీసీల మీద మసన సదస్సులు జాతి జనగణగలో బీసీల కుల గణన సక్రమ నిర్వహణపై అందరి సూచనలు సలహాలు స్వీకరిస్తామన్నారు కేంద్రం ఇటీవల పార్లమెంటులో ప్రవేశపెట్టిన నియోజకవర్గాల పునర్విభజన.. మహిళ రిజర్వేషన్ చట్టాలు చేయడానికి చేసిన రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడంతో ఏర్పడిన ప్రతిష్టంబను పై బీసీ నేతలు సుదీర్ఘంగా చర్చిస్తామని తెలిపారు ఎస్సీ ఎస్టీ బీసీ రిజర్వేషన్లన్నీ కలిపి మొత్తం రిజర్వేషన్లు 50% మించ కూడదన్న సుప్రీంకోర్టు ఆర్డర్ను అధికమించే అంశాల పైన చర్చిస్తామన్నారు బిసి ఉద్యోగులకు సంబంధించి బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ ప్రమోషన్లలో రిజర్వేషన్లు క్రిమిలేయర్ ఎత్తివేత ఏసీబీ విజిలెన్స్ కేసుల సత్వర పరిష్కారం ఎస్సీ ఎస్టీలకు కేటాయిస్తున్న అన్ని పారిశ్రామిక రాయితీలు బిసి పరశు రామికవేత్తలకు వర్తింపజేయడం వంటి ఇన్ని సమస్యలపై సదస్సులో చర్చిస్తామని తెలిపారు ఇటీవల పలు రాష్ట్రాల్లో పాలక పక్షాలు ఇచ్చిన ఎన్నికల వాగ్దానాలు మేరకు స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లు అమలు జరుకుటకు ఉన్న అడ్డంకుల పైన ఏ విధంగా ముందుకెళ్లాలు జనాభా మేరకు బీసీలకు రిజర్వేషన్లు ఏ విధంగా సాధించుకోవచ్చునున్న విషయాలపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చిస్తామన్నారు దేశంలోని తొలిసారిగా బీసీ రక్షణ చట్టం మరియు 50 ఏళ్లకే సామాజిక పోల్చిన వంటి రాష్ట్ర ఎస్.పి.ఏ సర్కార్ ఎన్నికల వాగ్దానాలను త్వరితన అమలు జపించుకొనుటకు చేయాల్సిన ప్రయత్నాలపై కూడా సదస్సు చర్చిస్తుందన్నారు మరో రాష్ట్ర ఎన్నికల వాగ్దానం అయిన నామినేట్ పదవులు నామినేషన్ వర్కర్స్ లలో 50 శాతం రిజర్వేషన్లు బీసీలకు ఏమేరకు అమలు అయ్యాయో కూడా ఈ సదస్సులో ఆరా తీస్తున్నట్లు తెలిపారు రెండు సంవత్సరాల రాష్ట్ర ఎన్ డి ఏ కోటను



సర్కారు పాలనలో బీసీల సాధికారతకు ఏ మేరకు దోహత పడిందో చర్చిస్తున్నట్లు తెలిపారు బీసీల సమగ్ర అభివృద్ధి సక్రమంగా జరిగేందుకు బీసీ వార్క నాయకులు కార్యకర్తలు ఎటువంటి పాత్ర నిర్వహించాలి అందులో పాలక ప్రతిపక్షాల పాత్ర ఇప్పటివరకు ఎలా ఉంది భవిష్యత్తులో ఎలా ఉండాలని కోరుకుంటున్నామని అంశాలపై కూడా నాయకులు హృదయపూర్వక చర్చిస్తున్నట్లు తెలిపారు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగ మల్లేశ్వరరావు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర బీసీ ఉద్యమ నిర్మాణ విస్తృతుల కోసం రాష్ట్ర సంఘ నాయకులు ,బిసి కులాల నాయకులు, కార్యకర్తలతో పాటు ఉద్యోగులు, మేధావుల కృషి ఏవిధంగా ఉండాలో కూడా ఈ సదస్సులో తెలపడం జరుగుతుందనీ అన్నారు ఈ సదస్సు చర్చించి తీసుకున్న నిర్ణయాలు అమలు కోసం గైకొనాల్సిన చర్యలు రూపొందించాల్సిన ఉద్యమ కార్యాచరణలను ప్రకటిస్తామని తెలిపారు ఇంత ప్రాధాన్యత గల ఈ సదస్సుకు తిరుపతి జిల్లా నుండి పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు హాజరై జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా అధ్యక్షుడు కంభం లోకయ్య, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి జ్యోతి, అధికార తెలుగు భాష సంఘం మాజీ సభ్యులు డాక్టర్ డి మస్తానమ్మ డాక్టర్ డి మస్తానమ్మ, జిల్లా ఐటీ విభాగం రామచంద్రాపురం మండలం అధ్యక్షులు శివ కోటి యాదవ్ , బి సి నాయకులు ప్రశాంత్ గౌడ్ , పొట్టేలు గిరి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరు మహానాడు సభను జయప్రదం చేయండి

**ఏర్పేడు మండలం టిడిపి పార్టీ ప్రెసిడెంట్ పేరం నాగరాజు నాయుడు.**

ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.



నెల్లూరు మహానాడుకు ఏర్పేడు మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు తరలిరండి: ఏర్పేడు మండల అధ్యక్షులు పేరం నాగరాజు నాయుడు తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మక మహానాడు వేడుకలకు నెల్లూరు జిల్లా సిద్ధమైంది. ఈనెల 27,28,29 తేదీల్లో కొడవలూరు మండలం కిసాన్ సెజ్ ప్రాణగణంలో జరిగే ఈ పసుపు పండుగకు అందరూ తరలి రావాలని ఏర్పేడు మండల అధ్యక్షులు పేరం నాగరాజు నాయుడు సాగర ఆహ్వానం పలికారు. పార్టీ 44 ఏళ్ల చరిత్రలో తొలిసారి నెల్లూరులో జరగడం గర్వకారణమని, ఈ చారిత్రాత్మక సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# తడ--శ్రీకాళహస్తి

**-ప్రధాన రహదారి అభివృద్ధికి విజ్ఞప్తి --మంత్రి లోకేష్‌కు వినతి పత్రం**

**-మాజీ గ్రంథాలయ శాఖ చైర్మన్ తుమ్మల కన్నయ్య నాయుడు**

ప్రజా భూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రిగ



తిరుపతి జిల్లా పరిధిలో రహదారి మరియు పర్యాటక అభివృద్ధి పనులకు ఊతమిచ్చే చర్యలు కొనసాగుతున్నాయితడ నుంచి శ్రీకాళహస్తి వరకు రహదారిని అభివృద్ధి చేయడం, సూళ్లూరుపేట రహదారి నిర్మాణం, ఉబ్బలమడుగు పర్యాటక ప్రాజెక్ట్ అభివృద్ధి, గ్రామ అనుసంధాన రహదారుల మెరుగుదల వంటి అంశాలు ప్రాధాన్యం పొందుతున్నాయి. ఈ నేపథ్యంలో బుధవారం శ్రీ సిటీలో ఓ దిగ్గజ పరిశ్రమ క్యారియర్ ఏసీ సంస్థ నిర్మాణానికి ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ భూమిపూజ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా బి. ఎన్ కండ్రిగ మండలానికి చెందిన మాజీ గ్రంథాలయ శాఖ చైర్మన్ తుమ్మల కన్నయ్య నాయుడు, ఐటి మంత్రి నారా లోకేష్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. వినతి పత్రంలో సూళ్లూరుపేట రహదారి, ఉబ్బలమడుగు పర్యాటక ప్రాంతానికి వెళ్లే మార్గాలు, పల్లెలను అనుసంధానించే గ్రామ రహదారులను అభివృద్ధి చేసి, శ్రీకాళహస్తి వరకు ప్రధాన రహదారిగా విస్తరించాలని కోరారు. ఈ మార్గాలు అభివృద్ధి చెందితే రవాణా సౌకర్యాలు మెరుగుపడి, పర్యాటక రంగం విస్తరించి, స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని వివరించారు. మంత్రి వినతి పత్రాన్ని స్వీకరించి సమస్యను పరిశీలిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. స్థానిక ప్రజలు కూడా ఈ అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నారు.

# గోపాలకృష్ణారెడ్డి సేవలు మరువలేనివి

## - భాస్కర్ ముదిరాజ్, చిల్లకూరు మణి

ప్రజా భూమి ప్రతినిధి: తొట్టంబేడు



బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సేవలు మరవలేనివని భాస్కర్ ముదిరాజ్, చిలుకూరు మణి అన్నారు. గోపాలకృష్ణారెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ శ్రేణులు తంగేళ్లపాలెం సింగిల్ విండో సహకార బ్యాంకు చైర్మన్ భాస్కర్ ముదిరాజ్,మండల ప్రధాన కార్యదర్శి చిల్లకూరు మణి ఆధ్వర్యంలో బుధవారం తొట్టంబేడు గ్రామంలో ఘనంగా నిర్వహించారు.మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి చిత్ర పటానికి పూల మాలలు వేసి,కొబ్బరికాయలు కొట్టి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ బొజ్జల గోపాలకృష్ణారెడ్డి ఎమ్మెల్యేగా,మంత్రిగా శ్రీకాళహస్తి నియోజకవర్గానికి అభివృద్ధి పథంలో నడిపారని ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.ఆయన చూపిన మార్గంలో పని చేస్తామని నాయకులు ప్రతిజ్ఞ చేశారు.ఆయన కుమారుడు శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి కూడా అదే బాటలో పయనిస్తూ క్రమశిక్షణతో కూడిన పరిపాలన అందిస్తున్నారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో భీమల వెంకటేశ్వర్లు,చందు,భార్గవ్ కుమార్,వెంటేశ్వర్లు,ముని ప్రసాద్, కృష్ణమూర్తి, నాగరాజు, వెంకటయ్య, భూపాల్, సుబ్రమహ్మణ్యం, బాబు, రమేష్, దామోదరం, కృష్ణమూర్తి, వీరరాఘవులు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గంగమ్మ జాతరకు విస్తృత ఏర్పాట్లు -- భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి: మన్నూరు సుగుణమ్మ

ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి



తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ జాతర సందర్భంగా చేపట్టిన ఏర్పాట్లను తిరుపతి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యూటీఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ మన్నూరు సుగుణమ్మ పరిశీలించారు. జాతరకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరవుతున్న నేపథ్యంలో, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని విధాలుగా సమగ్ర ఏర్పాట్లు చేయాలని ఆమె అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా ఆలయ పరిసరాల్లో శుభ్రత, తాగునీరు, విద్యుత్, భద్రత, పార్కింగ్ తదితర సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించడంతో పాటు జాతర వైభవానికి తగిన విధంగా ఏర్పాట్లు ఉండాలని పేర్కొన్నారు.తరువాత ఆలయానికి వెళ్లిన మన్నూరు సుగుణమ్మకు ఆలయ కార్యనిర్వాహకులు స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో తాతయ్యగుంట గంగమ్మ దేవస్థానం బోర్డు అధ్యక్షుడు నైనార్ మహేష్ యాదవ్, కార్యవర్గ సభ్యులు, ఆలయ కార్యనిర్వాహక అధికారి జయ కుమార్, మునిశేఖర్ రాయల్ తదితరులు పాల్గొన్నారు.

# టీటీడీ ఎస్వీ ప్రాణదానం ట్రస్ట్‌కు రూ.2.50 కోట్లు విరాళం

ప్రజాభూమి ప్రతినిధి తిరుమల

టీటీడీ ఎస్వీ ప్రాణదానం ట్రస్ట్‌కు పశ్చిమ బెంగాల్ రాష్ట్రం కోల్‌కత్తాకు చెందిన హిమాద్రి ఫౌండేషన్ నుండి రూ. 2.50 కోట్లు విరాళంగా అందాయి. బుధవారం తిరుమలలోని టీటీడీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో ఆ సంస్థ ట్రస్టీ శ్రీ అనురాగ్ చౌదరి, టీటీడీ ఛైర్మన్ శ్రీ బి.ఆర్. నాయుడుకు విరాళం డీడీని సమర్పించారు.ఈ సందర్భంగా దాత అనురాగ్ చౌదరి కుటుంబ సభ్యుల దాతృత్వాన్ని టీటీడీ ఛైర్మన్ అభినందించారు. పేద రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ఈ నిధులు ఎంతో ఉపయుక్తమవుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు పనబాక లక్ష్మి, శ్రీ సదాశివరావు,జంగా కృష్ణమూర్తి, శాప్ చైర్మన్ రవినాయుడు తదితరులు పాల్గొన్నారు.



# నిమ్మకాయలవీధిలో వైభవంగా గంగ జాతర ప్రారంభం!

ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి



కలియుగ ప్రత్యక్ష దైవమైన తిరుమల శ్రీవారి సోదరిగా, తిరుపతి నగర ప్రజల గ్రామదేవతగా,పిలిస్తే పలికే తల్లిగా నిత్యం పూజలు అందుకుంటున్న శ్రీ తాతయ్యగుంట గంగమ్మ జాతర మంగళవారం చాటింపుతో ప్రారంభం కావడంతో బుధవారం నిమ్మకాయలవీధిలో భక్తులకు అంబిలి పంపిణీ కార్యక్రమాన్ని ఎన్డీఏ కూటమి నేతలు నవీన్ కుమార్ రెడ్డి భువన్ కుమార్ రెడ్డి ల చేతుల మీదుగా భక్తులకు వితరణ చేశారు. ఈ సందర్భంగా నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ తాతయ్య గుంట గంగమ్మ జాతరను పురస్కరించుకొని గత 25 సంవత్సరాలుగా నిమ్మకాయలవీధిలో మనస్వామి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతున్నదని ఈ సంవత్సరం మునస్వామి ఆకాల మరణంతో వారి సోదరి లలిత,నాగేశ్వరరావు, షణ్ముగం,నాగార్జున,దేవి,లక్ష్మి లతోపాటు నిమ్మకాయలవీధి, తీర్థకట్టవీధిలోని వ్యాపారస్తుల సహకారంతో ఏడు రోజులపాటు ప్రతిరోజు ఒక పూట గంగమ్మ తల్లికి నైవేద్యం పెట్టి భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు జరుగుతాయని తెలియజేశారు.తాతయ్యగుంట గంగమ్మ తల్లి అనుగ్రహంతో తిరుపతి నగర ప్రజలతో పాటు అన్ని ప్రాంతాల ప్రజలు సుభిక్షంగా ఉండాలని, సకాలంలో వర్షాలు పడాలని, ఎటువంటి అంటువ్యాధులు, విష జ్వరాలు నగరంలో ప్రబలకుండా ప్రజలంతా సుఖసంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలని గంగమ్మ తల్లికి నైవేద్యం పెట్టి హారతి ఇచ్చి ఘనంగా పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక వ్యాపారస్తులు నాగరాజు,శీను, అరవింద్,గుర్రప్ప,శివ, రూపేష్ తదితరులు పాల్గొన్నారు

# యువతకు ఉపాధి, ప్రజలకు సౌకర్యం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం...

- **సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం**
- **20 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే**
- **రూ.1.80 కోట్లతో సీకే పూడి కాజ్వే నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ**

ప్రజాభూమి ప్రతినిధి కేవీబీపురం



నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి మార్గాలను సుగమం చేస్తూ, మరోవైపు మౌలిక వసతుల కల్పనలో భాగంగా రూ. 1.80 కోట్లతో సీకే పూడి కాజ్వే నిర్మాణానికి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం శంకుస్థాపన చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కేవీబీ పురం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు అపూర్వ స్పందన లభించింది. 12కు పైగా బహుళ జాతీయ కంపెనీలు పాల్గొని, 700కు పైగా ఉద్యోగాల కోసం ఇంటర్వ్యూలు నిర్వహించాయి. ఈ సందర్భంగా అర్హులైన 20 మంది అభ్యర్థులకు ఎమ్మెల్యే ఆదిమూలం తమ చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చదువుకున్న యువత ఖాళీగా ఉండకూడదనే ఉద్దేశంతోనే ఈ జాబ్ మేళాను ఏర్పాటు చేసామన్నారు, శ్రీ సిటీ, తిరుపతి, చెన్నై ప్రాంతాలకు చెందిన దిగ్గజ కంపెనీలను ఇక్కడికి రప్పించాం. స్థానికంగానే ఉపాధి కల్పించి యువతను ఆర్థికంగా నిలబెట్టడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం అని పేర్కొన్నారు. పదో తరగతి నుంచి పీజీ వరకు చదివిన వారందరికీ అవకాశాలు కల్పించడం సంతోషకరమని ఆయన అన్నారు. ఉపాధి కల్పనతో పాటు, ప్రజల రవాణా ఇబ్బందులను తొలగించేందుకు ఎమ్మెల్యే ఆదిమూలం సీకే పూడి వద్ద రూ. 1.80 కోట్లతో నిర్మించనున్న నూతన కాజ్వే నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. ఈ నిర్మాణం పూర్తయితే వర్షాకాలంలో స్థానిక రైతులకు, ప్రయాణికులకు ఎదురయ్యే ఇబ్బందులు తొలగిపోతాయని, రాకపోకలు సుగమం అవుతాయని ఆయన వివరించారు. చెన్నయ్య చిత్రపటానికి ఎమ్మెల్యే శ్రద్ధాంజలి కేవిబి పురం మండలం కలత్తూరు లో పది రోజుల క్రితం మరణించిన చెన్నయ్య చిత్రపటానికి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం శ్రద్ధాంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఆర్.లోకనాథం, నారాయణవనం ఎంపీడీవో శ్రీమతి అరుణ, జడ్పీటీసీ సభ్యులు కోనేటి సుమన్ కుమార్, డిప్యూటీ ఎంపీడీవో రవికుమార్, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ ఏ. గణేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, నిరుద్యోగ యువతీ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అనంతగుర్రప్పగారిపల్లి

## గంగజాతరకు హాజరైన ఎమ్మెల్యే పులివర్తి నాని..!

ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:



చంద్రగిరి మండలం లోని కొట్టాల పంచాయతీ అనంత గుర్రప్ప గారి పల్లిలో గంగ జాతర సందర్భంగా నాయకులు గ్రామ పెద్దలు ప్రత్యేక ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా పాల్గొని సారే



సమర్పించారు. జాతరకు విచ్చేసిన ఎమ్మెల్యేకి డప్పులు, వాయిద్యాల మోతతో ఘనస్వాగతం పలికిన నాయకులు , గ్రామ పెద్దలు. అనంతరం గ్రామదేవత గంగమ్మ తల్లికి సారెను సమర్పించి... జాతర మొక్కులు చెల్లించుకున్న ఎమ్మెల్యే పులివర్తి నాని. స్థానిక నాయకులతో కలిసి గంగమ్మతల్లి వద్ద ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. జాతరలో పాల్గొన్న భక్తులను, ప్రజలను ఎమ్మెల్యే పులివర్తి నానిపేరుపేరునా ఆప్యాయంగా పలకరించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

# 17న మేదో మథనం విజయవంతం చేద్దాం

ప్రజా భూమి ప్రతినిధి రామచంద్రపురం

ఈనెల 17వ తేదీ విజయవాడలో జరిగే రాష్ట్ర బిసి మేధో మథనం సదస్సు విజయవంతం చేద్దామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ అధ్యక్షులు కేశవ శంకర్రావు అన్నారు. బుధవారం రామచంద్రాపురం



మండలం కే కే వి పురంలో చంద్రగిరి నియోజకవర్గ కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు. బీసీ ఉద్యోగులకు సంబంధించి బ్యాగ్ లాక్ పోస్టుల భర్తీ, ప్రమోషన్లలో రిజర్వేషన్లు, క్రిమిలేయర్ ఎత్తివేత, ఏసీబీ విజిలెన్స్ కేసులు సత్వర పరిష్కారం, ఎస్సీ ఎస్టీలకు కేటాయిస్తున్న అన్ని పారిశ్రామిక రాయితీలు బీసీ పారిశ్రామిక వేతలకు వర్తింపజేయడం వంటి అన్ని సమస్యలపై సదస్సులో చర్చిస్తామన్నారు. ఇటీవల పలు రాష్ట్రాలలో పాలక పక్షాలు ఇచ్చిన ఎన్నికల వాగ్దానాల మేరకు స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్ల అమలు జర కొట్టుకు ఉన్న అడ్డంకుల పైన ఏవిధంగా ముందుకు వెళ్లాలో జనాభా దామాషా మేరకు బీసీలకు రిజర్వేషన్లు ఏ విధంగా సాధించవచ్చున్న విషయాలపై ఈ సమావేశంలో చర్చిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో బి సి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఎర్రచందనం అక్రమ రవాణాపై టాస్క్ ఫోర్స్ గట్టి దెబ్బ

## - 24 గంటల్లోనే అంతర్రాష్ట్ర స్మగ్లర్లు అరెస్ట్

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి



శేషాచలం అటవీ ప్రాంతంలో ఎర్రచందనం అక్రమ రవాణాను అరికట్టేందుకు ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక దళం (ఆర్‌ఎస్‌ఏఎస్‌టీఎఫ్) ప్రత్యేక ఆపరేషన్లు కొనసాగిస్తున్నాయి. టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బారా యుడు ఐపీఎస్ మార్గదర్శకత్వంలో, అదనపు ఎస్పీ జె. కులశేఖర్ ఆధ్వర్యంలో బృందాలు అంతర్రాష్ట్ర స్మగ్లర్లపై కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నాయి.ఈ క్రమంలో మే 5న అరెస్ట్ అయిన నాసర్ నుంచి లభించిన సమాచారంతో, కేవలం 24 గంటల్లోనే మే 6న తమిళనాడు రాష్ట్రంలోని కోయంబత్తూరు జిల్లా మేట్టుపాలయం సమీపంలో టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఇద్దరు అంతర్రాష్ట్ర స్మగ్లర్లు ఎక్సోడస్ అలెగ్జాండర్, ఎస్. శేఖర్‌లను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి ఒక మహీంద్రా ఎక్స్‌యూవీ 700 వాహనం సహా 35 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు.స్వాధీనం చేసుకున్న ఎర్రచందనం దుంగల విలువ సుమారు రూ. 1 కోటి వరకు ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. పట్టుబడిన నిందితులు తమిళనాడు రాష్ట్రానికి చెందినవారని గుర్తించారు.ఈ స్మగ్లింగ్ కేసులో ఇతర కీలక సూత్రధారులను గుర్తించి అరెస్ట్ చేయడానికి ప్రత్యేక బృందాలు పనిచేస్తున్నాయి. అంతర్రాష్ట్ర స్మగ్లర్లను పట్టుకుని చట్టం ముందు నిలబెట్టడమే లక్ష్యంగా టాస్క్ ఫోర్స్ చర్యలు మరింత కఠినంగా కొనసాగుతాయని అధికారులు తెలిపారు.ఈ ఆపరేషన్‌లో ప్రతిభ కనబరిచిన టాస్క్ ఫోర్స్ సిబ్బందిని ఎల్. సుబ్బారాయుడు అభినందించడంతో పాటు వారికి రివార్డులు అందజేయనున్నట్లు తెలిపారు.

# నాయుడుపేట శ్రీ పోలేరమ్మ తల్లిని దర్శించుకున్న ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్

ప్రజా భూమి ప్రతినిధి నాయుడుపేట.



నాయుడుపేట పట్టణంలో బుధవారం అత్యంత వైభవంగా జరిగిన గ్రామదేవత శ్రీ పోలేరమ్మ జాతరలో జనసేన పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జ్,నాయుడుపేట చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ పాల్గొని పోలేరమ్మ తల్లిని దర్శించుకున్నారు.అనంతరం ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ పూజారులు అమ్మవారికి పూజలు చేసి ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ ను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఉయ్యాల ప్రవీణ్ మాట్లాడుతూ కోరిన కోరికలు తీర్చే కల్పవల్లిగా విరాజిల్లుతున్న పోలేరమ్మ తల్లి ఆశీస్సులు నాయుడుపేట పట్టణ ప్రజలతో పాటు సూళ్లూరుపేట నియోజకవర్గ ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు.ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, పాడిపంటలతో ఈ ప్రాంతం మరింత సుభిక్షంగా ఉండాలని ఆ తల్లిని మనసారా వేడుకున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట సీనియర్ జనసేన పార్టీ నాయకులు అట్ల కృష్ణారావు,ఆలయ కమిటీ సభ్యులు,జనసేన పార్టీ నాయకులు బాలు శెట్టి,గిండి సతీష్,కుంపటి శ్రీను,తాళ్ళ రెడ్డిశ్రీనివాస్,పవన్ కళ్యాణ్, పవన్,మోహిత్ పాల్గొన్నారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 11

గురువారం 07 మే 2026

# ఒక నెల - ఒక గ్రామం -- నాలుగు సందర్శనలు



## రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యక్రమం :జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్.

జిల్లాలో గ్రామస్థాయి రెవెన్యూ సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు "ఒక నెల -- ఒక గ్రామం, నాలుగు సందర్శనలు" అనే ప్రత్యేక కార్యక్రమాన్ని రేపటి నుంచి ప్రారంభిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ తెలిపారు. 2026 మే నెల మొదటి గురువారం నుంచి ఈ కార్యక్రమం అమలులోకి వస్తుందని ప్రతి నెలలో ఎంపిక చేసిన ఒక గ్రామాన్ని ప్రతి గురువారం అధికారుల బృందం నాలుగు సార్లు సందర్శించి గ్రామ సభలు నిర్వహించడం, ప్రజల అర్జీలు స్వీకరించడం, ఫీల్డ్ స్థాయిలో పరిశీలనలు చేయడం, సమగ్ర విచారణ చేపట్టి సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, ఎంపీడీవో, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్, మండల సర్వేయర్, ఇరిగేషన్ మరియు పంచాయతీరాజ్ ఏఈలు, వీఆర్వో, గ్రామ సర్వేయర్ తో పాటు అవసరాన్ని బట్టి ఫారెస్ట్, దేవాదాయ శాఖ అధికారులు పాల్గొంటారని చెప్పారు. గ్రామ సభలో రెవెన్యూ రికార్డులు ప్రజలకు వివరించడంతో పాటు అసైన్మెంట్ భూములు, 22ఏ జాబితా, భూ సేకరణ భూములు, చెరువులు, ప్రభుత్వ భూముల వివరాలు తెలియజేస్తారని పేర్కొన్నారు. భూములకు సంబంధించిన ముటేషన్ , రీ-సర్వే, హద్దులు, ప్రభుత్వ భూముల ఆక్రమణలు, 22ఏ జాబితా, చుక్కల భూములు తదితర సమస్యలపై అర్జీలు స్వీకరించి, స్థల పరిశీలన చేసి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామ స్థాయిలో ఈ కార్యక్రమాన్ని జాయింట్ కలెక్టర్, ఆర్ డి ఓ లు పర్యవేక్షిస్తారని తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాల్లో ప్రతి గురువారం ఎంపిక చేసిన గ్రామాల్లో ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని, ప్రజలు మరియు ప్రజా ప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని చేయాలన్నారు.

# గుజ్జు పరిశ్రమల యాజమాన్యులతో తాజా పరిస్థితులపై ఉద్యానవన శాఖ అధికారులు సమీక్షించాలి -జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

ప్రజభూమి ప్రతినిధి,చిత్తూరు,

పథకంలోని పాలీ హౌస్ సంబంధించిన బడ్జెట్‌ను త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లాలో మామిడి పంటలు దిగుబడిపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ డిడి రామాంజనేయులు, వ్యవసాయ శాఖ జెడి మురళి తదితరులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మామిడి పంటకు ప్రత్యామ్నాయంగా అధిక ఆదాయాన్నిచ్చే వాణిజ్య, ఉద్యానవన పంటలపై రైతులకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రస్తుతం మామిడి పంట పరిస్థితి మామిడి గుజ్జు పరిశ్రమంలో నిల్వ ఉన్న మామిడి గుజ్జు మరియు ప్యాకింగ్ మెటీరియల్ లభ్యత గురించి ఆరా తీశారు .ఖప్ పథకం అమలులో భాగంగా గత ఆర్థిక సంవత్సరంలో మిగిలి ఉన్న 50 లక్షల రూపాయల బడ్జెట్ ను ఖర్చు చేయమని ఆదేశించారు. పథకంలోని పాలీ హౌస్ సంబంధించిన బడ్జెట్ ను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు బంగారుపాలెం పూతలపట్టు, కుప్పం వారితో మామిడి పల్ప్ యూనిట్స్ గురించి పరిస్థితిని అడిగి తెలుసుకోమన్నారు అగ్రికల్చర్ వారిని తవణంపల్లి మండలంలోని ఫ్యాక్టరీలను సందర్శించి వివరములు తెలియజేయాలని ఆదేశించారు .మార్కెటింగ్ వివిధ మండలా లో క్షేత్రస్థాయిలో పర్యటించి రాంపుల పరిస్థితి గురించి గత సంవత్సరం కొనుగోలు గురించి



విచారించమన్నారు, ఖరీఫ్ కాలంలో ఈ క్రాపింగ్ బుకింగ్ తప్పులు లేకుండా నమోదు చేయాలని ఆదేశించారు. జిల్లాలోని మామిడి రైతులకు ప్రొటెక్షన్ కవర్లు సుమారు 6 కోట్ల 70 లక్షలు కవర్లు పంపిణీ చేయడం జరిగింది తెలిపారు. త్వరలో జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యక్షంగా సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లాలను ఉద్యానవన శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో మామిడి గుజ్జు పరిశ్రమలు ఉత్పత్తులు ఎన్ని ఉన్నాయి, వాటి సామర్థ్యం ఎలా ఉన్నది, గుజ్జు నిల్వ ఎంత ఉన్నది,ఏవైనా పరిశ్రమలు మూతబడి ఉన్నాయా పరిశీలించాలని ఆదేశించారు, ఈనెల చివరివారం నుండి మామిడి పంట కోత మొదలవుతుందని అధికారులు జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏడి ఆర్టికల్చర్ కోటేశ్వరరావు,ఏడి మార్కెటింగ్ పరమే శ్వరన్, ఉద్యాన వనశాఖ అధికారులు పాల్గొన్నారు.

# శ్రీరామునిపై కొండా సురేఖ వ్యాఖ్యలు అహంకారపూరితం

### - బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్



ప్రజాభూమి, వేంపల్లె

తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ శ్రీరామునిపై చేసిన వ్యాఖ్యలు అహంకారపూరితమైనవని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ విమర్శించారు. స్థానిక పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ "జై శ్రీరామ్" అనేది కోట్లాది హిందువుల విశ్వాసమని, అలాంటి నినాదంపై తేలికగా వ్యాఖ్యానించడం సమంజసం కాదన్నారు. కేంద్ర నిధులు లేకుండా రాష్ట్ర అభివృద్ధి సాధ్యమా అని ప్రశ్నించారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం హిందూ దేవుళ్లను కించపరచడం కాంగ్రెస్ నాయకుల వైఖరి అని విమర్శించారు. శ్రీరాముని అవమానించిన కొండా సురేఖకు దేవాదాయ శాఖ మంత్రిగా కొనసాగేందుకు నైతిక అర్హత లేదని పేర్కొన్నారు. హిందువులకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు బొమ్మిరెడ్డి లక్ష్మిరెడ్డి, విశ్వహిందూ పరిషత్ జిల్లా సహ కార్యదర్శి విశ్వనాథ రెడ్డి, మునగల రాము, బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పుష్పలత నాయక్, సురేష్, లోకేష్ నాయక్, ఆంజనేయులు నాయక్, రెడ్డి నాయక్, లక్ష్మీదేవి, వీరయ్య, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ పాలేటమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం

### - విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి



ప్రజాభూమి, వేంపల్లె

మండలంలోని ముత్తుకూరు గ్రామంలో నూతనంగా నిర్వహించిన శ్రీ పాలేటమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచే ఆలయ అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, శాస్త్రోక్తంగా విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డికి గ్రామ ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయ అర్చకులు అమ్మవారి సన్నిధిలో ఎంపీకి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. తదనంతరం ఎంపీ అవినాష్ రెడ్డి గ్రామ ప్రజలతో, కమిటీ సభ్యులతో సమావేశమై వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, నాయకులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# సత్యవేడు గంగమ్మ జాతర వేడుకలకు జడ్పిటిసికి ఆహ్వానం



ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.

తిరుపతి జిల్లా సత్యవేడులో మే 13,14 తేదీలలో జరగనున్న గంగమ్మ జాతర వేడుకలకు స్థానిక జడ్పిటిసి విజయలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డిని ఆహ్వానించారు.బుధవారం గంగమ్మ జాతర మహోత్సవ కమిటీ సభ్యులు అడ్వకేట్ గోపీనాథ్, ప్రసాద్ రెడ్డి,మురళి,విజయ్ కుమార్,రాజేష్ రెడ్డి తదితరులు జడ్పిటిసి విజయలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డిని వారి స్వగృహంలో కలిసి ఆహ్వాన పత్రికను. అందించారు.ఈ నేపథ్యంలో గంగమ్మ ఊరేగింపు, దర్శనం సమయాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రశాంతంగా నిర్వహించడానికి తగు చర్యలు తీసుకోవాలని,ఏర్పాట్లు చేయాలని ఈ సందర్భంగా గంగమ్మ ఉత్సవ కమిటీ సభ్యులకు సూచించారు.

# శుభ్ర గ్రామాల దిశగా పవన్ కళ్యాణ్ చర్యలు

### - మ్యాజిక్ డ్రైన్స్‌తో గ్రామీణ సమస్యలకు పరిష్కారం
### - జనసేన పార్టీ నేత దాసరి రవిశంకర్



ప్రజాభూమి, వేంపల్లె

గ్రామాలను శుభ్ర గ్రామాల దిశగా తీసుకెళ్లేందుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చర్యలు ఫలితాలను ఇస్తున్నాయని పులివెందుల నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నేత డా. దాసరి రవిశంకర్ తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య సమస్యల పరిష్కారానికి 'మ్యాజిక్ డ్రైన్స్' విధానాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు. మురుగు నీటి పారుదల సదుపాయాల లేమితో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యకు పరిష్కారంగా మ్యాజిక్ డ్రైన్స్ తరహాలో ఇంకుడు గుంతలను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. మూడంచెల ఫిల్టర్ విధానం ద్వారా మురుగు నీటిని శుద్ధి చేసి భూగర్భ జలాలుగా మారుస్తున్నామని తెలిపారు. దీంతో గ్రామీణ సమస్యలకు పరిష్కారం లభించడంతో పాటు పరిశుభ్రత పెరిగి, ఆరోగ్య సమస్యలు తగ్గే అవకాశముందని చెప్పారు. శుభ్ర గ్రామాల లక్ష్యంతో ప్రభుత్వం ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తరించేందుకు కట్టుబడి ఉందని దాసరి రవిశంకర్ స్పష్టం చేశారు.

# డేటా సెంటర్ పరికరాల తయారీలో దేశం అగ్రగామిగా నిలవాలి

### డేటా సెంటర్ల నుంచి.. మాన్యుఫ్యాక్చరింగ్ హబ్స్ వరకు ఎకోసిస్టమ్ నిర్మించడమే లక్ష్యం




ప్రజా భూమి ప్రతినిధి శ్రీ సిటీ.

శ్రీసిటీ: డేటా సెంటర్ల ఏర్పాటు కేవలం ప్రారంభం మాత్రమేనని.. డేటా సెంటర్ పరికరాల తయారీలో దేశం అగ్రగామిగా నిలవాల్సిన అవసరం ఉందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం శ్రీసిటీ పారిశ్రామిక పార్క్ లో క్యారియర్స్ ఎయిర్ కండిషనింగ్ అండ్ రిఫ్రిజిరేషన్ యూనిట్ కు శంకస్థాపన అనంతరం మంత్రి మాట్లాడుతూ.. దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న శ్రీసిటీ పారిశ్రామికవాడలో ఈ చరిత్రాత్మక సందర్భంగా మీ ముందుకు రావడం గౌరవంగా ఉంది. ఈ రోజ మనం కేవలం ఒక ప్రాజెక్ట్ ను ప్రారంభించడమే కాదు.. భారతదేశ డిజిటల్, ఏఐ అభివృద్ధిని ఆవిష్కరిస్తున్నాం. ముందుగా క్యారియర్ గ్లోబల్ సంస్థ నాయకత్వానికి, ఛైర్మన్, సీఈవో డేవిడ్ ఎల్ గిట్లిన్ కు హృదయపూర్వక స్వాగతం తెలియజేస్తున్నా. క్యారియర్ అనేది కేవలం ఒక కంపెనీ మాత్రమే కాదు... ప్రపంచంలో కూలింగ్ రంగంలో విప్లవాత్మక మార్పును తీసుకువచ్చిన సంస్థ. ఆధునిక ఎయిర్ కండిషనింగ్ ను ఆవిష్కరించడం నుంచి.. 50 బిలియన్ డాలర్లకు పైగా విలువ కలిగిన గ్లోబల్ శక్తిగా ఎదగడం వరకు క్యారియర్ ఎప్పుడూ ఆవిష్కరణలో ముందువరుసలో నిలిచింది. ఈ రోజు ఆ ఆవిష్కరణ ఏపీకి వస్తోంది. క్యారియర్ సంస్థ ఏపీలో రూ.వెయ్యి కోట్ల పెట్టుబడి పెట్టడంతో పాటు 3వేల ఉద్యోగాలను కల్పించనుంది. క్యారియర్ రావడం రాష్ట్రం పట్ల, మన ఎకోసిస్టమ్, మన ముఖ్యమంత్రి గారి విజన్ పట్ల ఉన్న నమ్మకానికి నిదర్శనం. శ్రీసిటీ కేవలం ఇండస్ట్రియల్ పార్క్ మాత్రమే కాదు.. ఇదో గ్లోబల్ మానుఫ్యాక్చరింగ్ హబ్. 8,500 ఎకరాల్లో విస్తరించి ఉంది. 31 దేశాల నుంచి 250కి పైగా కంపెనీలు శ్రీసిటీలో ఉన్నాయి. ఇక్కడి నుంచి 6 బిలియన్ డాలర్లకు పైగా ఎగుమతులు జరుగుతున్నాయి. 70వేల మందికి పైగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందారు. వీరిలో సగంమంది మహిళలు ఉన్నారు. ఆటోమొబైల్స్ నుంచి ఎలక్ట్రానిక్స్ వరకు.. ఫుడ్ ప్రాసెసింగ్ నుంచి ప్రిసిషన్ ఇంజనీరింగ్ వరకు శ్రీసిటీ మేక్ ఇన్ ఇండియా, మేడ్ ఇన్ ఆంధ్రప్రదేశ్ కు ఉత్తమ నమూనాగా నిలుస్తోంది. ఈ రోజు మరో గొప్ప ఘనతను తన ఖాతాలో వేసుకుంది. ఇండియాస్ కూల్ క్యాపిటల్ గా ఏపీ గుర్తింపు పొందింది ఇండియాస్ కూల్ క్యాపిటల్ గా ఆంధ్రప్రదేశ్ ఇప్పటికే ప్రత్యేక గుర్తింపును సంపాదించింది. 9 ప్రముఖ ఏసీ తయారీ సంస్థలు, 30కి పైగా కాంపోనెంట్, సరఫరా భాగస్వాములు, రూ.12వేల కోట్ల పెట్టుబడులు, వేగంగా విస్తరిస్తున్న హెచ్ వీఏసీ ఎకోసిస్టమ్.. 2027 నాటికి భారతదేశలో ఏసీ ఉత్పత్తిలో 60శాతం ఏపీ నుంచే వస్తుంది. 2028 నాటికి ఇది 80శాతానికి చేరుతుంది. ఇది కేవలం వృద్ధి మాత్రమే కాదు.. గ్లోబల్ పోటీ సామర్థ్యం. మనందరం కలిస్తే ఇది వందశాతానికి చేరుతుంది. డేటా సెంటర్ల నిర్మాణం, పవర్ ఏఐలో ప్రపంచవ్యాప్తంగా పెద్ద పోటీ నడుస్తోంది. ఆంధ్రప్రదేశ్ ఇప్పటికే ఈ రంగంలో ముందంజలో ఉంది. మనం కేవలం డేటా సెంటర్లకు ఆతిథ్యం ఇవ్వడం మాత్రమే కాకుండా.. వాటిని నడిపించే వ్యవస్థలను కూడా నిర్మించడమే మన లక్ష్యం. డేటా సెంటర్లు కేవలం ప్రారంభం మాత్రమే. పూర్తి ఎకోసిస్టమ్ నిర్మించడమే లక్ష్యం. ప్రతి డేటా సెంటర్ కు అడ్వాన్స్ డ్ కూలింగ్ సిస్టమ్స్, హై ఎఫిషియన్సీ చిల్లర్స్, పవర్ ఎలక్ట్రానిక్స్, కంట్రోల్ సిస్టమ్స్, ప్రిసిషన్ మానుఫ్యాక్చరింగ్ అవసరం. ఇవి లేకుండా డిజిటల్ ఆర్థిక వ్యవస్థ పనిచేయదు. ప్రపంచవ్యాప్తంగా డేటా సెంటర్లు పెరుగుతున్నకొద్దీ.. ఈ భాగాల కొరత కూడా పెరుగుతోంది. ఏపీ, దేశానికి నిజమైన విలువను సృష్టించే అవకాశం ఇక్కడే ఉంది. మనం ఈ డేటా సెంటర్ల కాంపోనెంట్స్ తయారీలో కీలక సరఫరాదారులుగా మారితే.. అది భారతదేశానికి గొప్ప వ్యూహాత్మక ప్రయోజనంగా మారుతుంది. ఎకోసిస్టమ్ లో భాగంగా క్యారియర్ ఏపీని, శ్రీసిటీని ఎంచుకుంది. ఫార్మారంగంలో దేశం ఏవిధంగా అగ్రగామిగా మారిందో.. అదేవిధంగా డేటా సెంటర్ పరికరాల తయారీలో కూడా దేశం ప్రపంచ నాయకత్వాన్ని సాధించగలదు. డేటా సెంటర్ కంపోనెంట్ తయారీ.. భారతదేశ తదుపరి ఫార్మా రంగం కావచ్చు.

# ఉచిత కంటి పొర చికిత్స శిబిరాన్ని విశేష స్పందన

### ఇచ్చిన మందులను సక్రమంగా వాడాలి
### శంకర్ నేత్రాలయ ఇన్చార్జ్ భాను ప్రకాష్



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని స్థానిక బాకరాపురం లోని వెంకటప్ప మెమోరియల్ పాఠశాలలో కంభం తిరుమలరెడ్డి ధర్మపత్ని రామ లక్ష్మమ్మ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటిపొర చికిత్స కార్యక్రమానికి వారం రోజులపాటు విశేష స్పందన లభించిందని శంకర్ నేత్రాలయ ఇంచార్జ్ భాను ప్రకాష్ అన్నారు. బుధవారం కంటి పరీక్షలు చేయించుకున్న వారితో ఆయన సమావేశాన్ని నిర్వహించి సూచనలు సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శంకర్ నేత్రాలయ పుట్టపర్తి, కంభం తిరుమలరెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఐదో తేదీ వరకు ఉచిత కంటి పొర చికిత్స శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి ఏటా కంభంతిరుమలరెడ్డి ధర్మపత్ని రామ లక్ష్మమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు తిరుమల్ రెడ్డి ఉచిత కంటి చికిత్స శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నారన్నారు. కంటి పరీక్షలు నిర్వహించుకున్న వారికి మాత్రలు, అద్దాలు, ఉచితంగా అందజేయడం జరిగిందన్నా రు. ఆపరేషన్ చేయించుకున్న వారు అద్దాలు నెలరోజుల పాటు గాలి తగలకుండా వాడుతూ, ఇచ్చిన చుక్కల మందులను క్రమం తప్పకుండా కంటిలో వేసుకోవాలన్నారు. ఇక్కడికి వచ్చిన వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భోజన సౌకర్యాన్ని కూడా కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## వధూవరులను ఆశీర్వదించిన భూమిరెడ్డి ఉమాదేవి



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని చిన్నన్నరూములలో నివాసముంటున్న పోరెడ్డి పద్మావతమ్మ, పోరెడ్డి రామకృష్ణారెడ్డి కుమారుడు పోరెడ్డి యశ్వంత్ రెడ్డి ,చందనల వివాహ వేడుకలు బుధవారం కదిరి రోడ్డు సమీపంలోని విజయ గార్డెన్ లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి సతీమణి భూమిరెడ్డి ఉమాదేవి హాజరై నూతన వధూవరు లను ఆశీర్వదించారు.

# వధూవరులను ఆశీర్వదించిన వైయస్ మనోహర్ రెడ్డి



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని చిన్నన్న రూముల లో నివాసముంటున్న పోరెడ్డి పద్మావతమ్మ, పోరెడ్డి రామకృష్ణారెడ్డి కుమారుడు పోరెడ్డి యశ్వంత్ రెడ్డి ,చందనల వివాహ వేడుకలు బుధవారం కదిరి రోడ్డు సమీపంలోని విజయ గార్డెన్ లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ వైకాపా ఇన్చార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, వైయస్ ప్రతాపరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ వరప్రసాద్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లె కిషోర్, మాజీ కౌన్సిలర్ కోడి రమణ లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు పోరెడ్డి జస్వంత్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

## పదిపుట్లబైలు పంచాయతీలో భూ సమస్యలకు 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం..!



ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:

తిరుపతి జిల్లా, చంద్రగిరి నియోజకవర్గం, పాకాల మండలం, పదిపుట్లబైలు పంచాయతీలో రైతు సేవ కేంద్రంలో భూ సమస్యలకు సంబంధించి'ఒక నెల'ఒక గ్రామం' ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పాకాల తహశీల్దార్ ఎ.శివరాం సుబ్బయ్య బుధవారం పత్రికా ప్రకటనలో తెలియజేశారు. ఈ(పి జిఆర్ఎస్)కార్యక్రమం మే 7వ తేదీ గురువారం నిర్వహించడం జరుగుతుందని పాకాల తాసిల్దార్ ఎ.శివరాం సుబ్బయ్య తెలిపారు.పదిపుట్లబైలు పంచాయతీలో భూ సమస్యలకు సంబంధించి'ఒక నెల'ఒక గ్రామం'ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం రైతు సేవ కేంద్రంలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని,ఈ అవకాశాన్ని పదిపుట్లబైలు పంచాయతీ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.







# సగర్వంగా చెప్పుకునే స్థాయి ఉత్తమ ఫలితాలు సాధించారు

**నియోజకవర్గ టెన్త్ టాపర్లకు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ప్రశంసలు**

**మోపిదేవిలో నియోజకవర్గ స్థాయి అకడమిక్ ఎక్సలెన్స్ అవార్డ్స ఎస్.ఎస్.సీ-2025-26**

**రూ.3.30లక్షలు నగదు బహుమతులు అందించిన జడ్పీటీసీ మల్లికార్జునరావు**

అవనిగడ్డ / మోపిదేవి ప్రజాభూమి ప్రతినిధి

ప్రభుత్వ పాఠశాలల్లోనే మీ పిల్లలను చేర్పించండి అని సగర్వంగా అడిగే స్థాయిలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ నియోజకవర్గ టెన్త్ టాపర్లకు ప్రశంశించారు. బుధవారం మోపిదేవి లోని జిల్లా పరిషత్ హైస్కూల్లో జడ్పీటీసీ సభ్యులు మెడబలిమి మల్లికార్జునరావు ఆధ్వర్యంలో అకడ మిక్ ఎక్సలెన్స్ అవార్డ్స ఎస్.ఎస్.సీ-2025-26 కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అవనిగడ్డ నియోజకవర్గంలోని 33 ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి పరీక్ష ఫలితాలలో మొదటి స్థానం సాధించిన విద్యార్థినీ విద్యార్థుల కు వారి త ల్లిద ం్రడుల సమక్షంలో ఘనంగా సత్కరించి,



ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, టీడీ పీ నియోజకవర్గ పరిశీ లకులు కనపర్తి శ్రీనివాసరావు, డీవైఈఓ శేఖర్ సింగ్ చేతులమీదుగా రూ. ఐదు వేలు చొప్పున నగదు బహుమతి, మెడల్, సర్టిఫికెట్ అంద చేశారు. స్కూల్ సెకండ్ వచ్చిన విద్యార్థులకు రూ.మూడు వేలు, స్కూల్ మూడవ స్థానంలో నిలిచిన విద్యార్థులకు రూ.రెండు వేలు ఆర్థిక సహాయాన్ని జడ్పీటీసీ మల్లికార్జునరావు ప్రకటిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుద్ధప్ర సా ద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి విద్యార్థికి రూ.15 వేలు, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం పేరుతో సన్నబియ్యంతో అమ్మ చేతి వంట కంటే రుచికరమైన ఆహారం, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ పేరుతో విద్యా సామాగ్రి, యూనిఫామ్, షూస్ అందిస్తూ ప్రభుత్వ విద్యా రంగాన్ని బలోపేతం చేస్తోందన్నారు. రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్, వంద రోజుల ప్రణాళి కతో పదో తరగతిలో అత్యుత్తమ ఫలితాల సాధన కు బాటలు వేశాయన్నారు. ప్రత్యేకించి అవనిగడ్డ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠ శాలల ఉపాధ్యాయులు ప్రతి ఒక్కరూ ఈసారి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలనే తపనతో శ్రమించ టమే కాకుండా విద్యార్థులలోనూ ఆ మేరకు పట్టుదల పెంచి కృషి చేశారని తెలిపారు. తాను సందర్శించిన అన్ని పాఠశాలల్లో ఈ స్ఫూర్తి స్పష్టంగా కనిపించిందన్నారు. ఈ ఏడాది టెన్త్ విద్యార్థులలో భయాన్ని పోగొట్టేందుకు, వారిలో ఆత్మవిశ్వాసం పెంచేం దుకు జిల్లా కలెక్టరుతో కలిసి నియోజకవర్గంలో సబ్జెక్టు నిపుణులతో రెండు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించినట్లు తెలిపారు. పట్టుదల, కఠోర శ్రమతో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.నియోజకవర్గ టెన్త్ టాపర్లను ప్రోత్సహించి నగదు బహుమ తులు అందించిన జడ్పీటీసీ మల్లికార్జునరావును అభినందించారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేందుకు తమవంతు ప్రోత్సాహం అందిస్తున్న గ్రామ పెద్దల సహ కారం అభినంద నీయం అన్నారు. కార్యక్ర మంలో మాజీ సీడీసీ చైర్మన్ రావి నాగేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షులు నడకుదుటి జనార్ధరా వు, తహసీల్దార్ ముప్పిరిశెట్టి హరనాథ్, ఎంపీడీఓ జంగం స్వర్ణభారతి, ఎస్ఐ పామర్తి గౌతమ్ కుమార్, ఎంఈఓలు జీ.ఎన్.బీ.గోపాల్, ఏవీ రమణ, టీవీఎం రాందాస్, అన్నపరెడ్డి పిచ్చియ్య, సనకా శ్రీకాంత్, కమ్మిలి నాంచా రయ్య, మోపిదేవి హైస్కూల్ హెచ్ఎం జయంతి, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు చందన రంగారావు, ఎంపీటీసీ కొమ్ము పవన్, జనసేన ఘంటసాల మండల అధ్యక్షులు కోన రాజశేఖర్, ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యా యులు, నాయకులు పాల్గొన్నారు.

# ఓటు వేయటమే కాలనీ వాసులు చేసుకున్న పాపమా?



**పాలకులు మారినా.. మారని కాలనీ రోడ్ల పరిస్థితి**

ప్రజాభూమి నందిగామ :

నందిగామ పట్టణం 18వ వార్డు డి.వి.ఆర్ కాలనీ లో రోడ్ల పరిస్థితి అధ్వానం.. ఎటు చూసినా గుంతల మయం.గత పాలకులు హయాంలో ఒకటి రెండు సిసి రోడ్లే దర్శనం ఇచ్చాయి అంటున్న కాలనీ ప్రజలు. పాలకులు మారిన కాలనీ రోడ్ల పరిస్థితి ఏమాత్రం మారలేదు. పార్టీ విభేదాలతో పలుచోట్ల మధ్యలో ఆగిపోయిన సిసి రోడ్లు.రెక్కాడితే కానీ డొక్కాడని ప్రజలు ఎందరో ఈ కాలనీలో నివసి స్తున్నారు . కానీ కాలనీ వాసులకు ప్రభుత్వం మౌలిక సదుపాయాలు అందించడంలో వెను ముఖం పడుతుంది.ఓట్ల సమయంలో తప్ప ఈ కాలనీవాసులు నాయ కులకు గుర్తు రారా మేము ఓట్లు వేయలేదా అంటూ ప్రశ్నిస్తున్న కాలనీవాసులు. మా మొర ఆలకించండి మహాప్రభు అంటూ వేడుకుంటున్న కాలనీ ప్రజలు. ఏ నాయకుడికి ఏ అధికారికి చెప్పినా మాగోడు ఆలకించరా.ఏ నాయకుడికి ఏ అధికారికి మా సమస్యలు చెప్పినా ఎవరికి వారే యమునా తీరం.ఇప్ప టికీ కాలనీలో సీసీ రోడ్లు 50 శాతం నెలకొన్న పరిస్థితి. కాలనీలో ఇంటి పన్ను, త్రాగునీటి కొళాయి పన్ను ముక్కు పిండి వసూలు చేస్తున్నారు కానీ మౌలిక సదుపాయాలు కల్పించడంలో అధికారులు నాయకులు ఎం దు కు అశ్రద్ధ వహిస్తున్నారు అని వాపోతున్న కాలనీవాసులు.ఇప్పటికైనా అధికారులు నా యకులు స్పందించి సిసి రోడ్లను పూర్తి చేయా లని కాలనీవాసులు కోరుకుంటున్నారు. ఓట ర్లు తస్మాత్ జాగ్రత్త...త్వరలో దగ్గర పడు తున్న స్థానిక ఎన్నికలు.నాయకులకు కొత్త పిలుపులు ఆప్యాయతలు ప్రేమలు పుట్టుకొచ్చి ఎన్నడూ చూడని విధంగా ఓటర్లను వాటేసుకొని ఎన్నికల అవగానే 'అయ్ రాం గై రామ్' పద్ధతిలో ఉంటారు. ఇప్పటికైనా నాయకులు వచ్చేటప్పుడు ప్రజల సమస్యలు గుర్తు చేసుకుని ఓటర్ల దగ్గరకు రండి అంటున్న ప్రజానికం.కూటమి ప్రభుత్వంలో అయిన ఈ కాలనీవాసులకు న్యాయం జరుగుతుందని వేయికళ్లతో ఎదురుచూస్తున్నా కాలనీ ప్రజానీకం.కాలనీవాసులకు న్యాయం జరిగేనా? వేచి చూద్దాం.



# సి.సి.కెమెరాల సాయంతో తల్లిదండ్రుల గుర్తింపు

**చిన్నారికి 'త్రినేత్రి'గా నామకరణం చేసిన నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు**



ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:

ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధిలో కృష్ణ లంక పోలీస్ స్టేషన్ ప్రాంతంలో బహిరంగ ప్రదేశంలోని బాత్రూంలో అప్పుడే పుట్టిన పసికం దును వదిలి వెళ్ళిన ఘట న చోటుచేసుకుంది.కృష్ణ లంక సీఐ నాగరాజు అత్యంత వేగంగా స్పం దించి చిన్నారిని రక్షించడమే కాకుండా, వారి తల్లిదండ్రులను గుర్తించి కౌన్సెలింగ్ అనంతరం క్షేమంగా వారి చెంతకు చేర్చారు.దర్యాప్తులో భాగంగా చిన్నారి లభ్యమైన వెంటనే పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు, కృష్ణ లంక సిఐ నాగరాజు వారి సిబ్బందితో కలిసి ప్రత్యేక బృందాలు గా ఏర్పడి నగరంలో ఏర్పాటు చేసిన సి.సి.కెమెరాలను ఆధారంగా చేసుకుని, ఫుటేజీని నిశితంగా పరిశీలించి, పసికందును వదిలి వెళ్ళిన వారిని గుర్తించి కౌన్సెలింగ్ అనంతరం పాపను సురక్షితంగా తల్లిదండ్రు లకు అప్పగించారు. పోలీసుల తక్షణ స్పందన మరియు మానవీయ దృక్పథాన్ని అభినందిస్తూ పాలకొల్లు మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు నల్లి రాజేష్, ఇతర నాయకులతో బుధవారం నాడు పోలీస్ కమిషనర్ రాజ శేఖర బాబును కలిసి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అణగారిన వర్గాల పట్ల, ఆపదలో ఉన్న వారి పట్ల పోలీసులు చూపుతున్న చొరవను వారు కొనియాడారు.ఈ సందర్భంగా వారు నదరు పాపకు పేరు పెట్టవలసిందిగా పోలీస్ కమిషనర్ ని కోరగా మూడవ కన్నులాంటి సి.సి. కెమెరాల ద్వారా పాప కుటుంబ సభ్యులను గుర్తించడం జరిగినందున మరియు నేర నిరోధ నలో సి.సి. కెమెరాల ప్రాధాన్యతను చాటిచెప్పేలా నదరు పాపకు 'త్రినేత్రి' అని నామకరణం చేశారు.ఈ కార్యక్రమంలో డి.సి.పి.కృష్ణ కాంత్ పటేల్,కృష్ణ లంక ఇన్స్పెక్టర్ నాగరాజు, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు నల్లి రాజేష్, నదరు పాప కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదానికి గురైన విద్యార్థిని పూజితను పరామర్శించిన కనపర్తి శ్రీనివాసరావు

అవనిగడ్డ / మోపిదేవి ప్రజాభూమి ప్రతినిధి



పదో తరగతి ఫలితాల్లో మెరుగైన ప్రతిభ కనబరిచి, దురదృష్టవశాత్తూ రోడ్డు ప్రమాదా నికి గురైన విద్యార్థిని మత్తి పూజితను తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు బుధవారం పరామర్శిం చారు.మోపిదేవి మండలం కొక్కిలిగడ్డ కొత్త పాలెం గ్రామానికి చెందిన పూజిత, స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్లో చదువుతూ ఇటీవ లే విడుదలైన పదో తరగతి ఫలితాల్లో 581 మార్కులు సాధించి ఉత్తీర్ణురాలైంది. అయితే, ఒక రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఈ చిన్నారి ప్రస్తుతం మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. విషయం తెలుసు కున్న కనపర్తి శ్రీనివాసరావు ఇతర నాయకులతో కలిసి ఆసుపత్రికి వెళ్లి పూజిత ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పూజిత సాధించిన విజయాన్ని అభినందిస్తూ, ఆమెకు పుష్పగుచ్ఛం అందించి, దుశ్శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంత రం బాధితురాలి కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. చదువులో రాణిస్తున్న ఇలాంటి విద్యార్థినికి ప్రమాదం జరగడం బాధాకర మని, తమ పార్టీ తరపున అన్ని విధాలా అండగా ఉంటా మని కనపర్తి భరోసా ఇచ్చారు.ఈ పరామర్శ కార్యక్ర మంలో మోపిదేవి జెడ్పీటీసీ మెడబలిమి మల్లికార్జున రావు,కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి రావి రత్నగిరి,మోపిదేవి ఎంపీటీసీ కొమ్ము పవన్ కుమార్,మోపిదేవి మండల కో-ఆప్షన్ సభ్యుడు చందన రంగారావు పాల్గొన్నారు.



# ప్రజల కోసమే.. ప్రజా దర్బార్

**జవాబుదారీ తనంతో కూడిన పాలనే కూటమి లక్ష్యం : మంత్రి కొల్లు రవీంద్ర**



ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన పాలన అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. బుధవారం మచిలీపట్నం టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ లో ఆయన పాల్గొన్నారు. వందలాదిగా తరలివచ్చిన బాధితుల నుంచి వినతులు స్వీకరించి, పలు సమస్యలను అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. మచిలీప ట్నంలో ఇప్పటివరకు 350 దరఖాస్తులు అందగా, 287 దరఖాస్తులను తక్షణమే పరిష్కరించారు.ఆరోగ్య భరోసా ముఖ్యమంత్రి సహాయ నిధి ( సీఎంఆర్ఎఫ్ ) ద్వారా నియోజకవర్గంలో 804 మందికి ₹6.94 కోట్ల ఆర్థిక సాయం అందించారు.అభివృద్ధి బాట బందరు పోర్టు పనులు వేగంగా సాగుతున్నాయని, 2026 చివరి నాటికి దీనిని జాతికి అంకితం చేస్తామని మంత్రి ప్రకటించారు.గత పాలనపై ఘాటు విమర్శలుగత ఐదేళ్ల వైసీపీ పాలనలో సమస్యలు చెప్పుకునే దిక్కే లేదని మంత్రి మండిపడ్డారు. 2019-24 మధ్య ప్రజలను వేధించారు. ఇళ్ల పట్టాల పేరుతో వేల కోట్లు దోచుకున్నారు. భూములను ఆక్రమించి, ఎదురు తిరిగిన వారిపై 22A పేరుతో కేసులు పెట్టారు. కానీ నేడు ప్రభుత్వం ప్రజల వద్దకే వచ్చి సమస్యలు తీరుస్తోంది.వైసీపీ నేత పేర్ని నానిపై మంత్రి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అధికారులను కులం, మతం పేరుతో బెదిరిస్తే సహించేది లేదని హెచ్చరించారు. అక్రమ మట్టి దోపిడీ, బియ్యం కుంభకోణాల్లో ఆయన పాత్రపై మంత్రి ఘాటు వ్యాఖ్యలు చేశారు.మచిలీపట్నాన్ని పారిశ్రామికంగా, పర్యాటకంగా అగ్రస్థానంలో నిలిపేందుకు బృహత్ ప్రణాళికలు సిద్ధం చేసినట్లు మంత్రి వెల్లడించారు.ప్రాజెక్టు ప్రస్తుత స్థితి / లక్ష్యంబందరు పోర్టు 57% పనులు పూర్తి; 2026 చివరికి ప్రారంభంరవాణా సౌకర్యాలు మచిలీపట్నం - హైదరాబాద్ 12 లైన్ల రోడ్డు ప్రతిపాదనరైల్వే కనెక్టివిటీ మచిలీపట్నం - రేపల్లె రైల్వే లైన్‌కు కేంద్ర ఆమోదంజల రవాణా



మచిలీపట్నం - అమరావతి ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ (మొదటి దశ)టూరిజం మంగినపూడి బీచ్, గిలకలదిండి బ్యాక్ వాటర్స్ అభివృద్ధిరాష్ట్ర అభివృద్ధిని చూసి ఓర్వలేక జగన్ రెడ్డి అరాచక శక్తులతో కుట్రలు చేస్తున్నారని, అయితే ప్రజలు ఎల్లప్పుడూ కూటమి వెంటే ఉంటారని కొల్లు రవీంద్ర ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మంలో ప్రధాన కార్యదర్శి సత్యన్నారాయణ, మచిలీపట్నం మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచె నా ని దుర్గ ప్రసాద్, టౌన్ పార్టీ అధ్యక్షులు లోగిశెట్టి స్వామి, బాబా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస వారసుల విజయకేతనం

**పది, ఇంటర్ ఫలితాల్లో మెరిసిన సిబ్బంది పిల్లలు**

**ప్రతిభావంతులను అభినందించిన జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు**






ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

కష్టపడి చదివితే విజయాలు వరిస్తాయని జిల్లా పోలీస్ సిబ్బంది పిల్లలు నిరూపించారు. శాంతిభద్రతల పరిరక్షణలో నిరంతరం శ్రమించే పోలీ సుల కుటుంబాల నుంచి విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరచడం గర్వకారణమని జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు పేర్కొన్నారు. ఇటీవల వెలువడిన పదవ తరగతి, ఇంటర్మీడి యట్ ఫలితా ల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థు లను బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన ఘనంగా సత్కరిం చారు. చదువే ఆయు ధం.. క్రమశిక్షణే మార్గంఈ సంద ర్భంగా ఎస్పీ విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. వారి భవిష్యత్తు లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు. ల క్ష్యాన్ని చేరుకోవడానికి అకుంఠిత దీక్ష అవసరమని, ఇతర వ్యాపకాలపై దృష్టి మళ్ళించకుండా చదువుపైనే ఏకాగ్రత పెట్టాలని సూచించారు. క్రమశిక్షణతో కూడిన చదువు బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తుందని విద్యా ర్థులకు దిశానిర్దేశం చేశారు.ప్రతిభా మూర్తులు వీరేపదో తరగతి విభాగంలోబి. హాసిని (597/600) తల్లి టి. వరమ్మ (మహిళా పోలీస్ స్టేషన్).జె. నాగశ్రీ (593/600): తండ్రి జె.ఎన్. దుర్గారావు (వీరవల్లి పి.ఎస్).సిహెచ్. సంజన (593/600): తండ్రి సిహెచ్. మణిబాబు (ఉయ్యూరు పి.ఎస్).వై. లాస్య మాధురి (589/600): తండ్రి వై. అంకబాబు (ఆర్ పేట పి.ఎస్).ఇంటర్మీడియట్ విభాగంలో:కె. చరణ్ తేజ (983/1000): తండ్రి కె. రాజేష్ (ఆర్ పేట పి.ఎస్).సిహెచ్. ముగ్నశ్రీ (980/1000): తండ్రి సిహెచ్. వీర రాఘవయ్య (ఎస్పీ ఆఫీస్).కె. ప్రవీణ్ కుమార్ (979/1000): తండ్రి కె. వెంకటేశ్వరరావు (అవనిగడ్డ పి.ఎస్). డి. అమృత (979/1000): తండ్రి భాస్కర్ (పామర్రు పి.ఎస్).సిహెచ్. మోహిని సాయి మేఘన (977/1000): తండ్రి సిహెచ్. రాజేశ్వర రావు (పామర్రు పి.ఎస్).తమ విధి నిర్వహణలో బిజీగా ఉంటూనే, పిల్లలను ఉన్నత శిఖరాలకు చేర్చేలా ప్రోత్సహించిన పోలీస్ తల్లిదండ్రులను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# ఖరీఫ్ లోపు కాలువలకు మోక్షం కలగాలి

**కలెక్టర్ డీకే బాలాజి ఆదేశం**

**రైతు సంతకం ఉంటేనే పనులు పూర్తయినట్లు లెక్క**



ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

జిల్లాలో రాబోయే ఖరీఫ్ సీజన్‌కు సాగునీటి సరఫరాలో ఎలాంటి ఆటంకాలు కలగకూడదని, గడువులోగా సాగునీటి మరియు మురుగు కాలువల మరమ్మతులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి అధికారులను కచ్చితమైన ఆదేశాలు జారీ చేశారు. బుధవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో జరిగిన 'జలధార – జల హారతి' మరియు సాగునీటి కాలువల పురోగతిపై ఆయన సమీక్ష నిర్వహించారు.సమీక్షలోని ముఖ్యాంశాలునాణ్యతే ప్రామాణికం గుర్రపుడెక్క తొలగింపు, పూడికతీత పనులు కేవలం కాగితాల మీద కాకుండా క్షేత్రస్థాయిలో కనిపించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.రైతులే సాక్ష్యం ప్రతి పని రైతుల సమక్షంలోనే జరగాలి. పనులు పూర్తయిన తర్వాత స్థానిక రైతుల నుంచి సంతకాలు తీసుకోవడం తప్పనిసరి. నేను ఫీల్డ్ విజిట్‌కు వచ్చినప్పుడు నేరుగా రైతులకే ఫోన్ చేస్తాను. పనులు జరగలేదని తేలితే చర్యలు తప్పవు అని అధికారులను హెచ్చరించారు.జలధార – జల హారతి: భూగర్భ జలమట్టం తక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి, అక్కడ రీచార్జ్ షాఫ్ట్‌లను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. వర్షపు నీటిని ఒడిసి పట్టి, భూగర్భ జలాలను పెంపొందించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని వివరించారు.నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు కాలువల్లో తూడు, పిచ్చిమొక్కల తొలగింపులో జాప్యం జరిగితే సహించేది లేదని కలెక్టర్ తేల్చి చెప్పారు. ఈ సమావేశంలో జలవనరుల శాఖ ఎస్ఈ గుణకర్, డ్వామా పీడీ శివప్రసాద్ యాదవ్, ఈఈలు రవి కిరణ్, కిరణ్ కుమార్ మరియు ఇతర ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.




# అగ్ని ప్రమాద బాధితులకు రెడ్ క్రాస్ సహాయం

అవనిగడ్డ / మోపిదేవి ప్రజాభూమి ప్రతినిధి

మోపిదేవి మండలం పెదకళ్ళేపల్లి గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన గృహం దగ్ధమై సర్వం కోల్పోయిన బాధితులు నర్రా వీర వెంకట శ్రీనివాసరావు ఝాన్సీదంపతులకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సహాయం అందించారు. రెడ్ క్రాస్ జిల్లా సంస్థ అందించిన వంట పాత్రలు, తాత్కాలిక నివాసం కొరకు టార్పాలిన్, మోపిదేవి బ్రాంచ్ తరపున కూరగాయలు, బియ్యంలను నగదు మోపిదేవి మండల తహశీల్దార్ ముప్పిరిశెట్టి హరినాథ్ చేతుల మీదగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ మోపిదేవి సబ్ బ్రాంచ్ చైర్మన్ యర్రంశెట్టి సుబ్బారావు, వీఆర్వో వెంకటేశ్వ రరావు, గ్రామ పెద్దలు కడవకోల్లు సీతారామాంజనేయులు, అరజా కాంత్, లక్ష్మీ ప్రసాద్, వెంకటేశ్వ రరావు, హరీష్, నాగేశ్వరరావు, నాగరాజు, బాబి, వీఆర్ఏ వెంకటేశ్వరరావు, వీఆర్ఏ లక్ష్మి పూర్ణ శ్రీనివాసరావు వసంతరావు తదితరులు పాల్గొన్నారు.


Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677

# అందరిని అలరించిన అలనాటి హాస్య నటుడు నల్ల రామమూర్తి

**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**

కోటిపల్లి రామమూర్తి, ప్రసిద్ధిగా "నల్ల రామమూర్తి"గా పేరుగాంచిన తెలుగు చలనచిత్ర మరియు రంగస్థల నటుడు. హాస్యనటుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. తూర్పు గోదావరి జిల్లా నార్కెడిమిల్లి గ్రామంలో 1913 లో జన్మించిన ఆయన, కుటుంబ పరిస్థితుల వల్ల పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు మండలంలోని చింతపర్రుకు వలస వెళ్లారు. నల్ల రామమూర్తి సుమారు రెండు వేల నాటకాలలో, 112 సినిమాలలో నటించారు. ఆయన గోధుమవర్ణం కారణంగా "నల్ల రామమూర్తి" అనే పేరు ప్రసిద్ధి చెందింది. జీవనోపాధి కోసం కొంతకాలం అమలాపురంలో బస్సు కండక్టర్‌గా, దర్జీగా కూడా పనిచేశారు. అనంతరం కాకినాడ క్లబ్, మీర్జాపూర్ మహారాజ్ ఆశ్రయంలో నాటకాలు ప్రదర్శించారు. తర్వాత మద్రాస్‌కు వెళ్లి సినిమాలలో నటించడం ప్రారంభించారు. అదే సమయంలో ఈతకోటకు చెందిన మాణిక్యమ్మను వివాహం చేసుకున్నారు. ఆయన నటించిన సినిమాలు ప్రేక్షకులను ఆకట్టుకుని, "నల్ల రామమూర్తి ఉన్న సినిమా హిట్ ఖాయం" అనే పేరు సంపాదించారు. సినిమాలలో అవకాశాలు తగ్గిన తర్వాత తిరిగి చింతపర్రుకు వచ్చి నివసించారు.

**జీవితం - విశేషాలు**

మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన రామమూర్తికి చదువు అంతగా సాధ్యం కాలేదు. అయితే మంచి గాత్రం ఉండటం వల్ల చిన్న వయసులోనే నాటకరంగంలో ప్రవేశించారు. 15వ ఏట "శ్రీకృష్ణ తులాభారం" నాటకంలో వసంతకుని పాత్ర పోషించి ప్రశంసలు అందుకున్నారు. తెలుగు పట్ల ఆసక్తి వల్ల అనేక గ్రంథాలు చదివి, నాటకాలలో పద్యాలను కంఠస్థం చేసుకున్నారు. దీంతో రచయితగా కూడా ఎదిగి, "తూర్పు సావిత్రి", "సీతమ్మోరి వనవాసం", "పండగ అల్లుళ్లు" వంటి హాస్య నాటికలను రచించి ఆంధ్రదేశమంతా ప్రదర్శించారు. అద్దంకి శ్రీరామమూర్తి, ఈలపాట రఘురామయ్య, పువ్వుల సూరిబాబు, కొచ్చర్లకోట సత్యనారాయణ, జొన్నవిత్తుల శేషగిరిరావు, స్థానం నరసింహారావు, సి.ఎస్.ఆర్. ఆంజనేయులు వంటి ప్రముఖులతో కలిసి పౌరాణిక నాటకాలలో హాస్యపాత్రలు పోషించారు.



**ముఖ్య చిత్రాలు**

నల్ల రామమూర్తి నటించిన ముఖ్య చిత్రాలు: భూకైలాస్ (1940), విశ్వమోహిని (1940), నారద నారది (1946), కీలుగుర్రం (1949), తిరుగుబాటు (1950), పరమానందయ్య శిష్యులు (1950), పల్లెటూరి పిల్ల (1950), వాలి సుగ్రీవ (1950), శ్రీ సాయిబాబా (1950), సంసారం (1950), అగ్నిపరీక్ష (1951), మంత్రదండం (1951), మాయల మారి (1951), స్త్రీ సాహసము (1951), ధర్మదేవత (1952), టింగ్ రంగా (1952), హరిశ్చంద్ర (1956), మాయాబజార్ (1957), చెంచులక్ష్మి (1958), శ్రీకృష్ణమాయ (1958), అప్పుచేసి పప్పుకూడు (1959), పెళ్ళి సందడి (1959), అభిమానం (1960), జగదేకవీరుని కథ (1961), గులేబకావళి కథ (1962), నవరాత్రి (1966) తదితర చిత్రాలు.

**మరణం**

నల్ల రామమూర్తి తన 65వ ఏట, 1978 మార్చి 20న తన స్వగ్రామమైన చింతపర్రులో మరణించారు. ఆయనకు భార్య, ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు సంతానం. ప్రస్తుతం ఆయన కుటుంబంలో భార్య, ఇద్దరు కుమారులు మరణించారు. ఆయన కుటుంబ సభ్యులు ఎవరూ సినిమా రంగంలోకి రాకపోవడం గమనార్హం.

## ఆత్మీయ సమ్మేళనంలో గాంధి బాబుకు సన్మానం



**ప్రజాభూమి ప్రతినిధి - వి.ఆర్.పురం.**

బాలల హక్కుల కమీషన్ సభ్యుడిగా ప్రభుత్వం మరోసారి నియమించిన గాంధి బాబును ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు, పేరాబత్తుల రాజశేఖర్ ఎమ్మెల్సీలు ఆత్మీయ సమ్మేళనంలో బుధవారం సన్మానించారు. బాలల కోసం చేసిన కృషికి గుర్తింపు ఇచ్చిన ఈ సందర్భంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ, "గాంధి బాబు బాలల హక్కుల పరిరక్షణకు చేసిన సేవలు అమోఘం. ప్రభుత్వం ఈ సేవలను మరింత బలోపేతం చేస్తుంది" అని అన్నారు. ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు, "బాలల సంక్షేమంలో గాంధి బాబు అందరికీ ఆదర్శం" అంటూ పేర్కొన్నారు. ప్రభుత్వం గాంధి బాబును బాలల హక్కుల కమీషన్ సభ్యుడిగా మళ్లీ నియమించడం బాలల సంక్షేమ కార్యక్రమాలకు మరింత ప్రోత్సాహం లభిస్తుంది కొనియాడారు.

## తుని మార్కెట్‌లో తీరిన తాగునీటి కష్టాలు

**ఎమ్మెల్యే యనమల దివ్య చొరవతో కుళాయిల ఏర్పాటు**



**ప్రజాభూమి ప్రతినిధి - తుని**

తుని పట్టణంలోని ప్రధాన కూరగాయల మార్కెట్‌లో దీర్ఘకాలంగా వేధిస్తున్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. ఇటీవల స్థానిక ఎమ్మెల్యే యనమల దివ్య జనరల్ మార్కెట్‌లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ప్రతి దుకాణాన్ని సందర్శించి, వర్తకులతో ముఖాముఖి మాట్లాడి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా మార్కెట్‌లో తాగునీటి సౌకర్యం లేకపోవడం వల్ల వ్యాపారులు, వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆమె దృష్టికి తీసుకువచ్చారు. వ్యాపారుల విన్నపంపై తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే, యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాలతో మార్కెట్ ప్రాంగణంలో రెండు మంచి నీటి కుళాయిలను ఏర్పాటు చేయించారు. సమస్యను తక్షణమే పరిష్కరించి, నీటి సౌకర్యం కల్పించినందుకు మార్కెట్ వర్తకులు ఎమ్మెల్యే యనమల దివ్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఇంటింటా జనగణన కార్యక్రమానికి జిల్లావాసులు తమ పూర్తి సహకారాన్ని అందించాలి

**కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్**

**ప్రజాభూమి ప్రతినిధి - కాకినాడ**

జిల్లాలో జరుగుతున్న ఇంటింటా జనగణన కార్యక్రమానికి జిల్లావాసులు తమ పూర్తి సహకారాన్ని అందించి, భవిష్యత్తు అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ పిలుపునిచ్చారు. బుధవారం కాకినాడ పోలీస్ పెరేడ్ మైదానంలో జనగణన కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించే ఉద్దేశంతో చేపట్టిన ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హరేంధిరప్రసాద్.. జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ బిందు మాధవ్, ఇతర పోలీస్ సిబ్బందితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జనగణన 2027 కార్యక్రమాలలో భాగంగా జిల్లాలో మే 01 నుంచి 30 వరకు ఇంటింటా జనగణన ప్రక్రియ ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే జిల్లాలో చాలామంది స్వీయగణన ద్వారా తమ వివరాలు స్వచ్ఛందంగా నమోదు చేసుకున్నారని ఆయన తెలిపారు. ఈ ఇంటింటా జనగణన నమోదు కార్యక్రమంలో భాగంగా ఎన్యూమరేటర్లు జిల్లాలోని ప్రతి గృహ సముదాయాన్ని సందర్శించి, ఇంటిలోని వసతులు వివరాలు అన్నియాప్‌లో నమోదు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 3 వేల మందిని ఎన్యూమరేటర్లను, 658 సూపర్వైజర్లు ఇంటింటా జనగణన నమోదులో పాల్గంటున్న రన్నారు. ఈ నమోదు ప్రక్రియకు జిల్లా వాసు లు స్పష్టంగా తమ పూర్తి వివరాలు అందించి సహకారించాలని జిల్లా కలెక్టర్ కోరారు. ప్రజలు తమ వివరాలు స్వచ్ఛందంగా, స్పష్టంగా అందించడం ద్వారా జనగణన ప్రక్రియ సక్రమంగా జరుగుతుందన్నారు. తద్వారా ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని భవి ష్యత్తులో చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాల రూపకల్పన చేసేందుకు అవకాశం ఉంటుం దని జిల్లా కలెక్టర్ తెలిపారు. జనగణన ప్రాము ఖ్యత గుర్తించి, జిల్లా వాసులు తమ పూర్తి సహకార అందించాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎస్పీ డీఎస్పీ సత్యనా రాయణ ఇతర పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు

**మే 21 నుంచి జూన్ 04 వరకు ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు : కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్**

**ప్రజాభూమి ప్రతినిధి - కాకినాడ**

ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాధ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కాకినాడ కలెక్టరేట్‌లో మే నెల 21 నుంచి జూన్ 04 వరకు జరగనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణపై కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్.. డీఆర్వో డా.టి.తిప్పేనాయక్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారులు, రెవెన్యూ, పోలీస్, విద్యుత్తు, వైద్య ఆరోగ్యం, ప్రజారవాణా, పోస్టల్ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి వివిధ శాఖల మధ్య సమన్వయం, భద్రతా ఏర్పాట్లు, వైద్య సదుపాయాలు, తపాలా సేవలు, పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహణ తదితర అంశాలను ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చర్చించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ.. మే నెల 21 నుంచి జూన్ 04 వరకు జరగనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమని ఏర్పాట్లు చేయాలన్నారు. కాకినాడ జిల్లాలో అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు 40 పరీక్షా కేంద్రాల్లో 24072 మంది ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ విద్యార్థులు హాజరుకానున్నారని ఆయన తెలిపారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. పోలీస్ శాఖ ద్వారా పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని, ప్రశ్నాపత్రాల రవాణా మరియు భద్రపరచడంలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా పోలీసు, తపాలా శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేయాలని సూచించారు. అలాగే పరీక్షల సమయంలో విద్యార్థులకు అవసరమైన వైద్య సహాయం అందుబాటులో ఉండేలా వైద్య శాఖ వైద్య శిబిరాలు నిర్వహించాలన్నారు. పరీక్షల నిర్వహణకు అన్ని శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమన్నారు. పరీక్షా కేంద్రాల పరిధిలో ఆర్టీసీ బస్ సర్వీసులు నడపాలన్నారు. ఈ పరీక్షల నిర్వహణపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి, పరీక్షలు సజావుగా జరిగేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. సమావేశంలో డీఐఈవో వీ.కేశవరావు, వైద్య ఆరోగ్యం, విద్యా, జిల్లా పంచాయితీ, పోలీస్, కాకినాడ హెడ్ పోస్ట్ ఆఫీస్ అధికారులు, జిల్లా పరీక్షల కమిటీ (డీఈసీ) సభ్యులు జె.రాంబాబు, వి.శ్రీనివాసరావు, డి.వి.కె.వర్మ, అధ్యాపకులు ఎన్.గోవిందు ఇతరఅధికారులు తదితరులు పాల్గొన్నారు.



## నేడు విరపాపన కుంటలో వన్ మంత్ - వన్ విలేజ్ - ఫోర్ విజిట్స్" కార్యక్రమం

**ప్రజాభూమి ప్రతినిధి - వి.ఆర్.పురం.**

మండలంలోని ములకనపల్లి పంచాయతీ విరపాపన కుంట గ్రామంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన వన్ మంత్ - వన్ విలేజ్ - ఫోర్ విజిట్స్" కార్యక్రమంనీ నేడు గురువారం నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో విరపాపన కుంట గ్రామ సమస్యలను తెలపాలని, ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక తహసిల్దార్ వై సరస్వతి ఒక ప్రకటనలో కోరారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రజల రెవెన్యూ సమస్యలను గ్రామ స్థాయిలోనే వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం "వన్ మంత్ - వన్ విలేజ్ - ఫోర్ విజిట్స్ అనే కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ కార్యక్రమానికి సంబంధించిన తాజా వివరాలు రెవెన్యూ సమస్యలను గ్రామ సచివాలయాల వద్దే పరిష్కరించి, ప్రజలకు మెరుగైన సేవలను అందించడం, నెలకు ఒక గ్రామాన్ని ఎంచుకుని, ఆ నెలలో 4 సార్లు అధికారుల బృందం పర్యటించి, సమస్యలను పరిష్కరిస్తుంది. భూ సమస్యలు, రేషన్ కార్డు, పింఛన్ వంటి సచివాలయ సేవలకు సంబంధించిన సమస్యలకు ఈ కార్యక్రమంలో పరిష్కారం లభిస్తుంది. ఈ కార్యక్రమం ద్వారా గ్రామ, వార్డు సచివాలయాల పనితీరును కూడా పర్యవేక్షిస్తారు.



## కార్యకర్తలతో ముఖాముఖి సమావేశంలో ఎమ్మెల్యే అబ్జర్వర్

**ప్రజాభూమి ప్రతినిధి - కూనవరం**

మండలంలోని స్థానిక భాస్కర్ సినిమా హాల్లో ఉదయ భాస్కర్ సినిమా హాల్లో పార్టీ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశంలో మండల టిడిపి అధ్యక్షుడు యడవల్లి భాస్కరరావు అధ్యక్షతన ఈ సమావేశానికి హాజరైన రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి అబ్జర్వర్ కొల్లుబోయిన శ్రీనివాస యాదవ్ వేదికను అలంకరించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పోలవరం నిర్వాసితులను అన్యాయం చేశారని మీకు మేము చేసేది ఏమీ లేదు అంతా కేంద్రమే చూసుకుంటుంది మీ భూములకు 5 లక్షల రూపాయలు ఇస్తాను అంటూ కల్లబొల్లి మాటలు చెప్పి నేడు పోలవరం నిర్వాసితుల గురించి మాట్లాడుతున్నారు వారు పోలవరం నిర్వాసితుల గురించి మాట్లాడే హక్కు లేదు అని వారు తెలియజేశారు అలాగే మండలంలోని అనేక గ్రామాల నుండి సుమారు 60 కుటుంబాలు కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై పార్టీలోకి చేరడం జరిగింది. పోలవరం నిరాశకులకు ఎటువంటి ఇబ్బంది కలక్కుండా ప్రతి ఒక్కరిని నిర్వాసితులుగా గుర్తిస్తామని రానున్న రెండో విడతలో ప్రతి ఒక్క గ్రామాన్ని కూడా నిర్వాసిత గ్రామాలుగా గుర్తిస్తామని మన కార్యకర్తలు నాయకులు ప్రతి గ్రామం తిరుగుతూ వారి సమస్యలను తెలుసుకొని మాకు తెలియజేయాలని అలాగే పరిష్కరించే విధంగా చూడాలని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పొడియం అప్పారావు ఉపాధ్యక్షులు చిలకాని ఉమామహేశ్వరరావు మాజీ మండల అధ్య క్షులు బరపాటి ప్రకాష్ రావు క్లస్టర్ ఇంచార్జ్ మోసం రాము కో క్లస్టర్ షేక్ రసూల్ మాజీ మండల అధ్యక్షులు ప్రేమ్చంద్ మహిళా అధ్యక్షురాలు ధనలక్ష్మి మాజీ జడ్పిటిసి కన్యకా పరమేశ్వరి తెలుగు రైతుకు అధ్యక్షులు ఇంటి భాస్కర్ రావు మండల కోశాధికారి సోమక సత్యనారాయణ ఆర్గనైజ్ సెక్రటరీ మడకం చిన్ని చలికాని వెంకటలక్ష్మి ఎస్సీ సెల్ బర్ల నాగరాజు బీసీ సెల్ ముప్పిన బోయిన నాగ రాజు ఎస్టీ సెల్ సర్వేశ్వరరావు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## స్వచ్ఛ పదం కార్యక్రమంలో చెత్త నిర్మూలన



**ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛ పదం కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆగిరిపల్లి నుండి ఈదులగూడెం వెళ్లే మార్గంలో ప్లైవుడ్ ఫ్యాక్టరీ సమీపంలో రహదారి పక్కన పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించారు. అలాగే ఆగిరిపల్లి గ్రామంలో ఉన్న శ్రీ శ్రీ దుగ్గిరాల బాల రావమ్మ అమ్మవారి ఆలయం సమీపంలోని ఫీడర్ చెరువు కట్ట వద్ద రహదారి పక్కన ఉన్న చెత్తను కూడా శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అబ్దుల్ సలాం, ఆనంద్ బాబు, ఇన్‌చార్జి పంచాయతీ కార్యదర్శి లక్ష్మి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో అబ్దుల్ సలాం మాట్లాడుతూ స్వచ్ఛ పదం కార్యక్రమం ద్వారా గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రజల్లో అవగాహన పెంపొందించి, పరిశుభ్రమైన వాతావరణాన్ని సృష్టించడం లక్ష్యమని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను శుభ్రంగా ఉంచేందుకు సహకరించాలని ఆయన కోరారు.

## విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటు

**- కేంద్ర గెజిట్ విడుదలపై హర్షం**



**ప్రజాభూమి ప్రతినిధి - కొత్తపేట**

ఆంధ్రప్రదేశ్ ప్రజల చిరకాల స్వప్నం సాకారం దిశగా కీలక ముందడుగు పడింది. విశాఖ పట్నం కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ (సౌత్ కోస్ట్ రైల్వే జోన్) ఏర్పాటు చేస్తూ కేంద్ర ప్రభుత్వం అధికారిక గెజిట్ విడుదల చేయడం రాష్ట్రవ్యాప్తంగా హర్షణీయంగా మారింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం మాట్లాడుతూ, ఈ జోన్‌కు సంబంధించిన అధికారిక కార్యకలాపాలు 2026 జూన్ 1 నుంచి ప్రారంభం కానున్నట్లు వెల్లడిం చారు. ఈ కొత్త జోన్‌ను ప్రస్తుతం ఉన్న ఈస్ట్ కోస్ట్, సౌత్ సెంట్రల్ రైల్వే జోన్ల నుంచి విభజిస్తూ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కొత్తగా ఏర్పడుతున్న ఈ జోన్ పరిధిలో గుంతకల్, గుంటూరు, విజయవాడ డివిజన్లు చేర్చబడతాయి. అలాగే వాల్తేరు డివిజన్‌ను విభజించి విశాఖ డివిజన్‌గా మార్చనున్నట్లు సమాచారం. ఈ నిర్ణయం ద్వారా రాష్ట్రంలో ముఖ్యంగా ఉత్తరాంధ్ర ప్రాంతంలో పారిశ్రామిక అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని, రైల్వే వ్యవస్థ బలోపేతం అవుతుందని అభిప్రాయపడ్డారు. ఈ చర్య రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి కూడా దోహదపడుతుందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల విజ్ఞప్తిని గౌరవిస్తూ ఈ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌కు పాలూరి ధన్యవాదాలు తెలిపారు. ఈ నిర్ణయం రాష్ట్రఅభివృద్ధిలో కీలకమైలురాయిగా నిలుస్తుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## తిరుపతిలో వాడపల్లి దేవస్థానం ప్రతినిధుల పర్యటన

**అభివృద్ధి కార్యక్రమాలపై టీటీడీ చైర్మన్‌తో చర్చలు**

**ప్రజాభూమి ప్రతినిధి - కొత్తపేట**



వాడపల్లి దేవస్థానం అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై ముఖ్య అధికారులతో చర్చించేందుకు దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకటరాజు ఆధ్వర్యంలో ప్రతినిధుల బృందం తిరుపతిలో పలువురు ప్రముఖులను మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు తో కలిసి, టీటీడీ దేవస్థాన వ్యవహారాలపై కీలక పాత్ర పోషిస్తున్న బొల్లినేని రాజగోపాల్ నాయుడు ను మర్యాదపూర్వకంగా కలిసి, వాడపల్లి దేవస్థానం అభివృద్ధికి సంబంధించిన అంశాలను వివరించారు. దేవాలయ సౌకర్యాల విస్తరణ, భక్తులకు మెరుగైన సేవలందించడం వంటి అంశాలపై చర్చలు జరిగినట్లు సమాచారం. అనంతరం టీటీడీ ట్రస్ట్ బోర్డు సభ్యుడు జ్యోతుల నెహ్రూ ను కూడా బృందం కలిసింది. ఈ సందర్భంగా వాడపల్లి దేవస్థానం తరఫున శ్రీ స్వామివారి ప్రసాదాలను అందజేసి ఆశీర్వాదాలు పొందారు. దేవస్థానం అభివృద్ధి దిశగా తీసుకోవాల్సిన చర్యలు, భవిష్యత్ ప్రణాళికలపై ఈ భేటీలు సానుకూల వాతావరణంలో సాగినట్లు దేవస్థానం వర్గాలు తెలిపాయి. భక్తులకు మరింత సౌకర్యాలు కల్పించేందుకు త్వరలోనే మరిన్ని కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.

## వన్ మంత్ - వన్ విలేజ్ - ఫోర్ విజిట్స్" కార్యక్రమంలో పాల్గొన్న జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్

**ప్రజాభూమి ప్రతినిధి - కాకినాడ రూరల్**



కరప మండలం, పాత్రల గడ్డ గ్రామంలో బుధవారం నిర్వహించిన "ఒక నెల - ఒక గ్రామం - నాలుగు సందర్శనలు" కార్యక్రమానికి కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజల నుండి రెవెన్యూ, సర్వే సంబంధిత అర్జీలను సేకరించారు. ఈ సందర్భంగా జేసీ అపూర్వ భరత్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం "ఒక నెల - ఒక గ్రామం - నాలుగు సందర్శనలు" కాకినాడ జిల్లాలో నేటి నుంచి ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం గ్రామ స్థాయిలో ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సంబంధించి ప్రజల నుంచి 05 అర్జీలు అందాయన్నారు. వీటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గ్రామ స్థాయిలో ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు నేరుగా అధికారులను కలుసుకునే అవకాశం లభిస్తుందని, ఫిర్యాదుల పారదర్శకంగా, వేగం పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. గ్రామంలో సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు జేసీ ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో కరప తహసీల్దార్ టి. దుర్గాప్రసాద్, ఎంపీడీవో జె. శ్రీనివాసరావు ఇతర అధికారులు, సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## యువత సోషల్ మీడియా చెడు అలవాట్లుకు దూరంగా ఉండాలి



ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

పోచవరం గ్రామంలో యువతను ఒక వేదికపైకి తీసుకువచ్చే లక్ష్యంతో యూత్ కనెక్టింగ్ ప్రోగ్రామ్ తాళ్లపూడి ఎస్.ఐ టి. రామకృష్ణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువకులు, గ్రామ పెద్దలు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్.ఐ రామకృష్ణ మాట్లాడుతూ యువత సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలన్నారు. యువతలో నైతిక విలువలు, బాధ్యతాభావం పెంపొందించుకోవాలని సూచించారు. అలాగే యువతను చెడు అలవాట్ల నుండి దూరంగా ఉండాలని, విద్య, క్రీడలు మరియు సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని ప్రోత్సహించారు. గ్రామ అభివృద్ధికి యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గ్రామంలో సామాజిక అవగాహన, శాంతి భద్రతల పరిరక్షణ మరియు యువత ఐక్యతపై చర్చలు జరిగాయి.

## ట్రాఫిక్ పోలీసులకు హెల్మెట్లు పంపిణీ చేసిన కాకినాడ జిల్లా ఎస్పీ బిందుమాధవ్



ప్రజాభూమి ప్రతినిధి-కాకినాడ

జిల్లా పోలీసు కార్యాలయం నందు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్, చేతుల మీదుగా ట్రాఫిక్ సిబ్బందికి హెల్మెట్ల పంపిణీ కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించబడింది. విధి నిర్వహణలో భాగంగా పోలీసులు ప్రజలకు ఆదర్శంగా నిలవాలనే ఉద్దేశంతో ట్రాఫిక్-1 , 2 స్టేషన్ల సిబ్బందికి హెల్మెట్లను అందజేయడంతో పాటు, ఎండ తీవ్రత నుండి రక్షణ కోసం ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. అనంతరం, హెల్మెట్ ఆవశ్యకతపై ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు కాకినాడ ఏఎస్పీ మనీష్ దేవరాజ్ పాటిల్, ఐపీఎస్ నేతృత్వంలో పట్టణంలోని ప్రధాన జంక్షన్ల మీదుగా ట్రాఫిక్ పోలీసులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. "హెల్మెట్ ధరిద్దాం -- ప్రాణాలు కాపాడుకుందాం" అనే నినాదంతో సాగిన ఈ ర్యాలీలో వాహనదారులు మరియు వెనుక కూర్చునే వ్యక్తులు కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యతని ప్రజలకు అవగాహన కల్పించారు. పోలీసు సిబ్బందికి హెల్మెట్లు పంపిణీ కొరకు సహకరించిన కాకినాడ హోండా షోరూం, బజాజ్, టీవీఎస్, రాయల్ ఎన్ఫీల్డ్, హీరో హోండా, స్టార్ అండ్ స్టార్ షోరూంల యాజమాన్యాన్ని, అలాగే పాకెట్స్ అందజేసిన అన్నమ్మ ఘాటీ మెడికల్ అసోసియేషన్ వారిని ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ (ఏఆర్) అడిషనల్ ఎస్ ఎస్ శ్రీనివాసరావు, కాకినాడ సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ పాటిల్ దేవ్ రాజ్ మనీష్, ఐపిఎస్., ఎస్బి డి ఎస్ పి కెవివి సత్యనారాయణ, కాకినాడ (ఏ ఆర్) డి ఎస్ వి.జి. శ్రీహరి రావు, ట్రాఫిక్ - 1 ఇన్స్పెక్టర్ ఎన్ రమేష్, ట్రాఫిక్ - 2 ఇన్స్పెక్టర్ డి రామారావు, ట్రాఫిక్ ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# వినూత్న పాలనతో నెల్లూరు జిల్లాలో కనిపిస్తున్న మార్పు

- గ్రామాల నుంచి పరిశ్రమల దాకా అన్నింటా కలెక్టర్ మార్క్
- సంక్షేమం, అభివృద్ధి, జవాబుదారీతనంతో సమతుల్య పాలన





ప్రజా భూమి ప్రతినిధి-నెల్లూరు

వినూత్న ఆలోచనలు, జవాబుదారీతనం, వేగవంతమైన నిర్ణయాలతో నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అతి తక్కువ కాలంలోనే జిల్లాలో స్పష్టమైన మార్పులు తీసుకువస్తున్నారు. ఎనిమిది నెలల క్రితం బాధ్యతలు స్వీకరించిన ఆయన గ్రామీణ స్థాయి పాలనను బలోపేతం చేస్తూనే, అభివృద్ధి కార్యక్రమాలకు వేగం పెంచుతున్నారు. జిల్లా కలెక్టర్ పదవి సివిల్ సర్వీసెస్ అభ్యర్థులు కలగనే అత్యున్నత లక్ష్యాల్లో ఒకటి. ఆ బాధ్యతల్లోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఉపయోగపడేలా పని చేసి ప్రత్యేక గుర్తింపు పొందడం కొద్దిమందికే సాధ్యం. ఆ దిశగా హిమాన్షు శుక్లా వేగంగా ముందుకు సాగుతున్నారు. బాధ్యతలు చేపట్టిన తొలి రోజుల నుంచే ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టారు. పీజీఆర్ఎస్‌లో వచ్చిన మొదటి అర్జీకే వేగంగా స్పందించి, కావలి ప్రాంతానికి చెందిన ఒక మహిళ గృహ సమస్యను పరిష్కరించారు. దీంతో ప్రజల్లో ప్రభుత్వంపై విశ్వాసం మరింత పెరిగింది.

**పరిశ్రమలకు కొత్త ఊపు**

హిమాన్షు శుక్లా నేతృత్వంలో నెల్లూరు జిల్లాలో పారిశ్రామిక రంగానికి కొత్త ఊపు వచ్చింది. పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షించేలా భూములను సిద్ధం చేస్తున్నారు. దుత్తలూరు మండలం రాచవారిపల్లిలో రూ.3,000 కోట్లతో డిఫెన్స్ తయారీ పరిశ్రమ ఏర్పాటుకు భూసేకరణ వేగంగా సాగుతోంది. ఈ పరిశ్రమలో క్షిపణులు, రాకెట్లు, లాంచర్లు తయారు చేయనున్నారు. మనుబోలు మండలం మడమనూరులో శ్యామ్ మెటాలిక్స్ పరిశ్రమ పనులు కూడా ముందుకు సాగుతున్నాయి. మరోవైపు ఇఫ్కో కిసాన్ సెజ్‌లోకి కొత్త పెట్టుబడులు వస్తున్నాయి. టాటా పవర్ రెన్యువబుల్ ఎనర్జీ లిమిటెడ్ రూ.6,500 కోట్లతో సౌర విద్యుత్ ప్రాజెక్టు ఏర్పాటు చేయనుంది. దీని ద్వారా 2028 నాటికి సుమారు వెయ్యి మందికి ప్రత్యక్ష ఉపాధి లభించనుంది.

**'పల్లె వీక్షణం'తో గ్రామాల వైపు పాలన**

గ్రామీణ పాలనను మరింత బలోపేతం చేయడానికి "పల్లె వీక్షణం" కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతి వారం ఒక గ్రామాన్ని జిల్లా స్థాయి అధికారులతో కలిసి సందర్శిస్తూ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలును పరిశీలిస్తున్నారు. ఉపాధి హామీ పనులు, అంగన్‌వాడీ కేంద్రాలు, వ్యవసాయ క్షేత్రాలను పరిశీలిస్తూ గ్రామస్తులతో నేరుగా మాట్లాడుతున్నారు. ఇప్పటికే ఆత్మకూరు, దగదర్తి, సీతారామపురం, ఉదయగిరి మండలాల్లో ఈ కార్యక్రమం నిర్వహించారు.

**'చాంపియన్ ఫార్మర్స్'తో వ్యవసాయానికి కొత్త దిశ**

వ్యవసాయ రంగంలో "చాంపియన్ ఫార్మర్స్" కార్యక్రమం మంచి ఫలితాలు ఇస్తోంది. సుమారు 700 మంది రైతులను ఎంపిక చేసి సహజ వ్యవసాయం, సమగ్ర కీటక నియంత్రణ పద్ధతుల్లో శిక్షణ ఇచ్చారు. బహుళ పంటల సాగు, ప్రీ-మాన్సూన్ డ్రై సోయింగ్ వంటి పద్ధతులను అవలంబించడం వల్ల రైతులకు దిగుబడులు పెరిగి, ఖర్చులు తగ్గుతున్నాయి. వ్యవసాయ శాఖ సహకారంతో ఫెరోమోన్ ట్రాప్స్, లైట్ ట్రాప్స్ వినియోగం పెంచుతున్నారు. దీని వల్ల రసాయన మందుల వినియోగం తగ్గి, భూగడ, వరి, జొన్న వంటి పంటల్లో మంచి ఫలితాలు కనిపిస్తున్నాయి. ఇది ఇతర రైతులకు కూడా ఆదర్శంగా మారుతోంది.

**ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యం**

జిల్లా పాలనలో ఉద్యోగుల సంక్షేమానికీ ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న పదోన్నతుల ఫైళ్లను పరిష్కరిస్తూ వందలాది మంది ఉద్యోగులకు లాభం చేకూరుస్తున్నారు. మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు కారుణ్య నియామకాల ద్వారా పెద్ద సంఖ్యలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారు. ఉద్యోగుల సమస్యలను వినడానికి ప్రతి నెల మూడో శనివారం ప్రత్యేక గ్రీవెన్స్ డే నిర్వహిస్తున్నారు. మొత్తానికి, వినూత్న ఆలోచనలు, పరిపాలనా చురుకుదనం, సమగ్ర అభివృద్ధి-ఈ మూడు లక్షణాలతో హిమాన్షు శుక్లా నెల్లూరు జిల్లాను మంచి ప్రభుత్వ పాలనకు ఒక ఉదాహరణగా నిలబెడుతున్నారు.

## ఎమ్మెల్యే దృష్టికి విఆర్ పురం మండల సమస్యలు



ప్రజాభూమి, ప్రతినిధి-వి.ఆర్.పురం.

మండలంలోని ప్రధాన సమస్యలను రంపచోడవరం నియోజకవర్గ శాసనసభ్యురాలు మిరియాల శిరీషా దేవికి వివరించానని జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయి కృష్ణ తెలిపారు. బుధవారం తమ నివాసానికి (స్వగృహానికి) ఆయన సాదరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో నెలకొన్న ప్రధాన సమస్యలు, పోలవరం నిర్వాసితులు పడుతున్న ఇబ్బందులు పరిష్కరించాలని, కోరామని, కూటమి పార్టీకి సంబందించిన కొన్ని ముఖ్యమైన సమస్యలు తమ దృష్టికి తీసుకెళ్లామని అన్నారు. ముఖ్యంగా త్రాగునీటి సమస్యలు అన్నవరం వంతెన, రాబోవు వర్షాభావ పరిస్థితులు దృష్టిలో ఉంచుకొని ముందుకు వెళ్లేందుకు సహాకరించాలని విజ్ఞప్తి చేశామన్నారు. కల్మషం లేకుండా ప్రజాసేవచేస్తే ప్రజాభిమానం తప్పకుండా ఉంటుందని అన్నారు. రేఖపల్లి పి.హెచ్.సి లో పిల్లలు డాక్టర్ ని ఏర్పాటు చేయాలని సూచించారు. పోలవరం నిర్వాసితుల సమస్యల పరిస్కారానికి మీవంతు సహాయ సహకారాలు అందించాలని, ఎవ్వరినీ నొప్పించకుండా పరిహారం, ఆర్ఆర్ ఇవ్వాలని కోరామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల కమిటీ సభ్యులు బాగుల ప్రమీల రాణి, బాగుల అంజన్ రావు, పెదపెట్ల పవన్ కళ్యాణ్, మాచర్ల వేణుబాబు, ముంజపు సాయిరాం,మాదిరెడ్డి శ్రీనివాస్, ముంజపు శ్రీరామ్, అల్లాడ శ్యామ్, కొత్తూరి శేషు, ముత్యాల దుర్గాప్రసాద్, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల శాతం పెంచేందుకు

## ఎన్రోల్మెంట్ డ్రైవ్ నిర్వహించాలి.

-కాజులూరు ఎంపీడీవో రాంబాబు.

ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు.

పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థుల స్థానంలో విద్యార్థులను భర్తీ చేసేందుకు ఎన్రోల్మెంట్ డ్రైవ్ చేయాలని కాజులూరు ఎంపీడీవో జె. రాంబాబు విద్యాశాఖ అధికారులకు సూచించారు బుధవారం కాజులూరు మండల పరిషత్ కార్యాలయం నందు ఉదయం 11 గంటలకు నిర్వహించిన సమావేశంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జె. రాంబాబు మాట్లాడుతూ బడిలో పిల్లల నమోదు పెంచడంతోపాటు ఇటివల 10 వ తరగతి పరిక్షల్లో ఉత్తీర్ణులు అయి, ఉన్నత తరగతులకు వెళ్తున్న విద్యార్థులకు సమానంగా మండల పరిధిలో సుమారు 610 మందిని కొత్తగా ఎన్రోల్ చేయడానికి అనుగుణంగా ఎన్రోల్ మెంట్ డ్రైవ్ లను నిర్వహించాలన్నారు . అలాగే 10 వ తరగతి నందు ఉత్తీర్ణులు కాలేకపోయిన విద్యార్థులు అందరిని పరిక్షలలో ఉత్తీర్ణులు చేయడానికి నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను పర్యవేక్షణ చేయాల్సిందిగా మండల విద్యాధికారి జాన్, సి.ఆర్.పి.లు, ఐ.సి.డి.యస్ సిబ్బంది , మండలంలో గల వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషనల్ అసిస్టెంట్స్ కి ఆదేశాలు జారి చేస్తూ, కాకినాడ జిల్లా కలెక్టర్, ఆదేశాల మేరకు గత సంవత్సరం విద్యార్థుల సంఖ్య కంటే కనీసం 10 మందిని అదనంగా ప్రతి స్కూల్ లో ఎన్రోల్ మెంట్ పెంచాలని ఈ సందర్భంగా ఎంపీడీవో రాంబాబు సూచించారు.

## గంజాయి పట్టివేత నలుగురు నిందితులు రిమాండ్

-6 కేజీల గంజాయి విలువ 30000/-

ప్రజా భూమి ప్రతినిధి-కూనవరం



మండలంలోని మంగళవారం సాయంత్రం పోలీస్ శాఖ వారికి డొంకరాయి చింతూరు విఆర్ పురం మీదుగా మండలంలోకి గంజాయి వస్తుంది పై అధికారుల సమాచారం శబరి బ్రిడ్జిపై స్థానిక తాసిల్దార్ వి ఆర్ ఓ సమక్షంలో ఇంచార్జ్ ఎస్ఐ సాదిక్ వాహనాలు తనిఖీ చేస్తూ ఉండగా రెండు ద్విచక్ర వాహనాలపై నలుగురు వ్యక్తులు వారి బ్యాగులను తనిఖీ చేయగా సుమారు 30 వేల రూపాయల విలువగల 6 కేజీల గంజాయి బయటపడింది నలుగురు వ్యక్తులు గోదావరి పడవ దాటించి పశ్చిమగోదావరి జిల్లా మీదుగా ఎగువ ప్రాంతాలకు తరలించాలని అనుకున్నారు పోలీసులు చాకచక్యంతో వారిని అదుపులోకి తీసుకోవడం జరిగింది. వారు ఒకరు శివరాత్రి వీర వెంకట దుర్గాప్రసాద్ ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం రెండోవాడు శివరాత్రి వెంకటేష్ ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మూడోవాడు కురసం వీర ప్రసాద్ పోలవరం జిల్లా అడ్డతీగల మండలం దాన్యం పాలెం నాలుగోవాడు తోట నాగేశ్వరరావు ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం కృష్ణారాం వీరిని అదుపులో తీసుకొని వీరి వద్దనుండి నాలుగు సెల్ ఫోన్ లు 950 రూపాయలు నగదు స్వాధీనం పట్టుకొని ఎటపాక సర్కిల్ ఇన్స్పెక్టర్ కన్నపురాజు ఆధ్వర్యంలో వారిని రిమాండ్ కి తరలించడం జరిగింది అని పోలీస్ శాఖ వారు తెలియజేసారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నది తాసిల్దార్ సిబ్బంది పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# వైద్యరంగంలో సత్ఫలితాలు ఇస్తున్న విప్లవాత్మక మార్పులు

### కాకినాడ ప్రభుత్వ హాస్పిటల్ ప్రగతిపై మంత్రి సత్యకుమార్ యాదవ్ హర్షం

ప్రజాభూమి ప్రతినిధి – కాకినాడ

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ బుధవారం కాకినాడ జీజీహెచ్ ను సందర్శించారు. ఆయన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్, కాకినాడ పట్టణ శాసన సభ్యులు వనమాడి కొండబాబు, ఎమ్మెల్సీ పేరాబత్తు రాజశేఖరం ఇతర ప్రజాప్రతినిధులు, జీజీహెచ్ వైద్య అధికారులతో కలిసి జీజీహెచ్ లోని ఈఎస్టీ బ్లాకులోని డీ ఎడిక్షన్ వార్డును పరిశీలించారు. వాటిలో చికిత్స పొందుతున్న వారితో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం క్లినికల్ లాబరేటరీ బ్లాక్ లోని ఎస్.పీ.ఎం బ్లాక్ లో జిజిహెచ్ కు సంబంధించిన వివిధ విభాగాల హెచ్వోడీలు, ఆర్ఎంపీ ఫ్యాకల్టీల ఇతర వైద్య అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. తాను మంత్రి అయిన మొదటి మూడు నెలల్లోనే కాకినాడ రావాలని ప్లాన్ చేసినప్పటికీ, అప్పట్లో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగా వీలుపడలేదని గుర్తు చేసుకున్నారు. గత ప్రభుత్వ హయాంలో కేంద్రం మంజూరు చేసిన నిధులను దారి మళ్లించారని, ముఖ్యంగా కాకినాడ ఆర్ఎంసికి రావాల్సిన రూ. 55 కోట్ల నిధులను రాయలసీమలోని ఒక కాలేజీకి మళ్లించడం ఈ నియోజకవర్గంపై గత పాలకుల 'సవతి ప్రేమ'కు నిదర్శనమని విమర్శించారు. అయితే, ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి పర్యవేక్షణ, ఐవిఆర్ఎస్ ద్వారా తీసుకుంటున్న పారదర్శక ఫీడ్‌బ్యాక్ వల్ల వైద్య వ్యవస్థలో జవాబుదారీతనం పెరిగిందని, గతంలో 60 శాతంగా ఉన్న ప్రజల సంతృప్తి స్థాయి ఇప్పుడు 75 శాతానికి చేరిందని వెల్లడించారు. కాకినాడ ఆసుపత్రి అభివృద్ధిని గణాంకాలతో వివరిస్తూ, గత క్యాలెండర్ ఇయర్‌తో పోలిస్తే ఓపీ సేవలు సుమారు 26,000 పెరిగాయని, మేజర్ సర్జరీలు 300, మైనర్ సర్జరీలు 4,000 మేర పెరిగాయని మంత్రి తెలిపారు. అన్నిటికన్నా ముఖ్యంగా దయాగ్నోస్టిక్ ఇన్వెస్టిగేషన్ల సంఖ్య 8.67 లక్షల నుండి ఏకంగా 20.68 లక్షలకు పెరిగిందని, ఇది వైద్య సిబ్బంది నిరంతర కృషికి నిదర్శనమని కొనియాడారు. కేవలం ఈ ఒక్క ఏడాదిలోనే కాకినాడకు 46 మంది అసిస్టెంట్, అసోసియేట్ ప్రొఫెసర్లను నియమించామని, రాష్ట్రవ్యాప్తంగా 8,600 నియామకాలు చేపట్టామని చెప్పారు. 2027 చివరి నాటికి రాష్ట్రంలోని ఏ ప్రాథమిక లేదా ఏరియా ఆసుపత్రిలోనూ ఒక్క ఖాళీ కూడా ఉండకూడదనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని, ఇందుకోసం వాక్-ఇన్ ఇంటర్వ్యూలు, లాటరల్ ఎంట్రీ వంటి విధానాలను అనుసరిస్తున్నామని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్త ఆరోగ్య సంరక్షణపై మాట్లాడుతూ.. ఈ నెల 14వ తేదీన కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జె.పి. నడ్డా గారు రాష్ట్రానికి రానున్నారని, రూ. 600 కోట్లతో నిర్మించిన 24 క్రిటికల్ కేర్ బ్లాకులు, 19 ఐపీహెచ్ఎల్ )ల్యాబుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు జరగనున్నాయని తెలిపారు. రాబోయే రోజుల్లో 'సంజీవిని' డిజిటల్ ప్లాట్‌ఫారమ్ ద్వారా ప్రతి ఒక్కరికీ వ్యక్తిగత డిజిటల్ హెల్త్ రికార్డులను అందుబాటులోకి తెస్తామని, 104 సేవల ద్వారా ఇంటి వద్దకే 47 రకాల పరీక్షలను చేరవేస్తామని వివరించారు. ముఖ్యంగా క్యాన్సర్ రహిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ఉచిత పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి రూ. 25 లక్షల వరకు ఉచిత చికిత్స అందిస్తున్నామని చెప్పారు. డెమోగ్రాఫిక్ డివిడెండ్ సాధించే దిశగా పాపులేషన్ మేనేజ్‌మెంట్ ఫ్రేమ్‌వర్క్‌ను కూడా అమలు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు.

వైద్య సిబ్బందికి దిశానిర్దేశం చేస్తూ.. తాము కేవలం సగం దారిని మాత్రమే దాటామని, ప్రజల సంతృప్తిని 95 శాతానికి తీసుకెళ్లడమే లక్ష్యమని మంత్రి చెప్పారు. బదిలీలు, డెప్యూటేషన్ల కోసం ఒత్తిడి తేవడం కంటే, క్షేత్రస్థాయిలో పేదవాడికి వైద్యం అందడమే ముఖ్యమని హితవు పలికారు. రాజమండ్రి వంటి చోట్ల గతంలో మార్చురీల్లో ఫ్రీజర్ల కోసం కూడా డబ్బులు వసూలు చేసే దారుణ పరిస్థితులు ఉండేవని, ఇప్పుడు అలాంటి వాటికి తావులేకుండా పటిష్టమైన చర్యలు తీసుకున్నామని తెలిపారు. రాజకీయ నాయకులైనా, అధికారులైనా మనమంతా ప్రజా సేవకులమని గుర్తుంచుకోవాలని, పటిష్టమైన ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ గారు మాట్లాడుతూ.. కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో వైద్య సేవలను మరింత బలోపేతం చేసేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నట్లు వెల్లడించారు. జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ఈ కొద్ది కాలంలోనే ఆసుపత్రిలోని అన్ని విభాగాల వారీగా ఉన్న అవసరాలను, మౌలిక సదుపాయాల కొరతను క్షుణ్ణంగా పరిశీలించామని చెప్పారు. ఆసుపత్రిలో అత్యంత ప్రతిభావంతులైన వైద్యులు, సర్జన్లు ఉన్నారని, వారికి అవసరమైన అత్యాధునిక పరికరాలను సమకూర్చడంపై ప్రత్యేక దృష్టి సారించామని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే సీఎస్ఆర్ నిధులు మరియు ఇతర ప్రభుత్వ సంస్థల సహకారంతో న్యూరో సర్జరీ వంటి విభాగాలకు అవసరమైన మైక్రోస్కోప్ పరికరాలను



మొబిలైజ్ చేస్తున్నట్లు సానుకూలంగా వివరించారు. ఆసుపత్రిలో పెరుగుతున్న రోగుల రద్దీని అధిగమించేందుకు సుమారు రూ. 35 కోట్లతో ఒక కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం ఉన్న 1,155 బెడ్ల సామర్థ్యానికి మించి దాదాపు 1,800 మంది రోగులకు వైద్యులు సేవలందిస్తున్నారని, ఈ ఒత్తిడిని తగ్గించేందుకు ఎమ్మెల్యే గారు సూచించిన విధంగా టీబీ బ్లాక్ ప్రాంగణంలో కొత్త నిర్మాణాలను చేపట్టడం ద్వారా ఓపీ రద్దీని పూర్తిగా నియంత్రించవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే ఐదేళ్ల కాలంలో ప్రతి ఏటా నిధులను కేటాయించుకుంటూ ఆసుపత్రి మరియు మెడికల్ కాలేజీ అవసరాలన్నింటినీ పూర్తిస్థాయిలో తీర్చే దిశగా అడుగులు వేస్తున్నామని మంత్రి గారికి వివరించారు.

కాకినాడలోని వైద్యుల నైపుణ్యాన్ని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. గతంలో 50 శాతం పైగా కాలిన గాయాలైన బాధితులను ప్రైవేట్ ఆసుపత్రులకు పంపాల్సి వచ్చేదని, కానీ ఇక్కడి వైద్యులు 75 శాతం కాలిన గాయాలున్న రోగులను కూడా కాపాడి వారి ప్రాణాలను నిలబెట్టడం గొప్ప విషయమని కొనియాడారు. ఇక్కడ పనిచేస్తున్న డాక్టర్లు అత్యంత సమర్థులని, వారికి ప్రభుత్వం నుంచి కేవలం పరికరాలు మరియు ఖాళీ పోస్టుల భర్తీ రూపంలో స్వల్ప మద్దతు లభిస్తే అద్భుతమైన ఫలితాలు సాధించగలరని ధీమా వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధుల సహకారం, మంత్రి గారి ప్రోత్సాహంతో కాకినాడ ఆసుపత్రిని అత్యుత్తమ వైద్య కేంద్రంగా తీర్చిదిద్దుతామని కలెక్టర్ హరేంధిర ప్రసాద్ గారు భరోసా ఇచ్చారు.

ఈ సమావేశంలో ఎమ్మెల్యే వనమాడి కొండబాబు గారు మాట్లాడుతూ.. కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి ని రాష్ట్రంలోనే తలమానికంగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని హర్షం వ్యక్తం చేశారు. గతంలో తెలుగుదేశం హయాంలోనే ఆసుపత్రి అభివృద్ధికి గట్టి పునాదులు పడ్డాయని, ఇప్పుడు మళ్ళీ అదే స్ఫూర్తితో మంత్రి సత్యకుమార్ బాధ్యతలు చేపట్టిన వెంటనే జిల్లాల పర్యటనలు చేస్తూ క్షేత్రస్థాయి పరిస్థితులను స్వయంగా సమీక్షించడం శుభపరిణామమని కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కాకినాడ ఆసుపత్రికి పూర్వవైభవం రాబోతుందని ధీమా వ్యక్తం చేశారు. ఆసుపత్రికి వస్తున్న రోగుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో, మౌలిక సదుపాయాల కల్పనపై ఎమ్మెల్యే గారు మంత్రికి సానుకూల ప్రతిపాదనలు చేశారు. రోడ్డుకు అవతలి వైపు ఉన్న టీబీ ఆసుపత్రి ప్రాంగణాన్ని ఆధునీకరించి, అక్కడ కొత్త బ్లాకులు లేదా ఓపీ విభాగాన్ని ఏర్పాటు చేయడం ద్వారా ప్రధాన ఆసుపత్రిలో రద్దీని గణనీయంగా తగ్గించవచ్చని సూచించారు. రెండు ప్రాంగణాలను కలుపుతూ ఒక 'ఫ్లైఓవర్' నిర్మించడం ద్వారా రోగులు, సిబ్బంది సులభంగా రాకపోకలు సాగించేలా ప్రణాళికలు రూపొందించాలని కోరారు. ఆసుపత్రిని అన్ని రకాలుగా ఆధునీకరించి, పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వెల్లడించారు. మానవతా దృక్పథంతో ప్రభుత్వం చేపట్టిన పలు కార్యక్రమాలను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. ఆసుపత్రికి వచ్చే రోగుల సహాయకులకు ఇస్కాన్ ద్వారా కేవలం రూ. 10లకే నాణ్యమైన భోజనం అందించడం గొప్ప విషయమని, ప్రజలు కూడా తమ శుభకార్యాల సందర్భంగా ఈ భోజన వితరణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనాలంటే కూటమి ప్రభుత్వం సుదీర్ఘకాలం కొనసాగాల్సిన అవసరం ఉందని, అప్పుడే విద్య, వైద్య రంగాల్లో ఆశించిన ఫలితాలు వస్తాయని ఆకాంక్షించారు. ఉమ్మడి గోదావరి జిల్లాలతో పాటు పొరుగు జిల్లాల ప్రజలకు కూడా ఆశాదీపమైన ఈ ఆసుపత్రిని అత్యుత్తమ వైద్య కేంద్రంగా మారుస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్పర్సన్ వేటుకూరి ఎవిఎస్ సూర్యనారాయణ రాజు, ఎంఎల్సీ పేరాబత్తుల రాజశేఖరం, ఆర్ఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ విష్ణువర్ధన్, డీఎంహెచ్ఓ డా జె.నరసింహ నాయక్, జీజీహెచ్ ఇన్చార్జి సూపరింటెండెంట్ డాక్టర్. శ్రీనివాసన్, ఎన్టీఆర్ వైద్య సేవల సమన్వయకర్త డాక్టర్ రాధాకృష్ణ ఇతర ప్రజాప్రతినిధులు, వైద్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.